




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 184 మంగళవారం 03 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## అసెంబ్లీకి రమ్మన్నాలో పారిపోతున్న జగన్ బ్యాచ్



**రాయలసీమ ద్రోహి జగన్**

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి కారకుడు జగనే**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్**

పెనుకొండ

'కమిషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగన్ తెర తీశాడు... ఎన్జీటీ అడ్డుకోవడంతో ఆ కుట్ర విఫలమైంది... 2020 అక్టోబర్ లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే, ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదు.... - మిగతా3లో



## యుద్ధం వేళ, ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా మాజిద్ నియామకం

- ఇజ్రాయెల్, అమెరికా దాడిలో మృతి చెందిన రక్షణ మంత్రి అమీర్
- తాత్కాలికంగా మాజిద్ ఎబ్-నెల్‌రెజాకు బాధ్యతలు అప్పగించిన ఇరాన్
- ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌లో జనరల్‌గా ఉన్న మాజిద్

### గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని

# క్షేమంగా వెనక్కి తీసుకురండి

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా రప్పించేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో సీఎం సమీక్ష
- విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు
- బాధితుల కోసం 24/7 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు
- విమానాశ్రయాలు తెరుచుకునే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచన



అమరావతి

పశ్చిమాసియాలో తలెత్తిన యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలను సురక్షితంగా తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా అక్కడ చిక్కుకుపోయిన వారిని సంప్రదించి, తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. రాష్ట్రంలోని బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని - మిగతా3లో

## టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది

- భారత్-కెనడా సీఈవోల ఫోరమ్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- టీ20 మ్యాచ్‌లా ఇరు దేశాల బంధం ముందుకు సాగాలని ఆకాంక్ష
- కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోదీ
- భారత్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో కెనడా పాల్గొనడంపై హర్షం



## ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది


- కువైట్ గగనతలంలో పొరపాటున అమెరికా విమానాల కూల్చివేత
- ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో పాల్గొన్న మూడు ఎఫ్-15 విమానాలు ధ్వంసం
- ఇరాన్ దాడుల సమయంలో శత్రువులుగా భావించి కాల్పులు
- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ ఆరుగురు సిబ్బంది



## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాదిమంది భారతీయులు

- వారి భద్రతపై ఆందోళనలు
- తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తు
- గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులు
- ఆ దేశాల్లో ఇరుక్కుపోయిన వేలాది భారతీయులు
- వారిని స్వదేశానికి తీసుకొచ్చే దిశగా కేంద్రం కసరత్తు





## ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం

- ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు
- దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి
- కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ నిర్ణయం
- ట్రంప్ పై సెనేటర్ల విమర్శలు



# భయం వద్దు.. మేమున్నాం

**గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకొస్తాం**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి

ఇజ్రాయిల్ – ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా, గల్ఫ్ దేశాలలో నెలకొన్న, పరిస్థితుల నేపథ్యంలో ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాలలో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి - మిగతా3లో

# కాంట్రాక్టర్లపై మంత్రి అసహనం

- రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం
- కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ ఆగ్రహం
- కాంట్రాక్టు సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి నారాయణ
- పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం
- లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు పని చేయాలని వివరణ



అమరావతి

రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన అయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు డి ఉద్యోగుల క్వార్టర్స్?తో పాటు వివిధ నిర్మాణాలు పరిశీలించారు. పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా షాపూర్ జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. సంస్థ యాజమాన్యం సీఎం చంద్రబాబుకు పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. - మిగతా3లో



## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం

- దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏమిటన్నది తెలియదు
- ఇరాన్ సంచలన ప్రకటన
- నెతన్యాహు కార్యాలయంపై ఖైబర్ క్షిపణులతో దాడి చేశామన్న ఇరాన్
- దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని పరిస్థితిపై సస్పెన్స్
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే విరుచుకుపడుతున్నామన్న ఐఆర్‌జీసీ

# ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది

కువైట్ గగనతలంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న మూడు అమెరికా ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానాలు కుప్పకూలాయి. ఈ విమానాలను తామే కూల్చామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇవి శత్రువుల దాడిలో కూలిపోలేదని.. మిత్రదేశమైన కువైట్ ఎయిర్ డిఫెన్స్ దళాలే వీటిని పొరపాటున కూల్చేశాయని అమెరికా సైన్యం ఓ ప్రకటన చేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధృవీకరించింది.

అమెరికా కాలమానం ప్రకారం మార్చి 1వ తేదీ రాత్రి 11:03 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో ఇరాన్ నుంచి యుద్ధ విమానాలు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు జరుగుతున్నాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నడుమ.. అమెరికా విమానాలను శత్రువుల విమానాలుగా పొరబడిన కువైట్ బలగాలు కాల్పులు జరపడంతో అవి కూలిపోయాయి. దీన్నే సైనిక పరిభాషలో 'ఫ్రెండ్లీ ఫైర్' అంటారు. అదృష్టవశాత్తు మూడు విమానాల్లోని మొత్తం ఆరుగురు పైలెట్లు (ఎయిర్ క్రూ) పారాచూట్ల ద్వారా సురక్షితంగా కిందకు దిగారు. వారిని వెంటనే రక్షించామని, ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కువైట్ స్పందించిందని.. ఇది పొరపాటున జరిగిన చర్యగా అంగీకరించిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్లిష్ట సమయంలో కువైట్ రక్షణ దళాలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అమెరికా పేర్కొంది. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.



# గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాదిమంది భారతీయులు

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ నేపథ్యంలో చాలా పశ్చిమాసియా దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఈ జాబితాలో ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు ఇరాక్, సిరియా, ఖతర్, బహ్రెయిన్, కువైట్ ఉన్నాయి. ఇక పాక్షికంగా గగనతలాన్ని మూసివేసిన దేశాల లిస్టులో యూఏఈ, సౌదీ అరేబియా, జోర్డాన్ ఉన్నాయి. ఇరాన్, ఇరాన్ సమర్థిత మిలిటెంట్లు అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు ఎయిర్ పోర్టులు, హోటళ్లపైనా డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులు చేస్తున్నారు. దీంతో దుబాయ్, అబుదాబి, దోహా సహా గల్ఫ్ దేశాల్లోని చాలా ఎయిర్‌పోర్టులను మూసివేశారు. 1,000కిపైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. దీనివల్ల ప్రతిరోజు సగటున 90వేల మంది ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో వేలాది మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయారు. వీరిలో ఉద్యోగాలు చేస్తున్నవారు, టెక్ నిపుణులు, విద్యార్థులు, పర్యాటకులు ఉన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం విస్తరిస్తున్న తరుణంలో అక్కడున్న భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

### కర్ణాటక ముందడుగు!

మిడిల్ ఈస్ట్ దేశాల్లోని భారతీయుల భద్రత అంశాన్ని తొలుత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటి. దీనిపై భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీశ్ వివరణాత్మక నివేదికను అందించారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఉన్న పరిస్థితులు, అక్కడి భారతీయుల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్న అంశాన్ని అందులో హైలైట్ చేశారు. కర్ణాటక రాష్ట్ర సర్కారు తన అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను ఇప్పటికే యాక్టివేట్ చేసిందని కేంద్రానికి తెలిపారు. రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం ద్వారా 24 గంటల హెల్ప్ లైన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

### ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలి!

"ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ దాడుల తరువాత మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో గల్ఫ్ దేశాల్లో ఉన్న పంజాబీలు, భారతీయుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. చాలామంది భారతీయులు అక్కడ చిక్కుకుపోయారు. వాళ్లను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలి. ఈదిశగా చొరవ చూపాలని నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను. విమాన మార్గాలను తిరిగి తెరిచిన వెంటనే, భారతీయ పౌరులను సురక్షితంగా ఇండియాకు తీసుకురావడానికి ప్రత్యేక ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలని కోరుతున్నాను" అని పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పేర్కొన్నారు.

### కేంద్రాన్ని సాయం కోరాం : కేరళ

"మిడిల్ ఈస్ట్‌లోని చాలా దేశాల్లో ఎయిర్ పోర్టులను మూసివేశారు. దీంతో అజర్‌బైజాన్ నుంచి షార్జా మీదుగా కువైట్‌కు వెళ్లాల్సిన ఒక విమానం కరాచీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఆ విమానంలో కేరళలోని పాలక్కడ్‌కు చెందిన ఒక కుటుంబం సహా మొత్తం ఎనిమిది మంది భారతీయులు ఉన్నారు. దీనిపై మేం భారత విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరిపాం. ఆ విమానంలోని భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావాలని కోరాం. కొలంబో మార్గం ద్వారా వారిని కేరళకు చేర్చాలని విన్నవించాం" అని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రవాస భారతీయుల సంక్షేమ విభాగం ఎన్ఓఆర్‌కేఏ రూట్స్ సంస్థ వెల్లడించింది.

### భారత ప్రభుత్వం ఏం చేస్తోంది?

మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో భారత ప్రధాని మోదీ మాట్లాడారు. ఈవివరాలతో ఒక ప్రకటనను భారత ప్రధానమంత్రి విడుదల చేశారు. ఈ క్లిష్ట సమయాల్లో యూఏఈకి భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల వల్ల జరిగిన ప్రాణనష్టానికి మోదీ సంతాపం తెలిపారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించడం, ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వానికి మద్దతు ఇస్తామని వెల్లడించారు.

### భారతీయులను తీసుకురావడంపై చర్చలు

"ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగా, ఆందోళన కరంగా ఉంది. ఇలాంటప్పుడు విమాన సర్వీసుల రాకపోకలు ముప్పును కలిగిస్తాయి. అయితే, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంపై మేం దృష్టి సారించాం. దీనిపై అత్యున్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. తప్పకుండా ప్రవాస భారతీయులకు ప్రభుత్వం మద్దతును



అందిస్తుంది" అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

### భారతీయ పౌరులకు సహాయం చేయడానికి చర్యలు : భద్రతా కేబినెట్ కమిటీ

మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఘర్షణ, భారతీయ పౌరుల భద్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భద్రతా కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ఈ కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల వల్ల ప్రభావితం అవుతున్న భారతీయ పౌరులకు సహాయం చేయడానికి అవసరమైన, ఆచరణీయమైన చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాలన్నింటినీ ఆదేశాలు జారీచేసింది. గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రాంతీయ భద్రత, వాణిజ్య కార్యకలాపాలపై పడే ప్రభావాలపైనా ఈ సమావేశంలో చర్చించారు.

### మేం దుబాయ్‌లో ఇరుక్కుపోయాం

"మేం హాలిడే ట్రిప్ కోసం కుటుంబాలతో కలిసి దుబాయ్‌కు వచ్చాం. మార్చి 1న మేం రాజస్థాన్‌కు తిరిగి వెళ్లాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. దీంతో దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నాం. ఇక్కడ హోటల్ ఛార్జీలు, అదనపు ట్యాక్సులు భారీగా ఉన్నాయి. ఆహార ఏర్పాట్లకూ బాగానే ఖర్చు వస్తోంది. ప్రస్తుతం దుబాయ్‌లో అత్యవసర సేవలు మాత్రమే నడుస్తున్నాయి. దాడుల భయంతో మేం హోటల్ బయటికి వెళ్లడం లేదు. మాలాగ విదేశాల్లో ఇరుక్కుపోయిన భారతీయ టూరిస్టులకు భారత ప్రభుత్వం మద్దతును అందించాలి" అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన వ్యాపారులు నరేంద్ర ఖండేల్వాల్, నావల్ కిశోర్ గార్గ్ ఇంటర్నెట్ కాల్ ద్వారా చెప్పారు.

### వాళ్లు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాం

"మా కుటుంబం దుబాయ్‌లో సురక్షితంగానే ఉంది. కానీ విమానాల రాకపోకలకు సంబంధించిన పరిస్థితి అస్పష్టంగా ఉండటంతో ఆందోళన కలుగుతోంది. ఇక్కడి బంధువులు, శ్రేయోభిలాషులు నిరంతరం వాళ్లతో మాట్లాడుతున్నారు. వారు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు" అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన నావల్ కిశోర్ గార్గ్ సోదరుడు పవన్ కుమార్ తెలిపారు.

### దుబాయ్‌లో చిక్కుకున్న 23 మహారాష్ట్ర పౌరులు

"మహారాష్ట్రలోని ఠాణె నుంచి 23 మంది కలిసి దుబాయ్ టూర్‌కు వచ్చాం. ఈ టూర్‌కు వచ్చిన వారిలో 12 మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారు. మార్చి 1నే మేం మహారాష్ట్రకు తిరిగి చేరాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా దుబాయ్‌లో విమాన సర్వీసులు రద్దయ్యాయి. భారతదేశానికి సురక్షితంగా తిరిగి వెళ్లడానికి మాకు సహాయాన్ని అందించాలని భారత విదేశాంగ శాఖను కోరాం. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం మాకు ఆర్థిక, రవాణా సహాయాన్ని చేయాలి" అని దుబాయ్‌లో చిక్కుకున్న రమేష్ ధల్పే తెలిపారు.

### 80 మందికిపైగా విద్యార్థులు అక్కడే ఇరుక్కుపోయారు

"మేం మహారాష్ట్రలోని పుణెలో నిర్వహించే ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్‌కు చెందిన 80 మందికిపైగా ఎంబీఏ విద్యార్థులు, నలుగురు ఫ్యాకల్టీ సభ్యులు దుబాయ్ టూరుకు వెళ్లారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో వాళ్లంతా దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నారు. ఈ సమాచారాన్ని మేం భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు అందించాం. వారిని భారత్‌కు తీసుకొచ్చే ఏర్పాట్లు చేయమని కోరాం" అని ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్ ఛైర్‌పర్సన్ తరితా శంకర్, డీన్ జనార్ధన్ పవార్ తెలిపారు.

### చేతిలో దిర్హాంలు లేక అవస్థలు పడుతున్నాం

"నేను పంజాబ్‌లోని బటిండాలో ఉన్న ఒక విద్యాసంస్థలో ప్రిన్సిపల్‌ను. మేం దుబాయ్ టూరుకు వచ్చి ఇరుక్కుపోయాం. అకస్మాత్తుగా విమాన సర్వీసును రద్దు చేశాం. ఇలా జరుగుతుందని మాకు తెలియదు కదా. దుబాయ్ టూర్ ఇక ముగుస్తుందని, మేం దిర్హాం కరెన్సీ మొత్తం ఖర్చు చేశాం. ఇప్పుడు మా చేతిలో దిర్హాం కరెన్సీ లేదు. దీంతో ఖర్చుల కోసం ఇబ్బంది అవుతోంది. కనీసం మెడిసిన్స్ కొనలేకపోతున్నాం. చాలామంది ప్రయాణికులు అనారోగ్యంతో ఉన్నారు. మాకు సహాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని నీరు గార్గ్ తెలిపారు.

### దుబాయ్ ఎయిర్‌పోర్టు దగ్గరే పేలుడు జరిగింది : పీవీ సింధు

తాను ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌కు వెళ్తుండగా దుబాయ్ ఎయిర్‌పోర్టులో ఇరుక్కుపోయానంటూ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కొన్ని గంటల క్రితం ఎయిర్‌పోర్టు సమీపంలో ఒక పేలుడు జరిగిందని ఆమె తెలిపారు. తన కోచ్ నిలబడిన ప్రదేశానికి దగ్గరలోనే ఆ పేలుడు జరగడంతో ఆందోళనకు గురయ్యామన్నారు. పేలుడు జరిగిన ప్రదేశంలోని మంటలు, పొగలను చూశామని సింధు చెప్పారు. ప్రస్తుతం తాము ఎయిర్ పోర్టు లోపల ఉన్నామని ఆమె వెల్లడించారు. దుబాయ్‌లోని పరిస్థితులను చూస్తుంటే ఆందోళనగా ఉందని పేర్కొన్నారు.

### మేమున్న హోటల్ సమీపంలోనే పేలుడు జరిగింది : సినీ నిర్మాత రాజ్ చక్రవర్తి

"నేను, నా భార్య శుభశ్రీ గంగూలీ, కుమారుడు కలిసి దుబాయ్ టూర్‌కు వచ్చాం. ప్రస్తుతం పామ్ జుమేరాలో ఉన్నాం. మా హోటల్‌కు సమీపంలోనే భారీ పేలుడు జరిగింది. అత్యవసరాలు ఉంటే తప్ప ఇంటి నుంచి బయటికి వెళ్లొద్దని ఇక్కడి అధికార వర్గాలు మాకు సూచించాయి. పేలుళ్ల వల్ల ఆందోళన కలుగుతోంది. ఈ దాడులు ఆగి విమాన సర్వీసులు త్వరగా ప్రారంభం కావాలని కోరుకుంటున్నాం" అని సినీ నిర్మాత రాజ్ చక్రవర్తి తెలిపారు.

### నిజంగా ఇది భయంగొలిపే పరిస్థితి : నటి ఇషా గుప్తా

"నిజంగా ఇది భయంగొలిపే ఉద్రిక్త పరిస్థితి. మా భద్రత కోసం యూఏఈ అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారని మేం విశ్వసిస్తున్నాం. దుబాయ్‌లో ఇరుక్కుపోయిన ప్రతి ఒక్కరి కోసం మేం ప్రార్థిస్తున్నాం. వీలైనంత త్వరగా ఇండియాకు చేరుకుంటామని భావిస్తున్నాం. మేం దుబాయ్‌లో సేఫ్‌గానే ఉన్నాం" అని నటి ఇషా గుప్తా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

### మేం బయటికి వెళ్లి భోజనం చేసి వచ్చాం : కీత్ సెక్వీరా, రోచెల్ రావు

"ఇరాన్ దాడులు చేస్తున్నప్పటికీ, దుబాయ్‌లో సాధారణ జనజీవితానికి పెద్దగా అవాంతరాలు కలగడం లేదు. ఇక్కడ ఎలాంటి భయమూ లేదు. మేం నిర్భయంగా బయటికి వెళ్లి భోజనం చేసి వచ్చాం. యూఏఈ ప్రభుత్వం పరిస్థితిని సమర్థంగా కంట్రోల్ చేస్తోంది. సాధారణ సమయాల కంటే ఇప్పుడే ఇక్కడి వీధుల్లో జనం ఎక్కువగా ఉన్నారు. అయితే ఈ సైనిక ఉద్రిక్తతలు ఎలాంటి మలుపును తీసుకుంటాయి అనే దాని కోసం అందరూ వేచిచూస్తున్నారు" అని గతంలో బిగ్ బాస్ షోలో పోటీపడిన కీత్ సెక్వీరా, రోచెల్ రావు పేర్కొన్నారు.

### గత రాత్రి నాకు నిద్ర పట్టలేదు : నటి నర్గిస్ ఫక్రీ

"నేను కూడా దుబాయ్‌లో ఇరుక్కుపోయాను. దీంతో మానసిక ఆందోళన కలుగుతోంది. తదుపరిగా ఏం జరుగుతుందో అనే కలవరం వెంటాడుతోంది. గత రాత్రి నేను ప్రశాంతంగా నిద్ర పోలేకపోయాను. దుబాయ్‌పై ఇరాన్ దాడులు జరుగుతుండటంతో, నా మైండ్ అలా హైఅలర్ట్‌లో ఉండిపోయింది" అని పేర్కొంటూ నటి నర్గిస్ ఫక్రీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.

## యుద్ధం వేళ, ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా మాజిద్ నియామకం



ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ జనరల్‌గా ఉన్న మాజిద్ ఎబ్‌నెల్‌రెజా నియమితులయ్యారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ నిర్ణయం మేరకు మాజిద్‌ను రక్షణ మంత్రిగా నియమించినట్లు ఇరాన్ అధ్యక్షుడి ప్రతినిధి 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. మూడు రోజులుగా అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడులు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుంది. దీంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ, ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే, ఇతర ముఖ్య నాయకులు మృతి చెందారు. రక్షణ మంత్రి మృతి చెందిన నేపథ్యంలో తాత్కాలికంగా ఆ బాధ్యతలను మాజిద్‌కు అప్పగించారు. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇరాన్‌లో 555 మంది మృతి చెందగా, 700 మందికి పైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్‌లోనూ పలువురు మృతి చెందారు.

## ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మధ్యప్రాచ్యం ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లో పాలన మార్పు లక్ష్యంగా ఆ దేశంపై భారీ సైనిక దాడులకు ట్రంప్ ఆదేశించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మరణించారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ఇరాన్ తక్షణమే ప్రతీకార దాడులకు దిగడంతో మధ్యప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ దాడుల్లో ఇప్పటికే ముగ్గురు అమెరికా సైనికులు మరణించినట్లు సమాచారం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల కోసం అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్ అనుమతి తీసుకోకపోవడం అమెరికాలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. డెమోక్రాట్లతో పాటు సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా ట్రంప్ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని, చట్టవిరుద్ధ యుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. "ఇది అమెరికా కాంగ్రెస్‌పై జరిగిన దాడి. ఎలాంటి తక్షణ ముప్పు లేనప్పుడు అధ్యక్షుడు చట్టవిరుద్ధంగా యుద్ధం ప్రకటించారు. గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ కాంగ్రెస్‌తో సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు" అని కాలిఫోర్నియా డెమోక్రాట్ ప్రతినిధి రో ఖన్నా తీవ్రంగా విమర్శించారు. కెంటకీ రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాసీ, సెనేటర్ రాండ్ పాల్ వంటి వారు కూడా ఈ యుద్ధానికి వ్యతిరేకంగా గళం విప్పారు. యుద్ధం ప్రకటించే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, ఇది 'అమెరికా ఫస్ట్' విధానం కాదని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యకు వ్యతిరేకంగా ఓటింగ్ జరపాలని, ఇందుకోసం కాంగ్రెస్‌ను తక్షణమే సమావేశపరచాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వారం మధ్యలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అయితే, స్పీకర్ మైక్ జాన్సన్, సెనేట్ మెజారిటీ లీడర్ జాన్ థూన్ వంటి రిపబ్లికన్ అగ్ర నాయకులు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. అధ్యక్షుడికి రాజ్యాంగబద్ధంగా ఈ అధికారం ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ తన ప్రతీకార దాడులను ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విస్తరిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

## టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది

ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ సోమవారం న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా-కెనడా సీఈవోల ఫోరమ్'లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రధాని మోదీ ఇరు దేశాల సంబంధా లను క్రికెట్‌తో పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2023లో ఖలిస్తానీ వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మీలో చాలామంది క్రికెట్‌ను గమనిస్తూనే ఉంటారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో కెనడా జట్టు ఆడటం మనందరికీ ఎంతో సంతోషాన్నిచ్చింది. టీ20 క్రికెట్‌లో వేగవంతమైన నిర్ణయాలు, భయంలేని స్ట్రోక్స్, మ్యాచ్ విన్నింగ్ పార్ట్‌నర్‌షిప్‌లు ఎలా ఉంటాయో.. అలాగే భారత్, కెనడా కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి" అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మరోవైపు, భారత్‌లో జరిగిన 2026 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో కెనడా ప్రదర్శన అంతంతమాత్రంగానే సాగింది. గ్రూప్-డిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ వంటి జట్లతో పోటీపడిన కెనడా.. ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలై గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ వరకు పోరాడినా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. బ్యాటింగ్‌లో అప్పుడప్పుడు మెరుపులు మెరిపించినా, నిలకడలేమి కారణంగా సూపర్-8 రేసులోకి రాలేకపోయింది.

## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకోగా, పరిస్థితి ఊహించని మలుపులు తిరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఆశ్చర్యకరమైన రీతిలో క్షిపణి దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సంచలన ప్రకటన చేసింది. ఈ దాడిలో అత్యంత శక్తివంతమైన 'ఖైబర్' మిస్సైళ్లను వినియోగించినట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. నెతన్యాహు కార్యాలయంతో పాటు ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ హెడ్‌క్వార్టర్స్‌ను కూడా తాము టార్గెట్ చేశామని, ఈ దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏంటన్నది తెలియదని ఐఆర్జీసీ పేర్కొంది. ఈ ప్రకటన అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. తమ ప్రకటనలో ఇజ్రాయెల్ ప్రధానిని 'క్రిమినల్'గా అభివర్ణిస్తూ, జియోనిస్ట్ పాలన అంతమే తమ లక్ష్యమని ఇరాన్ ఆర్మీ స్పష్టం చేసింది. గత శనివారం అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన భారీ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో రగిలిపోతున్న ఇరాన్, దీనికి ప్రతీకారంగానే తాము ఈ విధ్వంసకర దాడులకు దిగుతున్నట్లు ప్రకటించింది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల వల్ల ఇరాన్‌లో ఇప్పటివరకు 555 మంది మరణించినట్లు ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ గణాంకాలను విడుదల చేసింది.

ఇది ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారడంతో, ఆ దేశం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. తాజా దాడుల్లో తెల్ అవీవ్‌లోని ప్రధాని కార్యాలయంతో పాటు హైఫాలోని కీలక భద్రతా, సైనిక కేంద్రాలు, తూర్పు జెరూసలెంపై కూడా ఇరాన్ క్షిపణులు దూసుకొచ్చాయి. జెరూసలెం పరిసరాల్లో భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు ఏఎఫ్‌పీ (ఏఎఫ్ పీ) జర్నలిస్టులు రిపోర్ట్ చేశారు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) మాత్రం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామని ప్రకటించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులను తమ ఐరన్ డోమ్, ఇతర రక్షణ వ్యవస్థలు గాల్లోనే అడ్డుకున్నాయని, ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి. ఈ యుద్ధం ఇప్పుడు కేవలం ఇరు దేశాలకే పరిమితం కాకుండా గల్ఫ్ ప్రాంతం మొత్తానికి విస్తరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని క్షేమంగా వెనక్కి తీసుకురండి



-మొదటిపేజీ తరువాయి

సీఎం స్పష్టం చేశారు. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ వాసులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో చిక్కుకున్న ప్రయాణికులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సీఎం సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా ఇబ్బందులు పడుతున్న వారిని వెంటనే గుర్తించి సహాయం అందించాలన్నారు. ఆయా దేశాల్లోని భారతీయ ఎంబసీలతో నిరంతరం టచ్‌లో ఉంటూ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారు ఎవరూ ఆందోళన చెందవద్దని, విమానాశ్రయాలు తిరిగి తెరుచుకుని సర్వీసులు ప్రారంభమయ్యే వరకు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని చంద్రబాబు సూచించారు. ఏపీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్ల ద్వారా అవసరమైన వారికి తాత్కాలిక వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని రాష్ట్ర ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బాధితుల కోసం ప్రభుత్వం 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేసింది.

**హెల్ప్‌లైన్ నెంబర్లు: ఫోన్: 0863-2340678**
**వాట్సాప్: 85000 27678**

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్ధత మరింత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం**

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా, బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్ స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏరియాపై ప్రయాణికుల నుంచి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీపం పథకం కింద ఇస్తున్న గ్యాస్ సిలిండర్ల డెలివరీకి డబ్బులు వసూలు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.

రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది ప్రవర్తనపై సంతృప్తి వ్యక్తమైందని అధికారులు సీఎంకి వివరించారు. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలని చెప్పారు. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలని తేల్చిచెప్పారు.

# ఏపీలో కొత్త రాజకీయ పార్టీ



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రెడ్డి సామాజిక వర్గం కొత్త రాజకీయ వేదిక కోసం ఆలోచిస్తున్నదా అనే ప్రశ్న తాజాగా చర్చకు వస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి తమకు ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరమనే భావన కొంతమంది నేతల్లో బలపడుతున్నట్టు సమాచారం. ఈ దిశగా రాష్ట్రంలోని సీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ప్రాంతానికి చెందిన నాయకులు చర్చలు జరుపుతున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ నాయక త్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెడ్డి వర్గం పెద్దఎత్తున మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తరువాతి కాలంలో తమకు తగిన ప్రాధాన్యం దక్కలేదనే భావన ఆ వర్గంలో పెరిగిందని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో రెడ్లకు ఇవ్వాల్సిన అవకాశాలు ఇతర వర్గాలకు కేటాయించారనే అసంతృప్తి వ్యక్తమైంది. అలాగే పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో ఉన్న ప్రముఖులను కూడా ప్రభుత్వం ప్రోత్సహించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి మరింత మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్టీ ఓటమి అనంతరం రెడ్డి వర్గంతో ప్రత్యేక సమావేశాలు జరగకపోవడం, వారి సమస్యలపై చర్చలు లేకపోవడం అసంతృప్తికి దారితీసిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తమకు సొంత రాజకీయ వేదిక ఉండాలనే ఆలోచన కొంతమంది నాయకుల్లో బలపడుతోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల వైపు కూడా కొంత ఆశతో చూసినప్పటికీ, ఆమె రాజకీయ వ్యూహాలు భిన్నంగా ఉ ఒడటంతో పెద్దగా ఆకర్షణ కలగలేదని అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో కూడా రెడ్డి వర్గానికి ప్రాధాన్యం ఉందని చెప్పినా, క్షేత్రస్థాయిలో ఆశించినంత స్థాయి లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారతీయ జనతా పార్టీ పై హిందుత్వ ముద్ర ఉండటంతో అందరూ ఆ దిశగా వెళ్లడం లేదని చెబుతున్నారు. జనసేన పార్టీ విషయంలో కూడా పెద్ద ఎత్తున మద్దతు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాల మధ్య తెలంగాణ లో నివసిస్తున్న ఏపీకి చెందిన రెడ్డి నాయకులతో కూడా సంప్రదింపులు జరుగుతున్నట్టు సమాచారం. త్వరలో హైదరాబాద్ లో విస్తృత స్థాయి చర్చలు నిర్వహించే ఆలోచన ఉందని చెబుతున్నారు. ఒకవేళ కొత్త పార్టీ ఆవిర్భవిస్తే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డి సామాజిక వర్గం. అంతలా ఉండేది ఆ పార్టీలో సామాజిక వర్గ ప్రభావం. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న త-రుణంలో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వం కింద రెడ్డి సామాజిక వర్గమంతా పనిచేసింది. దీంతో 2004లో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. 2009లో సైతం రెండోసారి అధికారం చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. దానికి ముమ్మాటికి కారణం రెడ్డి సామాజిక వర్గం మద్దతు. రాజశేఖర్ రెడ్డి మరణంతో రెడ్డి సామాజిక వర్గమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరింది. ఆ సామాజిక వర్గమంతా జగన్మోహన్ రెడ్డిని ఓన్ చేసుకున్నారు. కానీ ఆయన అనుకున్న స్థాయిలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వలేదు. రెడ్డి సామాజిక వర్గం నియోజకవర్గాల్లో సైతం ఇతరులకు అవకాశాలు కల్పించారు జగన్మోహన్ రెడ్డి. తన ఐదేళ్ల పాలనలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయి. దీంతో ఆ సామాజిక వర్గం మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయ నిరాకరణ చేసింది. అయితే ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదు. రెడ్డి సామాజిక వర్గం విషయంలో ప్రత్యేక ఆలోచనలు చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో తమకోసం ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒక ప్రత్యేక అజెండాతో ముందుకు సాగుతూ.. ఎన్నికల సమయానికి కలిసివచ్చే రాజకీయ పార్టీలతో ముందడుగు వేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి రాజకీయ పార్టీ ఏర్పాటుకు మరికొద్ది నెలలో ఒక తుది రూపు వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో? కానీ రెడ్డి సామాజిక వర్గంలో జరుగుతున్న చర్చలు మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ ఆ వర్గం ఏకమై కొత్త దిశగా అడుగులు వేస్తే, అది ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# కాణిపాక ఆలయానికి మహర్దశ

**కాకినాడ :** ఏపీలో ప్రముఖ పుణ్యక్షేత్రం చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. స్వామి వారి ఆలయంలో ప్రస్తుతం ఉన్న గోశాలతో పాటు కొత్తగా మరో గోశాల ఏర్పాటు కానుంది. అందుకు 10 ఎకరాల భూమిని కొనుగోలు చేసి గోశాలను ఏర్పాటు చేయనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ వెల్లడించారు. ఆలయ ఛైర్మన్ ఎం.మణి నాయుడుతో కలిసి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం నిర్వహించారు .అందుకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలియజేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తయారు చేసిన రూ.141.65 కోట్ల ఆలయ బడ్జెట్ అంచనాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. తవణంపల్లె మండలం కె.పట్నం వద్ద ఆలయానికి 18.60 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఇటీవల ఏపీ ప్రభుత్వ కేబినేట్ తీసుకున్న నిర్ణయంపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దాంతో పాటుగా ఆలయంలో భూగర్భ విద్యుత్తు వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వెల్లడించారు. కాంట్రాక్ట్ బేసిస్ కింద పని చేస్తున్న 109 మంది ఉద్యోగులను యథావిధిగా పాత పద్ధతిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ఆలయ కమిటీ తరపున లేఖ రాస్తామని వివరించారు. ఇక తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం (ఫిబ్రవరి 28) టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, డ్రై ఐలాండ్ నిర్మాణానికి రూ.20.17 కోట్లు మంజూరు చేస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పనిచేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించే విషయమై ఏపీ ప్రభుత్వానికి నివేదించాలని డిసైడ్ అయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, ఆసుపత్రులు, సత్రాలు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుపతిలోని పరిపాలన భవనంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. అందుకు రూ.10.75 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో నూతన ఎక్స్-రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

## భయం వద్దు.. మేమున్నాం

-మొదటిపేజీ తరువాయి

నారా చంద్రబాబు నాయుడు, సంబంధిత శాఖ మంత్రిగా తాను ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ(ఏపీఎన్నార్టీ) ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు అవసరమైన సహాయం చేసేందుకు గాను, గల్ఫ్ దేశాలలో ఉన్న ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి, స్థానికంగా ఉన్న తెలుగు కుటుంబాల సహకారంతో తాత్కాలిక వసతి, భద్రత అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నార్టీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తూ, కోఆర్డినేటర్లతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను క్రింది ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్ 0863-2340678, వాట్సాప్: ०91 85000 27678 నెంబర్లకు తెలియజేయవచ్చని వెల్లడించారు.

## అసెంబ్లీకి రమ్మన్నా లో పారిపోతున్న జగన్ బ్యాచ్

-మొదటిపేజీ తరువాయి

ఇదే విషయమై ఆనాడే జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యి ఉండేది..' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌ ళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ముమ్మాటికీ జగనే కారణమని, రౌండ్ టేబుళ్ల సమావేశాలంటూ ఇప్పుడు వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా సీఎంచంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేక రుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు డ్రామాలు ఆడుతున్నారన్నారు. వారి రౌండ్ టేబుళ్ల సమావే శాల డ్రామాలు ప్రజలు గుర్తించారని, వైసీపీ కుట్రలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఎటువంటి అనుమతులు లేకున్నా, రాయలసీమ ఎత్తి పోతల పథకానికి తన హయాంలో జగన్ ప్రారంభానికి సిద్ధమయ్యారన్నారు. తెలంగాణా లో అధికారంలో ఉన్న ఆనాటి బీఆర్ఎస్ నాయకులు ఎన్జీటీకి వెళ్లడంతో, ఎత్తిపోతల పథ కానికి కోర్టు అడ్డు చెబుతూ, ప్రాజెక్టు పనులు నిలిపేయాలని 2020న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడవక్కడ నిలిచిపోయాయ న్నారు. కోర్టు ఉత్తర్వుల తరవాత జగన్... రాష్ట్రంలో మరో మూడేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కనీసం ఆయన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మంత్రి సవిత విమర్శించారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుతం రాయలసీమకు తాగు, సాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వైసీపీ నాయకుల పొలాలకు నీరు వస్తుందంటే అది కూడా సీఎం చంద్రబాబు చలవేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## కాంట్రాక్టర్లపై మంత్రి అసహనం

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు నిర్మాణ సంస్థలు పని చేయాలని తెలిపారు. అలా పనులు చేయకుంటే ప్రభుత్వపరంగా గట్టిగా అడిగి తీరుతామని వివరించారు. వైఎస్సార్సీపీ అమరావతిపై చేసే విమర్శలు అర్ధరహితమన్న మంత్రి నారాయణ, నిరాధార ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు నిర్మిస్తున్న 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని, గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడకుండా ఉంటే ఈ పాటికి అన్నీ అందుబాటులోకి వచ్చేవని విమర్శించారు.

**రాజధాని నిర్మాణ పనుల్లో వేగం**

గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. ఆదివారం ఏపీ రాజధాని అమరావతిలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ కార్యాలయ నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం హైకోర్టుకు సమీపంలో నిర్మించనున్న ఏపీ హైకోర్టు అతిథి గృహం, క్లబ్ భవనాల నిర్మాణాలకు సైతం శంకుస్థాపన చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తామన్న మంత్రి: రాబోయే 3 ఏళ్లలో పరిపాలనకు సంబంధించిన భవనాలు అందుబాటులోకి తెస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రహదారులు పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అన్నారు. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. "అమరావతి రాజధాని ప్రాంతంలో గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు డి ఉద్యోగుల క్వార్టర్స్ కు సంబంధించి నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఉద్యోగులకు నిర్మిస్తున్న మొత్తం 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాం. గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనుల్లో వేగం పుంజుకుంది. రహదారులు పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తిచేస్తాం"-నారాయణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

## కళాకారులకు చేయూతగా చిత్రిక

## 20 ఏళ్లుగా సేవలందిస్తున్న విజయ స్విత

ఎక్కువ మంది మహిళలు వ్యవసాయం తర్వాత చేనేత రంగంలోనే ఎక్కువగా జీవనోపాధి పొందుతున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. కానీ మార్కెటింగ్ సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల, విదేశీ వస్త్రాల ధాటికి స్వదేశీ కళాకారులు వెనకబడుతున్నట్లు తెలుస్తుంది. అందుకే, చేనేత రంగంలో ఉపాధి పొందుతున్న వాళ్లకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో చిత్రిక (క్రియో) ఫౌండేషన్ ప్రారంభమయ్యింది. ఈ సంస్థ మహిళా సాధికారతే లక్ష్యంగా 20 ఏళ్లుగా సేవలందిింది. ఆ సంస్థ గురించి ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. విజయ స్విత గ్రంథి ఐఆర్ఎంఏ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ ఆనంద్) లో 2005లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి క్షేత్రస్థాయిలో పని చేయడం ప్రారంభించారు. ఆ క్రమంలోనే కళాకారులకు సరైన ఆదాయ మార్గాలు, గుర్తింపు లేకపోవడం గమనించారామె. కళతోపాటు కళాకారులకూ ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె అభిప్రాయపడ్డారు. అందుకే వాళ్ల అభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని ఒక ఫౌండేషన్ నడిస్తే బాగుంటుందన్న ఆలోచనతో అవకాశాల కోసం వెతకడం మొదలుపెట్టారు విజయ స్విత గ్రంథి. అయితే దీన్ని స్థాపించడం కోసం క్షేత్రస్థాయిలో ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంతకుముందు కొన్ని సంస్థలు ఈ ఉద్దేశంతోనే పని చేస్తామని చెప్పి కొద్ది రోజులు గడిచాక కనుమరుగైన ఘటనలు ఉన్నాయి. ఆ కారణంగా కళాకారులెవ్వరూ వీరిని నమ్మడానికి సిద్ధంగా లేరు. ఆ సమయంలో వీరు పలు సమావేశాలు పెట్టి తమ లక్ష్యం గురించి వివరించడంతో చిత్రికలో భాగం కావడానికి సిద్ధమయ్యారు.

**10 మంది కళాకారులతో మొదలు**

హస్తకళ, నేత రంగాలలో మనకు పైకి కనపడని కష్టం చేసేవాళ్లందరూ మహిళలే. నూలు వడకడం, రంగులద్దడం, డిజైన్ల నిర్ణయించడం, బిన్లు చుట్టడం, వంటి ఎన్నో కీలకమైన పనుల్లో మహిళలు ముఖ్యమైన వాటిల్లో భాగమవుతున్నారు. అయినప్పటికీ ఇది ఎన్నో ఏళ్లుగా పురుషాధిక్య రంగంగానే కొనసాగింది. మహిళలు శ్రమకే పరిమితమయ్యారు. అందుకే విజయ స్విత అలాంటివారందరికీ సంస్థాగత మద్దతు అందించాలని నిర్ణయం తీసుకున్నారు. చిత్రిక ఫౌండేషన్ కార్యకలాపాలు పొందూరులో 10 మంది కళాకారులతో మొదలయ్యాయి.

**దేశంలోనే మొట్టమొదటిది:**

అది ప్రారంభమైన నాటి నుంచి ఆమె ఎప్పుడూ వెనుదిరిగి చూసింది లేదు. కళాకారుల కళకు రంగులద్దుతూ వారిని చిన్నపాటి సమూహాలుగా ఏర్పాటు చేయడం మొదలెట్టారు. నైపుణ్యాలు ఉన్న వెనకబడిన మహిళలకు, ఆసక్తి ఉన్న వాళ్లకి ప్రాధాన్యం ఇవ్వడం ప్రారంభించారు. అలా ఒక సంవత్సర కాలం లోపే శ్రీకాకుళంలో 4 బృందాలను ఏర్పాటు చేశారు. మార్కెటింగ్, ఆధునికతను అందిపుచ్చుకోవడం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా విక్రయించడం, ఎగ్జిబిషన్లలో పాల్గొనడం వంటి అనేకమైన నైపుణ్యాలను వారికి నేర్పారు. వాళ్లందరినీ కలిపి 2006లో ఒక సహకార సంఘంగా మార్చేశారు విజయ. ఆపైన ఈ సంఘం క్రయవిక్రయాలు దేశవ్యాప్తం అవ్వాలని వంశధార వీవర్స్‌ను ఉత్పత్తిదారు కంపెనీగా మలిచారు. చిత్రిక ఫౌండేషన్ సేవల్ని ఆసరాగా చేసుకుని గోదావరి విమెన్ వీవర్స్ సర్వీసెస్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పడింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సంపాదకీయం

# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకో వడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ధి చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్తో కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ఠ నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం. ఖమేనీ మరణంతో ఇప్పటికే ఈ మండలి చేతుల్లోకి ఇరాన్ పాలనా బాధ్యతలు వెళ్లాయి. ఇందులో దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, న్యాయ వ్యవస్థ అధిపతి ఘొలామ్ హొసేన్ మొహ్సెనీ ఎజెహీలకు తోడు తృతీయ సభ్యుడిగా ఆయతుల్లా అలీ రెజా అరాఫీ ప్రస్తుతం ఎంపికయ్యారు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. అప్పుడు సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా రూహుల్లా ఖొమైనీ నియమితులయ్యారు. 1989లో ఆయన చనిపోయాక.. ఖమేనీకి ఆ పదవి దక్కింది. ఖమేనీ కుమారులలో ఒకరైన 56 ఏళ్ల ముజ్తబా ఖమేనీ ప్రస్తుతం దేశాధినేత అవుతారనే ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ ముజ్తబాకు లేదు. ఆయన్ను సుప్రీం లీడర్‌గా నియమిస్తే మతపెద్దల కమిటీపై దేశ ప్రజల్లో ఆగ్రహం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని కూడా పలువురు చెబుతున్నారు. ఇకపోతే తరిఉగుబాటు చేయాలన్న ట్రంప్ సూచనలను ఇరాన్ ప్రజలు అంగీకరించరు. కాబట్టి ప్రస్తుతం అమెరికాను విశ్వసించి ఇరాన్‌వాసులు తిరుగుబాటు చేసే అవకాశాలు లేనట్టే! కొత్త నాయకత్వం ఎవరికి దక్కినా ఇరాన్ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగాలి.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# పశ్చిమాసియాలో ప్రళయ ఘోష

## రగిలిపోతున్న మిడిల్ ఈస్ట్!

- ఖమేనీ మృతి ప్రతీకారంతో రగులుతున్న ఇరాన్
- ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై క్షిపణుల వర్షం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయంపై బాలిస్టిక్ క్షిపణితో దాడి చేశామన్న ఇరాన్
- ఇరాన్ లో ఇప్పటివరకు 550 మంది మృతి
- ఆస్పత్రి, బాలికల పాఠశాలపై బాంబుల మోత
- కువైట్‌లో కూలిన అమెరికా ఎఫ్-15 ఫైటర్ జెట్
- తమ క్షిపణులే కూల్చాయని ఇరాన్ ప్రకటన
- సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి
- ఇరాన్ దాడులతో వణికిపోతున్న దుబాయ్..
- బుర్జ్ అల్ అరబ్, పామ్ హోటల్ వద్ద డ్రోన్ శకలాలు
- లెబనాన్‌పైనా ఇజ్రాయెల్ విరుచుకుపడటంతో.. ఏడాది తర్వాత హిజ్బుల్లా మళ్లీ దాడులు
- నాపై హత్యాయత్నం చేసినందుకే ఖమేనీని మట్టుబెట్టాం.. యుద్ధం మరో 4-5 వారాలు ఉంటుందన్న ట్రంప్
- యుద్ధం ఎఫెక్ట్.. శంషాబాద్ నుంచి 44 గల్ఫ్ విమానాలు రద్దు.. మిడిల్ ఈస్ట్ ప్రయాణాలపై డీజీసీఏ అలర్ట్





**టెహ్రాన్/జెరూసలెం/వాషింగ్టన్, మార్చి 2:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై ప్రారంభించిన దాడులు, దానికి ప్రతికారం తీర్చుకునేందుకు ఇరాన్ చేస్తున్న ఎదు రుదాడులతో యావత్ మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. యుద్ధం ప్రారంభమైన రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ కమాండర్లు మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌తో పాటు, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడుతోంది. దాడులు, ప్రతిదాడులతో మూడు రోజులుగా పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరుపక్షాల దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

### ఖమేనీ హతం.. ఇరాన్‌లో దాడుల బీభత్సం

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ రోరింగ్ లయన్/ఎపిక్ ఫ్యూరీ'లో భాగంగా ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీతో పాటు ఒకే షాట్‌లో 48 మంది ఇరాన్ టాప్ లీడర్లు మరణించారు. సోమవారం తెల్లవారుజామున ఉత్తర టెహ్రాన్‌లోని గాంధీ హాస్పిటల్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఆస్పత్రి భవనం ధ్వంసం కాగా, దట్టమైన పొగ కమ్ముకుంది. నర్సులు ప్రాణాలకు తెగించి ఇన్సుబేటర్లలో ఉన్న నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆసుపత్రులపై దాడుల పట్ల డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ టెడ్రోస్ అధనామ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్ మినాబ్‌లో ఉన్న షాజారే తయ్యిబె బాలికల ప్రాథమిక పాఠశాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతుల సంఖ్య 165కి చేరుకుంది. మరో 96 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ ఈ దాడిని ఖండించగా, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి దాడి ఫోటోలను ఎక్స్ లో పంచుకున్నారు. శనివారం నుంచి జరుగుతున్న ఈ దాడుల్లో ఇరాన్‌లో దాదాపు 550 మంది పౌరులు, అధికారులు మరణించినట్లు ఇరాన్ అధికారిక మీడియా ప్రకటించింది. ఇరాన్ నావికాదళ ప్రధాన కార్యాలయం, ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్స్, 9 యుద్ధ నౌకలను తాము ధ్వంసం చేశామని అమెరికా ప్రకటించింది.

### నెతన్యాహు కార్యాలయమే లక్ష్యంగా..

సుప్రీం లీడర్ మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) ప్రతీకార దాడులను ముమ్మరం చేసింది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఎయిర్ ఫోర్స్ కమాండర్ కార్యాలయాలను తమ 'ఖైబర్ షెకాన్' బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా ఢీకొట్టిందని ఐఆర్‌జీసీ సంచలన ప్రకటన చేసింది. అయితే దీనిని ఇజ్రాయెల్ ఇంకా ధ్రువీకరించలేదు. అంతకుముందు ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో జెరూసలేం సమీపంలోని బీట్ షెమేష్‌లో 10 మంది మృతి చెందారు. యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తులతో చర్చలు జరుపుతున్నారన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

### కువైట్‌లో కుప్పకూలిన అమెరికా జెట్

గల్ఫ్ దేశాలైన యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లలో ఉన్న అమెరికా బేస్‌లపై ఇరాన్ దాడులు చేస్తోంది. కువైట్ గగనతలంలో ఎగురుతున్న అమెరికాకు చెందిన ఎఫ్-15 ఫైటర్ జెట్‌ను తమ క్షిపణి వ్యవస్థతో కూల్చివేసినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. అయితే, అక్కడ మోహరించిన ఎంఐఎం-104 పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థ పొరపాటున ఈ విమానాన్ని కూల్చేసి ఉంటుందని కూడా అనుమానిస్తున్నారు. కూలిపోయే ముందు పైలట్లు పారాచూట్ ద్వారా సురక్షితంగా బయటపడ్డారు. విమాన శకలాలు కువైట్‌లోని మినా అల్ అహ్మది చమురు శుద్ధి కర్మాగారంలో పడటంతో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై కూడా ఇరాన్ డ్రోన్ దాడి జరిగింది. ఈ పరిణామాలతో బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ దేశాలు ఇరాన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

### నాపై హత్యాయత్నం వల్లే ఖమేనీని చంపా: డొనాల్డ్ ట్రంప్



ఈ ఆపరేషన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రోద్బలంతో తనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయని, నన్ను పట్టుకోకముందే అతడి కథను మొదటి ప్రయత్నంలోనే నేను ముగించానని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో యుద్ధం మరో 4 నుంచి 5 వారాలు జరగవచ్చన్నారు. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ముగ్గురు అమెరికా సైనికులు మృతి చెందారని, మరో ఐదుగురు గాయపడ్డారని వెల్లడించారు. మా సైనికుల మృతికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని, ఇరాన్ మిలిటరీ ఆయుధాలు వీడితే రక్షణ కల్పిస్తామని, లేదంటే చావు తప్పదని హెచ్చరించారు.

### సౌదీ అరామ్‌కోపై దాడి..

సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన రాస్ తనురాలోని 'అరామ్‌కో రిఫైనరీ'పై ఇరాన్ 'షాహెద్-136' డ్రోన్‌తో దాడి చేసింది. భారీగా మంటలు చెలరేగడంతో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేశారు. చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను ఇరాన్ అడ్డుకుంటోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటింది. ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ యుద్ధం ఇంధన కొరతకు, ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వణికిపోతున్న దుబాయ్ నగరం

పర్యాటకులకు స్వర్గధామమైన దుబాయ్ ఇరాన్ దాడులతో బిక్కుబిక్కుమంటోంది. దుబాయ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఇరాన్ డ్రోన్లను కూల్చివేస్తున్నప్పటికీ, వాటి శకలాలు పడి నష్టం జరుగుతోంది. జెబెల్ అలీ పోర్టు సమీపంలో ఓ డ్రోన్ పడగా, కృత్రిమ దీవి పామ్ జుమైరాలోని ఓ హోటల్ వద్ద శకలాలు పడి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భవనమైన బుర్జ్ అల్ అరబ్‌ను డ్రోన్ శకలాలు తాకడంతో స్వల్పంగా దెబ్బతింది. ముందు జాగ్రత్తగా బుర్జ్ ఖలీఫా, బుర్జ్ అల్ అరబ్‌లను అధికారులు ఖాళీ చేయించారు. అత్యవసర పరిస్థితుల కోసం 1200 పడకల రషీద్ ఆస్పత్రిని సిద్ధం చేశారు. ప్రజలను ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం సూచించింది.

### రంగంలోకి హిజ్బుల్లా..

ఇజ్రాయెల్ బలగాలు లెబనాన్ రాజధాని బీరూట్‌పైనా విరుచుకుపడ్డాయి. దాదాపు 50 గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని హెచ్చరించాయి. దీనికి ప్రతిగా లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులను ప్రయోగించింది. 2024లో అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, ఏడాదికి పైగా విరామం అనంతరం హిజ్బుల్లా మళ్లీ ఇజ్రాయెల్‌పై దాడులు చేయడం ఇదే తొలిసారి. బీరూట్‌లో వేలాది మంది ఖమేనీకి నివాళులర్పించారు.

### భారత్‌పై ప్రభావం.. విమానాల రద్దు

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్) నుంచి మిడిల్ ఈస్ట్‌కు వెళ్లాల్సిన విమానాలు రద్దయ్యాయి. దోహా, అబుదాబి, జెడ్డా, కువైట్, దుబాయ్, మస్కట్, మదీనా వెళ్లే 22 బయలుదేరే విమానాలు, అక్కడి నుంచి రావాల్సిన మరో 22 విమానాలు.. మొత్తం 44 సర్వీసులను ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎమిరేట్స్, కతార్ ఎయిర్‌వేస్ నిలిపివేశాయి. దీంతో విమానాశ్రయం వెలవెలబోయింది. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ (డీజీసీఏ) ప్రయాణికులకు కీలక సూచనలు జారీ చేసింది. ఎప్పటికప్పుడు ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్లలో స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది

### దాడిలో గాయపడ్డ ఖమేనీ భార్య మృతి

అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ గత శనివారం తొలిసారి టెహ్రాన్‌పై జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ భార్య మన్సూరే ఖోజాస్తే సోమవారం నాడు మరణించినట్టు ఆదేశ అధికారిక వార్తా సంస్థ తెలిపింది. ఖమేనీ నివాసంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటికే ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనుమరాలు మృతి చెందారు. ఖమేనీ మృతితో ఇప్పటికే ఉద్రిక్తతలు చోటుచేసుకోగా, తాజాగా మన్సూరే ఖోజాస్తే కూడా మరణించడంతో టెహ్రాన్ నాయకత్వంపై ఒత్తిడి పెరిగి ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సామ్రాజ్యవాద శక్తుల దాడులను భీకరంగా తిప్పికొడతామని ఇప్పటికే ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆరా

- అరబ్ దేశాల అధినేతలతో ఫోన్ లో సంభాషణ
- భారతీయుల భద్రతపై కీలక చర్చలు
- ఢిల్లీలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ అత్యవసర భేటీ


**న్యూఢిల్లీ, మార్చి 2:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్య, ఇందుకు ప్రతిగా ఇరాన్ జరుపుతున్న దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్ దాడులతో విరుచుకుపడుతుండటం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్, బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఫోన్ చేశారు. ఇరువురు నేతలతో సంభాషణల్లో సౌదీ అరేబియా, బహ్రెయిన్‌పై ఇరాన్ జరుపుతున్న దాడులను మోదీ ఖండించారు. రెండు దేశాల్లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు.

### నెతన్యాహుతో మాట్లాడిన మోదీ

దీనికి ముందు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మోదీ ఫోన్ లో మాట్లాడారు. తాజా ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. సంభాషణకు సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా కీలక విషయాలను పంచుకున్నారు. యూఏఈ అధ్యక్షుడిని తన 'సోదరుడు' అని సంబోధిస్తూ, అక్కడ జరిగిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముఖ్యంగా యూఏఈలో నివసిస్తున్న భారతీయ సమాజం భద్రత పట్ల ఆ దేశం చూపుతున్న శ్రద్ధకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

### అత్యవసరంగా భేటీ అయిన క్యాబినెట్ కమిటీ


అంతకుముందు ప్రధాని మోదీ అధ్యక్షతన న్యూఢిల్లీలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ అత్యవసరంగా భేటీ అయ్యింది. ఆదివారం రాత్రి జరిగిన ఈ సమావేశంలో పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తిన పరిణామాలు, ఆయా దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా విశ్లేషించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా తలెత్తే రాజకీయ, ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక నిర్ణయాలపై ఈ కమిటీ కసరత్తు చేసింది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. దేశ భద్రతకు సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకునే ఈ కమిటీ, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ అనుసరించాల్సిన విదేశాంగ విధానం, అంతర్జాతీయ వేదికలపై వినిపించాల్సిన స్వరంపై స్పష్టతనిచ్చింది. యుద్ధం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని కనిష్ఠం చేసేలా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 3 మార్చి 2026



# కౌంట్ డౌన్‌లో వైసిపి..




**విజయనగరం(మనసులో మాట) జిల్లా ప్రతినిధి::** మార్చి 2:: జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడపడితే అక్కడే గట్టి దెబ్బలు తగులుతున్నాయి. వాటిని కప్పిబుచ్చుకోవడానికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా..వారి మానసిక స్థర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కేవలం జెడ్పీ చైర్‌మెన్... పార్టీ బాధ్యతలను తీసుకున్నా తను భీమిలి నయోజకవర్గం మీద ఎక్కవగా దృ ష్టి పెట్టడం... తప్పదన్నట్టు తన స్వగృహంలో వారానికో...పదిరోజులకో ఒక ప్రెస్‌మీట్ పెట్టి వెళ్ళిపోవడం జరుగుతున్నాది. క్షేత్రస్థాయిలో వారి పనితనం కన్పించటం లేదు. ఇక ఇటీవల మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ పరిస్థితి మరీ దారుణంగా తయారైయింది. సహజంగా వారి మాటలలో స్పష్టత తక్కువ. దానిని ఎవరూ తప్పుపట్టకూడదు, అయితే పార్టీ అధిష్టానం ముఖ్యంగా మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి...తన కుటుంబం మీద వస్తునన ఆరోపణలు, పార్టీ ఉన్న మంత్రి పదవులని పొంది గతంలో చేసిన తప్పిదనాలు...వాటిని కవర్ చేసే బాధ్యత తన నెత్తిమీద పడింది. దాంతో మండలిలో కూటమి సర్కార్‌ను ఎదుర్కొనే 'ఫీడ్ బేక్ " కరువయి...తను ఎంతో కన్‌ఫూజన్‌లోకి తోసింది. ఏదిమాట్లాడినా..దానిని తిప్పికొట్టేందుకు పాలక వర్గం సిద్ధంగా ఉండటంతో తాను డైలామాలో పడ్డారు. అదిగాక ఈ ప్రజర్ తన నెత్తిమీద పడటంతో అస్వస్థకు లోను అయ్యారు. పార్టీలో ఎవరు ఎలా ఉన్నా పలకరించే నాథులు..ధైర్యం చెప్పే మనిషి ఆపార్టీలో ఎప్పుడూ ముందుకు రారు అన్నది అందరికీ అనుభవమైన విషయమే!...పైపెచ్చు తాను మంలిలో పడిన కష్టానికి..తాను పార్టీని ఎలాగోలా కాపాడుకోవాలన్న తాపత్రయానికి తగిన గుర్తింపు లేకపోగా అధిష్టానం పిలిచి మరీ అక్షితలు వేసిందని తెలిసింది. దాంతో ఎంతో "డిప్రషన్ "కు లోను అయ్యారని అభిజ్ఞాన వంతుల భోగట్టా. అదిగాక సునాయాసంగా కాంగ్రెస్ పీర్టని నడిపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి దగ్గర నమ్మకస్తుడిగా ఉండి అతని మద్ధతు పొందిన రాష్ట్ర స్థాయిలో తిరుగుతేని నాయకుడు అన్పించుకున్న తనని రాజశేఖర్ రెడ్డి తనయులు మాజీ ముఖ్య మంత్రి జగన్ ఆడిపోసుకోవడం మింగుడుపడని విషయమని కొందరు విశ్లేషిస్తున్నారు. ఇక దాదాపుగా పురపాలక సంఘంలోని వార్డు కౌన్సిలర్లు అందరూ చాలా స్థబ్ధతగా మారిపోయారు. దోచుకున్నవాడి దోచుకున్నంత అనే నానుడి పాటించి మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరబధ్రస్వామి అండదండలతో అలా కాలాన్ని నెట్టికొచ్చారు. మరలా ఎన్నికల్లో పాల్గొంటామో లేదో...పాల్గొన్న గెలుపుగుర్రం ఎతక్కుతామో లేదో అనే సందేహం చాలామందిలో ఉంది. అలాగే జెడ్పీటిసిలు కూడా ఎదో సమావేశాలకు మాజరు అవుతున్నారే కానీ వారిలోనూ పార్టీ విధానాలు నచ్చక గుంభనంగా ఉంటున్నారు. దానికితోడు ఉత్తరాంధ్రలో ఇటీవల వైఎసఆర్‌సిపి నాయకులపై వస్తున్న ఆరోపణలు కూడా ప్రజల మనసుల్లో బలంగా పడ్డాయి. విశాఖ రుషికొండని బోడిగుండు చేసిన దగ్గర నుండి మొన్న బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమపెడతానని ప్రభుత్వ బష్టమి కారుచౌకగా తీసుకుని అనుకున్న మొత్తం కూడా చెల్లించకుండా కాలయాపన చేసిన బొత్స మీద అదొక మరక అంటింది. ముందులో ఓక్స్ వేగం కేసును చాకచక్యంతో తప్పంచుకున్నారు. కానీ, కూటమి దగ్గర అలాంటి ఎత్తుగడలు పనిచేయవని దాదాపుగా అందరికీ అర్ధమయింది. మొన్నటిదాక భోగాపురం ఎయిర్‌పోర్టు గురించి ఏదో ఒక ఆరోపణ చేసే బొత్సకు ఇప్పుడు సబ్జెట్ ఏమిటా? అని ఆలోచించుకునే స్థితిలో ఉన్నారు. అయితే తనమీద ఉన్న వ్యక్తిగత ఇమేజ్ ఏమ్తాం డామేజ్ కాకుండా కాపాడుకుంటున్నారు. మొదటినుంచి చాలా తక్కువగా ..అదికూడా హుందాగా ప్రతిపక్షాలమీద ప్రశ్నలు కురిపించిన వ్యక్తి..అంత మెతకదనాన్ని ఎక్కడ పారేసుకున్నారో తెలియదు..కానీ జగన్ రాజ్యంలో మాత్రం ఆయ పార్టీ నేతల బూతుల ముందు తాను అంతగా ప్రభావితం కాకపోయినా, కాస్త మొరటుగా సమాధానంచెప్పకతప్పటం లేదు. అయినా కేడర్ నుంచి రావలసిన రెస్‌పాన్స్ కరువు అవుతూనే ఉంది. తాను మాంత్రం ఏం చేయగలడు? పార్టీని నిలబెట్టుకునే తాపత్రయం ఉన్నా తగిన సహకారం..ఆరోగ్యం కూడా కలిసిరావాలి కదా!



### అర్హులైన పాత్రికేయులందరికీ

# అక్రిడేషన్లు

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**
**- మొదటివిడత అక్రిడేషన్లు పంపిణీ**

విజయనగరం, (మనసులోమాట )మార్చి 02: అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అన్నారు. మొదటి విడత మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డులను తమ ఛాంబర్లో అక్రిడేషన్ కమిటీ సభ్యులకు సోమవారం కలెక్టర్ అందజేశారు. మిగిలిపోయిన పాత్రికేయులకు రెండో విడతలో అక్రిడేషన్లను మంజూరు చేస్తామని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్ ను సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి.గోవిందరాజులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరుఉద్యోగుల సంక్షేమానికి

# కూటమి ప్రభుత్వం పెద్ద పీట



**- కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాలలో మౌలికసదుపాయల కల్పనకు ప్రత్యేక దృష్టి**
**- అంగన్వాడీలకు రెండు సార్లు వేతనాలను పెంచిన ఘనత నారా చంద్రబాబునాయుడు దే**
**- త్వరలోనే 5000 మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తాం**
**- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ**

**అనకాపల్లి, మార్చి 2 (మనసు లో మాట):** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర అర్భన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది, చంద్రబాబునాయుడు కే చెందుతుందన్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.
అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి 86.68 లక్షలు రూపాయలు విడుదల చేసి, ఒకొక్క కేంద్రానికి ప్రాధాన్యంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీ లకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీవన అలవెన్సును శాశ్వతంగా చెల్లిస్తోందన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 75 కోట్ల రూపాయలు వ్యయంతో 5 జి స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన సేవలు అందుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాలు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు ప్రతీకన్నారు. విద్యా తరబడి అంగన్వాడీలు ఎదుర్కొన్న గ్రాట్యుటీ సమస్యకు కూటమి ప్రభుత్వం జవాబు ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మిని అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు.రాష్ట్ర అభివృద్ధి పథంలో కీలకంగా ఉన్న మహిళలకు, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మెన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 6 న హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పారా బాట్మింటన్ కు

# గూనూరు ఆదిలక్ష్మి ఎంపిక


**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చే సత్కరించి, షీల్డ్, ప్రశంసాపత్రం అందజేత**



**అనకాపల్లి, మార్చి 2(మనసు లో మాట) :** రాష్ట్ర స్థాయి 7వ పారా బాట్మింటన్ చాంపియన్ షిప్ -2026 లో గోల్డ్ మెడల్ సాధించి, హైదరాబాద్ లో ఈనెల 6 న జరిగే జాతీయ స్థాయి పారా బాట్మింటన్ పోటీలకు ఎంపికైన గూనూరు ఆదిలక్ష్మి (వీల్ చైర్ విభాగం) తో పాటు మరో ఇద్దరికి సర్టిఫికేట్ లతో పాటు మెమెంటో లను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బహుకరించారు. సమగ్ర మహోత్సవం 2026 లో అనకాపల్లి జిల్లా నుండి ఆరిపాక జిల్లా పరిషత్ హైస్కూల్ ముగ్గురు విద్యార్థులు రూపొందించిన కార్బన్ ప్యూరిఫికేషన్ మోడల్ రాష్ట్ర స్థాయిలో ఎంపికై నందున వారికి జిల్లా కలక్టర్ చేతులు మీదుగా మెమెంటో మరియు సర్టిఫికేట్ ను బహుకరించారు. స్వతంత్ర పోరాటం చేసిన వీరుల గురించి తెలియజేసే వీరగాథ పోటీలలో అనకాపల్లి జిల్లా ఎబిఎస్ పబ్లిక్ స్కూల్ అగనంపూడి కి చెందిన ఎస్.జాహ్నవి (9-10 గ్రేడ్ లో ) మొదటి బహుమతి లభించినందున జిల్లా కలెక్టర్ మెమెంటో మరియు సర్టిఫికేట్ ను అందజేసి విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.

# పి.జిఆర్ఎస్, రెవెన్యు క్లినిక్ కు విశేష స్పందన

**- 200 వినతుల స్వీకరణ - రెవెన్యూ సమస్యలపై వినతులను సకాలంలో పరిష్కరించాలి**
**- రెవెన్యు వినతుల పరిష్కారంపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజలు**
**- జిల్లా కలక్టరు ఎస్ రాం సుందరరెడ్డి**



**విజయనగరం: (మనసులోమాట) మార్చి, 02:** సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు.
రెవెన్యూపై ఫోకస్: అందిన మొత్తం 200 వినతుల్లో అత్యధికంగా 95 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగం పెంచాలని, వినతులు పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలపై వినతులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలక్టరు ఎస్.రాం సుందరరెడ్డి రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 95, డిఆర్డిఎ-24, పంచాయతీ రాజ్: 17, మున్సిపల్-6 విద్యుత్ శాఖ-5, హౌసింగు-4, డిఎం అండ్ హెచ్ఒ-1, డిసిహెచ్ఎస్-3, గ్రామ సచివాలయ శాఖ-4, విద్య శాఖ-1, ఇతర శాఖలు-40 వినతులు వచ్చాయి.
ముఖ్యమంత్రి జిల్లా పర్యటలో భాగంగా చీపురుపల్లిలో ఇచ్చిన హామిలు అమలు, ప్రజల వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధించిత అధికారులను ఆయన ఆదేశించారు.
జిల్లా కలక్టర్ ఎస్.రాంసుందరరెడ్డి, జిల్లా జాయింటు కలక్టరు సెతు మాధవన్ రెవెన్యూకి సంబంధించిన వినతులు, అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు, రైతుల వినతులపై ఆరాతీసి వెను వెంటనే పరిష్కరిస్తున్నందున ప్రజలు ,రైతుల నుండి సానుకుల స్పందన లభిస్తున్నది. ప్రజలు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పి.జి.ఆర్.ఎస్ పురోగతిపై స్వయంగా సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు.
ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, బి. శాంతి, కళావతి, ఆర్.డి.ఓ లు, జిల్లా సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, సి.పి.ఒ. బాలజి, డిఆర్ డిఎ పిడి, హౌసింగు పిడి, డి.ఇ.ఒ., మైక్రో ఇరిగెషను పిడి లక్ష్మీ నారాయణ, జెడ్పీ సిఇఒ సత్యనారాయణ, మార్క్ పెడ్ మేనేజరు డి.వెంకటేశ్వరరావు, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా పరిశీలకులతో అరకులోయ ఇంచార్జ్ దొన్నుదొర

**సమావేశంలో పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్**

**అరకులోయ, మార్చి 2 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకుఅరకులోయ అసెంబ్లీనియోజకవర్గశీలో ఓట్లు గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువగా వచ్చిన బూత్ లను పరిశీలించేందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇటీవల పరిశీలకులుగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులను నియమించారు. అందులో భాగంగా నియోజకవర్గంలో ఏ బూత్ లో అయితే తక్కువ ఓట్లు టిడిపి పార్టీకి పడ్డాయో వాటిని గుర్తించి రాబోయే స్థానికసంస్థ ఎన్నిక్షల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సర్పంచ్, ఎంపిటిసి అభ్యర్థులు గెలుపే లక్ష్యం గా పనిచేయ్యాలని అరకులోయ ఇంచార్జ్ సియ్యారి దొన్నుదొర సోమవారం అరకులోయ లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ హాజరయ్యారు.

### స్టీల్ ప్లాంట్ భూసేకరణలో భూములు కోల్పోయిన

# వివాహిత మహిళలకు న్యాయంచేయాలి




**ఎస్. రాయవరం, మార్చి2, (మనసులోమాట):** స్టీల్ ప్లాంట్ భూసేకరణలో భాగంగా ఇళ్ళు, భూములు కోల్పోయిన వివాహిత ఆడపిల్లలు, 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మూలపత్ర గ్రామానికి చెందిన ఆడపిల్లలు అడ్డురోడ్డు జంక్షన్ ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి నాగరాజు కి పిజిఆర్ ఎస్ లో వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు, వివాహిత ఆడపిల్లలను ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని, భూసేకరణ సమయంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలాని డిమాండ్ చేసారు. పరిహారం అందచేయటంలోప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు.
జిల్లా కమిటీ సభ్యుడు ఎం. రాజేష్ మాట్లాడుతూ భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాల్లోని ఆడపిల్లలకు ఐదు సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణ ఖర్చులు పూర్తి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, గతంలో అధికారులు ఇచ్చిన ఆ హామీలను అమలు చేయకపోవడం అన్యాయన్నారు. నిర్వాసిత మహిళలకు ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.
భూసేకరణ సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి బాధిత ఆడపిల్లలకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సందర్భంగా పరిపాలన అధికారి స్పందిస్తూ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉప్పులూరి దుర్గ, ఎం. దేవి, ఆర్, హైమవతి, ఆర్ వరలక్ష్మి, ఆర్.వెంకట లక్ష్మి ఎం. శివమ్మ, ఎస్.నాగచక్ర, ఎస్. నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నుల వసూలు పై సమీక్ష



**ఎస్. రాయవరం, మార్చి2,(మనసులో మాట):** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శత శాతం ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని, పంచాయతీ కార్యదర్శిలు అందరూ ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఎంపిడిఓ పి. మీనా కుమారి సూచించారు.. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ప ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రణాళిక ప్రకారం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆమె కోరారూ. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ, ఎ ఓ రమేష్ బాబు,జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపిడిఓ సతీశ్,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పెదబయలు తహశీల్దార్, ఎంపీడీవో కి వినతి

# ఏపిఎండిసి బాక్సైట్ నివేదిక పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

**- ఆదివాసీ లకు నూరు శాతం రిజర్వేషన్ బిల్లు ను అసెంబ్లీ లో ప్రవేశపెట్టాలి**

**- బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ గిరిజన సలహా మండలి (టీఏసీ)లో తీర్మానం చేయాలి**



**పెదబయలు మార్చి 2 మనసులో మాట :** పెదబయలు మండలం మండల తహసిల్దార్, మరి ఎంపీడీవో అఖిలపక్షం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా అఖిలపక్షం ఆదివాసి ప్రజా సంఘ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతాల్లో

బాక్సైట్ తవ్వకాల జోలికి వస్తే సహించేది లేదని కేంద్ర,. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని,ఆదివాసీలకు నూరు శాతం రిజర్వేషన్ బిల్లు ను అసెంబ్లీ లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యేలు గిరిజన సలహా మండలి (టీఏసీ)లో బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. అరకు-చింతపల్లి అటవీ ప్రాంతంలోని 6 బ్లాకులు (చింతపల్లి, సప్పర్ల, అనంతగిరి, గుర్తేడు, గూడెం, కాటంరాజ్ కొండలు)లో సుమారు 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయని, ఏపీఎండీసీ పేరిట లీజులు మంజూరు చేసి మైనింగ్ పునఃప్రారంభించాలని సిఫారసు చేసినట్లు తెలిపారు. ఏపీఎండీసీ చర్యలపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయాలని పునరుద్ఘాటించారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కేంద్ర క్రిటికల్ మినరల్స్ పాలసీ (సీఎంపీ)లో బీచ్ సాండ్ మరియు బాక్సైట్ తవ్వకాలను భాగం చేశారని, బీచ్ సాండ్ మైనింగ్ కోసం అధానీ గ్రూప్ యొక్క అల్లూవియల్ హెవీ మినరల్స్ దెవలపర్లకు అప్పగించారని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో బాక్సైట్ మైనింగ్‌ను కూడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మోడీ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపించారు. బాక్సైట్ తవ్వకాలతో రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు మరియు 60 వేల ఉద్యోగాలు వస్తాయని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఇది భ్రమలు కల్పించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని విమర్శించారు. ఇదంతా ఆదివాసీల భూములు, జీవన వ్యవస్థలు మరియు దట్టమైన అటవీ ప్రాంతాలను నాశనం చేసే కార్పొరేట్ దోపిడీ ప్రయత్నమని ఆరోపించారు. ఇప్పటికే హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరిట కార్పొరేట్ కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను ఆదివాసీ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించినట్లు గుర్తుచేశారు. గతంలో 2005-2007లో ప్రభుత్వం జిందాల్ మరియు రస్అల్‌ఖైమా (ఆన్‌రాక్)తో చేసుకున్న ఒప్పందాలలో తీవ్రమైన లోపాలు బయటపడ్డాయని, సీఏజీ నివేదికలో బాక్సైట్ విలువను తక్కువ చేయడం, ఏపీఎండీసీకి కేవలం 1.5% ఈక్విటీ మాత్రమే ఇవ్వడం మరియు ఆదివాసీల హక్కుల ఉల్లంఘనలపై తీవ్రంగా తప్పుపట్టినట్లు తెలిపారు. ఆదివాసీల ఉద్యమాలు మరియు పోరాటాల వల్ల 2016లో జీవోలు రద్దు అయ్యాయి, 2019లో ఏపీఎండీసీకు ఇచ్చిన 1,520 హెక్టార్ల లీజులు రద్దు అయ్యాయి. ఇప్పుడు మళ్లీ ఏపీఎండీసీ పేరిట ప్రైవేటు దెవలపర్లతో (బీచ్ సాండ్‌లో వలె 90:10 నిష్పత్తి) మైనింగ్ చేపట్టాలని ప్రయత్నిస్తున్నారని, ఇది ఆదివాసీల భూముల దోపిడీకి మరో మార్గమని ఆరోపించారు. కార్పొరేట్ లాభాల కోసం ఆదివాసీలను బలిదానం చేయకూడదని హెచ్చరించారు. బాక్సైట్ తవ్వకాల వల్ల అడవులు నాశనం అవుతాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, నీటి కాలుష్యం, ఆదివాసీల జీవనోపాధి (కాఫీ, వ్యవసాయం, అటవీ ఉత్పత్తులు) నాశనం అవుతాయని తెలిపారు. ఆదివాసీల భూమి హక్కులు (ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006), పెసా (ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్) యాక్ట్ ప్రకారం గ్రామ సభల అనుమతి తప్పనిసరి అని, గతంలో ఈ చట్టాలు ఉల్లంఘించబడ్డాయని గుర్తుచేశారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఇప్పటికే పేరిట కార్పొరేట్ కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను ఆదివాసీ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించినట్లు గుర్తుచేశారు. గతంలో 2005-2007లో ప్రభుత్వం జిందాల్ మరియు రస్అల్‌ఖైమా (ఆన్‌రాక్)తో చేసుకున్న ఒప్పందాలలో తీవ్రమైన లోపాలు బయటపడ్డాయని, సీఏజీ నివేదికలో బాక్సైట్ విలువను తక్కువ చేయడం, ఏపీఎండీసీకి కేవలం 1.5% ఈక్విటీ మాత్రమే ఇవ్వడం మరియు ఆదివాసీల హక్కుల ఉల్లంఘనలపై తీవ్రంగా తప్పుపట్టినట్లు తెలిపారు. ఆదివాసీల ఉద్యమాలు మరియు పోరాటాల వల్ల 2016లో జీవోలు రద్దు అయ్యాయి, 2019లో ఏపీఎండీసీకు ఇచ్చిన 1,520 హెక్టార్ల లీజులు రద్దు అయ్యాయి. ఇప్పుడు మళ్లీ ఏపీఎండీసీ పేరిట ప్రైవేటు దెవలపర్లతో (బీచ్ సాండ్‌లో వలె 90:10 నిష్పత్తి) మైనింగ్ చేపట్టాలని ప్రయత్నిస్తున్నారని, ఇది ఆదివాసీల భూముల దోపిడీకి మరో మార్గమని ఆరోపించారు. కార్పొరేట్ లాభాల కోసం ఆదివాసీలను బలిదానం చేయకూడదని హెచ్చరించారు. బాక్సైట్ తవ్వకాల వల్ల అడవులు నాశనం అవుతాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, నీటి కాలుష్యం, ఆదివాసీల జీవనోపాధి (కాఫీ, వ్యవసాయం, అటవీ ఉత్పత్తులు) నాశనం అవుతాయని తెలిపారు. ఆదివాసీల భూమి హక్కులు (ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006), పెసా (ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్) యాక్ట్ ప్రకారం గ్రామ సభల అనుమతి తప్పనిసరి అని, గతంలో ఈ చట్టాలు ఉల్లంఘించబడ్డాయని గుర్తుచేశారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో కార్పొరేట్ కంపెనీ లకు అప్పగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఆదివాసీలు సాంప్రదాయ ఆయుధలతో పోరాటంచేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు. ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం ఉపాధి రిజర్వేషన్ పై పోరాటం ఫలితం రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రిజర్వేషన్ అమలుకు అసెంబ్లీ సమావేశం లో బిల్లు పెట్టాలని, రిజర్వేషన్ ఇచ్చిన తరువాత మాత్రమే జనరల్ డీఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేయడం జరుగుతుంది. ఆదివాసీ ప్రజా సంఘాలు ఆదివాసీలతో కలిసి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రసా వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు , ఆదివాసీల హక్కుల కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతామని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించారు. అఖిలపక్షం మరియు ఆదివాసి ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఈ కార్యక్రమంలో పెదబయలు జడ్పిటిసి సభ్యులు కూడ బొంజు బాబు, ఆదివాసి గిరిజన సంఘ మాజీ నాయకులు బి.సన్ని బాబు, ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లంగి ఉమామహేశ్వరరావు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మనపడాల్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పాంగి సింహాచలం,పోతురాజు, మూల్ నివాస్ సంఘ్ కర్జ వై కుమార్, జంపరంగి సునీల్, కోటి, లోల, వెంకట్ పాల్గొన్నారు.



## కోటవురట్లలో రెండు పరీక్షా కేంద్రాలు

**కోటవురట్ల (మనసులో మాట) మార్చి 2:** మండల కేంద్రమైన కోటవురట్లలో ఈనెల 16 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రామారావు సోమవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ హై స్కూల్, స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ రెండు కేంద్రాల్లో 347 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్, స్థానిక కేజీబీవీ స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జల్లూరు జడ్పీ హైస్కూల్, కే వెంకటాపురం జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ రెండు సెంటర్లు కేటాయిస్తామన్నారు. ఇదే మండలం పాములవాక జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 65 మంది విద్యార్థులకు సమీపంలో గల నర్సీపట్నం మండలం వేములపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఫర్నిచర్ తాగునీరు విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ప్రతి కేంద్రంలో ఒక ఏఎన్ఎం మెడికల్ కిట్ అందుబాటులో ఉంటుందన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో అభినందనీయం

**మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్**



**మునగపాక, మార్చి 2, మనసులో మాట..** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంద్రధనస్సు పథకం కింద ఆదివారము నుండి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఎంతో ఉదారత కనిపిస్తుందని వారికి పెన్షన్ పెంపుదల చేసి వారి జీవితాల్లో నూతన వెలుగులు సంతరించుకునేలాగా ఆయన అనేక నిర్ణయాలు చేపట్టడం ఆనందదాయకమని అన్నారు. మహిళలకు అమలు చేస్తున్న శ్రీ శక్తి తరహాలోనే పార్టీ పార్టీ పర్సెంట్‌అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ తో సహా ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని సదరం సర్టిఫికెట్ లేదా స్మార్ట్ కార్డు చూపించి జీరో టికెట్టు పొందేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని పెంటకోట విజయ్ అన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలని గిరిజనుల ఆందోళన



**దుంబ్రిగుడ, మార్చి 2, (మనసులో మాట):** ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో తూటంగి పంచాయతీ లాసేరు. బల్లగడ్డ గ్రామ గిరిజనులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు కనీస వేతనం రూ600 లు చెల్లించాలన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పన్ని ప్రదేశంలో కనీస సౌకర్యాలు, మంచినీరు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు వంటి .సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరుకు పనులు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు వి బోనీశ్వరవు కె సత్యరావు, మాల్తీ, రాజు,నుకరాజు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



## నాతవరంలో చెత్త సేకరణ ట్రాక్టర్లు ప్రారంభం

**నాతవరం మార్చి 2( మనసులో మాట)..** నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎంఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో ఎంబి.పట్నం, చెర్లోపాలెం, చమ్మచింత, వైడి.పేట, గునుపూడి గ్రామ పంచాయతీలకు సంబంధించి నూతన చెత్త సేకరణ ట్రాక్టర్లను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు కరక సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్ర, పారిశుద్య నిర్వహణను మరింత మెరుగుపడటంతో ఈ ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, , ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు, టీడీపీ నాతవరం గ్రామ అధ్యక్షులు సూరిబాబు, డిప్యూటీ ఎంపిడిఒ కూర్మారావు, మండల పరిషత్ ఏవో పి.పార్ధసారధి, ఐదు పంచాయతీల సర్పంచ్లు, ఎంపిటిసిలు, టీడీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రావణాపల్లి పంచాయితీలో ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన

**కొయ్యూరు మార్చి 2 (మనసులో మాట):** మండలంలోని రావణాపల్లి గ్రామ పంచాయతీలో




ఈరోజు ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జిడివి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సముచితంగా స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు.ప్రభుత్వ పథకాల అమలు, సేవల నాణ్యత, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయాలను సేకరిస్తోందని తెలిపారు. ఈ కాల్స్‌కు సరైన సమాధానాలు ఇవ్వడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించవచ్చని గ్రామస్తులకు సూచించారు.గ్రామ ప్రజలు కూడా ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలపై స్పష్టమైన అభిప్రాయాలు తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రజని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు

**కొయ్యూరు మార్చి 2 (మనసులో మాట):**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈరోజు కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో కొయ్యూరు మండలంలోని కస్తూరిబా



పాఠశాల, ప్రభుత్వ హై స్కూల్, జిటిడబ్ల్యూ పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.మహిళా సాధికారత, మహిళల భద్రత, సమాన హక్కులు వంటి అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవ భావన పెంపొందించడం, మహిళా హక్కులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. మహిళా దినోత్సవ వారోత్సవాల భాగంగా రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

# జీడి పంటకు ప్రభుత్వమే మద్దతుధర ప్రకటించాలి



**ఎస్. రాయవరం, మార్చి2, (మనసులో మాట):** జీడి పిక్కలకు ప్రభుత్వంమద్దతు ధర ప్రకటించాలని, కేజీ జీడీ పిక్కలకు 200 రూపాయలుకు కోనుగోలు చేయాలని పలువురుజీడిరైతులు డిమాండ్ చేసారు. ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని కోరారు.ఎస్. రాయవరం మండలం వేమగిరి గ్రామంలో సోమవారంఆందోళన చేపట్టారు. జీడిరైతులుకుమద్ధతు గా ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమ్ సత్యనారాయణ మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతు న్నారని తెలిపారు.ప్రభుత్వం వరి, చెరకు, పత్తి, పామ్ ఆయిల్, మిర్చిపంటలకు మద్దతు ధర ప్రకటి స్తుందని, కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయ మన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర కోసం చర్చించాలని కోరారు.జీడీ పంటకు నిలకడగా ధర ఉండక పోవడంతో జీడి పిక్కల పంట సమయంలో వ్యాపారులు రైతులకు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారన్నారు. వ్యాపారుల చేతికి జీడి పిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి పప్పు ధర పెరుగు పోతుందని అన్నారు.రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి పిక్కల ధర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారని తెలిపారు.జీడి పంటను మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయ మైన ధర చెల్లించి, రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. మన దేశంలో జీడి సాగులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని. అనకాపల్లి జిల్లాలో 90 వేల ఎకరాల్లో జీడి సాగు చేస్తున్నారనీ వేలాది మంది రైతులు మత్స్య కారులు, దళితులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. 25 వేల మెట్రిక్ టన్నులు జీడి పిక్కలు ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. మెట్ట కొండ, తీర ప్రాంతంలో నీటి వనరులు లేని మెట్ట ప్రాంతంలో జీడి పంట ప్రధాన మైన వాణిజ్య సాగుగా రైతులు పండిస్తున్నారని తెలిపారు. జీడి పంట విస్తీర్ణం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెట్టాలని కోరారు. ఈకార్య క్రమంలో రమణ అప్పారావు, రంగా, వరలక్ష్మి,దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న పై మొట్టమొదటి పాట ఆవిష్కరణ




**నక్కపల్లి మార్చి 2 మనసులో మాట..** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారిపై రావోయి ఉపమాక దేవా పరా మొట్టమొదటి పాటను ఆదివారం సాయంత్రం దేవాలయం ప్రాంగణంలో ఆవిష్కరించారు. దీనికి సంబంధించి ప్రముఖ అష్టావధాని కవిత్రి డాక్టర్ గొట్టుముక్కల గాయత్రీ దేవి రచించిన పాటను తిరుమల తిరుపతి దేవస్థానం డోలు విద్వాన్ ఎన్ సింహాచలం స్వరపరచగా కళ్యాణి రాగంలో ఆదితాళంలో స్వర రచన చేశారు. పురాతనమైన స్వామివారి ఆలయం పై మొట్టమొదటిసారిగా రచన చేసి స్వరపరచడం పట్ల నక్కపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రచన చేసిన గాయత్రీ దేవిని స్వర రచన చేసిన ఎన్ సింహాచలం లను తిరుమల తిరుపతి దేవస్థానం సూపరింటెండెంట్ క్రాంతి కుమార్ డి పి విశాఖపట్నం ఇంచార్జ్ సత్యనారాయణ నక్కపల్లి ఎస్ రాయవరం మండలాల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు డివి రామారావు కార్యదర్శి శ్రీపాద ప్రణవ్ దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా దేవస్థానం డోలు విద్వాన్ స్వరరచన చేసిన సింహాచలంకు దేవస్థానం ప్రధాన అర్చకుడు వరప్రసాదాచార్యులు పదివేల రూపాయలు పారితోషకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నండూరి వెంకట రాజ గోపాలచార్యులు చెరుకూరి వెంకటేశ్వరరావు దవరసింగి సన్యాసిరావు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

**- మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు**

**మునగపాక, మార్చి 2, మనసులో మాట..** మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషుల కంటే ముందుండాలని మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం మునగపాకలోని ప్రగతి పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళా సాధికారత, లింగ సమానత్వం, మహిళల హక్కులు మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

## కాశీపురం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**దేవరాపల్లి, మార్చి 2, (మనసులో మాట) :** మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు కె.వి. రమణ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాలని అందుకోసం విద్యార్థులు కష్టమని భావించకుండా ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపుని తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యుత్ తో పాటు ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని అప్పుడే సమాజంలో చక్కటి గుర్తింపు లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు ఆర్. సుజాత, ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను, పరీక్ష సామాగ్రి దాత గంగవంశం సంతోష్, ఉపాధ్యాయ బృందం, తదితరులు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మైచర్లపాలెంలో ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ...



**చోడవరం : మార్చి 02,** మండలం లోని మైచర్లపాలెం గ్రామంలో సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామివారి తీర్థ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి స్వామివారికి పురుషసూక్త, మన్యు సూక్త విధానంలో పాలు, పంచామృతములు, తమలపాకులు, సింధూరములతో ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. శ్రీ సీతారాముల ఆలయ సేవకులు ఆర్లి కనకారావు స్వామి ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పారాయణం కడు రమ్యంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి ఎడ్లబళ్లు పందాల్లో మొదటి స్థానంలో లక్కవరం కి చెందిన నేమాల నరేష్, రెండవ స్థానంలో ఎం కోటపాడు కు చెందిన పాచిల రవి, మూడవ స్థానంలో వి ఎల్ బి పట్నంకు చెందిన బండారు రుద్రకుమార్, నాలుగో స్థానంలో నరసయ్య పేటకు చెందిన ముమ్మిన రామకృష్ణ, ఐదవ స్థానంలో చుక్కపల్లికి చెందిన సిద్ధి వినాయక బళ్ళు గెలుపొందారు. గెలుపొందిన విజేతలతో వరుసగా రూ. 12,000, 10,000, 8,000, 6,000, 4,000లు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో విజేతలకు అందజేశారు.

# యువతే దేశానికి ప్రధాన శక్తి

**- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**



**విజయనగరం మనసులో మాట జిల్లా ప్రతినిధి మార్చి 02,** 2026: స్థానిక జేఎన్‌టీయూ - గురజాడ విజయనగరం విశ్వవిద్యాలయంలో 'మేరా యువ భారత' సహకారంతో జిల్లా స్థాయి 'వికసిత్ భారత్ యువజన పార్లమెంట్--2026' కార్యక్రమాన్ని అకడమిక్ గ్యాలరీ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా, జేఎన్‌టీయూ--జీవీ ఇన్-చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ డా. జి. జయసుమ, ప్రిన్సిపాల్ (ఇన్-చార్జ్) డా. కె.సి.బి. రావు పాల్గొన్నారు. యువతే దేశానికి ప్రధాన శక్తి అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. "భారతదేశానికి యువ జనాభా ఒక గొప్ప ఆస్తి. మీ జ్ఞానం, సృజనాత్మకతను దేశ నిర్మాణానికి వినియోగించాలి. ఇలాంటి యువజన పార్లమెంట్ కార్యక్రమాలు ప్రజాస్వామ్య విలువలు మరియు పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంచుతాయి" అని ఆయన పేర్కొన్నారు. నేటి యువతే రేపటి దేశ నాయకులని, నాయకత్వ లక్షణాలతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న యువతను తన సొంత ఖర్చుతో పార్లమెంటు సమావేశాలకు తీసుకువెళ్తానని హామీనిచ్చారు. అనంతరం జిల్లాలోని వివిధ యువ క్లబ్‌లకు ఆయన చేతుల మీదుగా క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి: ఉపకులపతి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. జాతీయ భావాన్ని పెంపొందించేందుకు మెరా యువ భారత్ తీసుకున్న ఈ చొరవను ఆయన అభినందించారు. ముందుగా, మెరా యువ భారత్ జిల్లా యువజన అధికారి ఎన్.పి. భారత్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ లక్ష్యాలను వివరించారు. గణపతి వందనం, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం వందన సమర్పణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోలుగుంట శాఖా గ్రంథాలయానికి పుస్తకాల విరాళం



**రోలుగుంట మనసులో మాట మార్చి 2..** రోలుగుంట: ఈరోజు రోలుగుంట శాఖా గ్రంథాలయంలో ఒక అభినందనీయమైన కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రోలుగుంటకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి.వి.ఎం నాగజ్యోతి గారు గ్రంథాలయ అభివృద్ధి కోసం 30 పుస్తకాలను విరాళంగా అందించారు. ఈ పుస్తకాలలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం చేసే పుస్తకాలు, కంప్యూటర్ టెక్నాలజీపై అవగాహన కలిగించే పుస్తకాలు ఉన్నాయి. ముఖ్యంగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే జనరల్ స్టడీస్ పుస్తకాలు గ్రంథాలయ పాఠకులకు ఎంతో అమూల్యమైనవిగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు రాజబాబు గారు, సిఆర్పి సతీష్ గారు మాట్లాడుతూ నాగజ్యోతి గారి సేవాభావం, సమాజానికి మార్గదర్శకంగా నిలిచే ఆమె ఉదార స్వభావం ప్రశంసనీయమని కొనియాడారు. గ్రంథాలయ పాఠకులు మరియు సిబ్బంది కూడా ఆమె చేసిన ఈ సేవను అభినందించారు.
ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి మంచి మార్గదర్శకత్వం అందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలుగా మారేందుకు ఇలాంటి దాతృత్వం ఎంతో అవసరమని విద్యావేత్తలు పేర్కొన్నారు. నాగజ్యోతి గారు అందించిన ఈ పుస్తకాలు విద్యార్థులకు మాత్రమే కాకుండా ఉద్యోగార్థులకు కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గతంలో కూడా కొత్తకోట గ్రంథాలయానికి ఎన్నో పుస్తకాలు విరాళంగా అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విద్యా సేవ పట్ల ఆమెకు ఉన్న అంకితభావం, పుస్తక ప్రేమ, సమాజంపై ఉన్న బాధ్యతాభావం మరోసారి ప్రతిఫలించిందని పలువురు అభిప్రాయపడ్డారు.
భవిష్యత్తులో కూడా గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని నాగజ్యోతి గారు తెలిపారు. ఆమె చేసిన ఈ కార్యక్రమం ఇతర ఉపాధ్యాయులు మరియు దాతలకు ప్రేరణగా నిలుస్తుందని, మరిన్ని సేవా కార్యక్రమాలకు దారి తీస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# హ్యాకథాన్ విజేతలను అభినందించిన కలెక్టర్



విజయనగరం (మనసులో మాట జిల్లా ప్రతినిధి) మార్చి 02, హ్యాకథాన్ పోటీల్లో గెలుపొందిన ఇద్దరు సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సోమవారం అభినందించారు. రాజాం సాంఘిక సంక్షేమ కళాశాల వసతిగృహంలో ఉంటూ జిఎంఆర్ కళాశాలలో సిఎస్‌సి మూడో సంవత్సరం చదువుతున్న యాల యోగేశ్వరి, టెక్కలి ఐతమ్ కళాశాలలో ఇటీవల జరిగిన హ్యాకథాన్ పోటీలో విజేతగా నిలిచి పతకాన్ని, ప్రశంసా పత్రాన్ని పొందారు. అదేవిధంగా విజయనగరం సాంఘిక సంక్షేమ కళాశాల వసతిగృహం-2లో ఉంటూ, ఎంవిజిఆర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న దాసరి తేజశ్వని, జెఎన్‌టియు జివిలో జరిగిన పోటీలో విజేతగా నిలిచారు. ఈమె రూ.15,000 నగదు బహుమతితోపాటు, పతకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వీరిద్దరినీ జిల్లా కలెక్టర్ అభినందించి, మరిన్ని విజయాలను సాధించాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.సేధు మాధవన్, డిఆరఓ ఇ.మురళి, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు అన్నపూర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీఓలపై స్పష్టత జగన్మోహన్ రెడ్డి ఇవ్వాలి

**- మజ్జివలస గ్రామస్తుల డిమాండ్**

**- హైడ్రోపార్క్ ప్రాజెక్ట్ కోసం జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పి ఏజెన్సీలో పర్యటన చేయాలని హైడ్రోపార్క్ ప్రాజెక్టు**

**- వ్యతిరేకట పోరాట కమిటీ డిమాండ్**



**హుకుంపేట మార్చి 02 మనసులో మాట:** మండలం బూర్జ పంచాయతీ పరిధిలోని మజ్జివలస గ్రామంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌పై గ్రామస్తులు తీవ్ర సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం హయంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 19/06/2023న హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన జీఓలు జారీ చేశారని. హైడ్రోపార్ ప్రాజెక్ట్ దానికోసం జగన్మోహన్ రెడ్డి స్పష్టత ఇచ్చి ఏజెన్సీ ప్రాంతంలో పర్యటన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. వాటిపై ఇప్పటివరకు సరైన సమాధానం ఇవ్వలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
బూర్జ పంచాయతీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కో-కన్వీనర్ మజ్జి కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ అమలైతే మజ్జివలస గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబాల భూములు, ఇళ్ల స్థలాలు, అటవీ హక్కులు తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. తరతరాలుగా నివసిస్తూ సాగు చేసుకుంటున్న భూములు కోల్పోయే ప్రమాదం ఉందని, ఇది గ్రామస్తుల ఉనికికే ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మజ్జి శోభన మజ్జి, బొంజు బాబు, బాలరాజు, పరుశురాం, నరేంద్ర కుమార్, హరి తదితరులు పాల్గొని మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో ఆదివాసీలను భూముల నుంచి తరిమివేయడం అన్యాయమని అన్నారు. గత మూడు నెలలుగా వేలాది మంది గ్రామస్తులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నా, ప్రతిపక్ష నాయకులు గానీ, సంబంధిత అధికారులు గానీ తమ వైఖరి వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీఓలపై స్పష్టమైన సమాధానం చెప్పి, ఆదివాసీ ప్రజల అభిప్రాయానికి గౌరవం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, గతంలో బాక్సైట్ తవ్వకాలపై జరిగిన ఉద్యమ స్థాయిలోనే పెద్ద ఎత్తున పోరాటం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం, రాజకీయ నాయకులు ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి విషయంలో ప్రజల జీవన హక్కులు, ఆస్తి హక్కులు, సంస్కృతి పరిరక్షణను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నిరుపేద గిరిజనులకు నిత్యవసర సరుకుల పంపిణీ

# మానవతకు మారుపేరు

**- డాలిం పుట్టు గ్రామానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దైవజనులు**

**హుకుంపేట మార్చి 02 మనసులో మాట..** మండలంలోని గత్తుం పంచాయతీ పరిధిలో గల డాలింపుట్టు, వెలగపాడు, కరకవలస గ్రామాలలో నివసిస్తున్న సుమారు 500 నిరుపేద గిరిజన కుటుంబాలకు సోమవారం నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో జీవన సౌకర్యాలు లేని గిరిజనులకు మానవత దృక్పథంతో ఈ కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి దైవజనులు దేవేంద్ర, నరేష్ ఆర్థిక సహాయం అందించగా, పాస్టర్ ప్రేమ్ కుమార్, డి. సంసోన్ ఆధ్వర్యంలో స్థానిక దైవ సేవకులు యోహాను, ప్రకాష్ చేతుల మీదుగా 12రకాల నిత్యవసర సరుకులతోపాటు బట్టలు పంపిణీ చేశారు. బియ్యం, కందిపప్పు, నూనె,సబ్బులు, కారం, పసుపు, ఉల్లిపాయలు, సరుపులు, పంచదార, టీ పొడి, బట్టలు, తదితర ఒక్క కుటుంబం నికి అవసరమైన సరుకులను కుటుంబాల వారీగా అందజేశారు. ఈ సందర్భంగా దైవజనులు దేవేంద్ర, నరేష్ మాట్లాడుతూ, "మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనుల కష్టాలను చూసి దేవుని ప్రేమతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టాం. ఎవరో తెలియకుండానే అవసరమైన వారికి సహాయం చేయడమే మా లక్ష్యం. ఇలాంటి సేవలు నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు. పాస్టర్ కే యోహాను మాట్లాడుతూ, "నిరుపేద గిరిజన కుటుంబాలకు చిన్న సహాయం అయినా వారి జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుంది. దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు. నిత్యవసర సరుకులు అందుకున్న గ్రామస్తులు వి.కొండబాబు మాట్లాడుతూ, "దేవుని ప్రేమతో మాకు అవసరమైన సరుకులు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఎవరో తెలియకుండానే మాపై చూపిన ఈ దయ మరువలేనిది. భగవంతుడు ఈ దాతలను చల్లగా చూడాలి" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం గిరిజన ప్రాంతాల్లో మానవతా సేవలకు మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వితంతు నూతన పింఛన్లను పంపిణీ చేసిన సర్పంచ్ శిరీష



మాకవరపాలెం, మార్చి 2 ( మనసులో మాట) : మాకవరపాలెం గ్రామపంచాయతీలో కొత్తగా మంజూరైన రెండు వితంతు పింఛన్లను సర్పంచ్ అల్లంపల్లి శిరీష లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఎన్ టీ ఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకం కింద రుత్తల సత్యవతి మరియు రుత్తల కొండమ్మ అనే ఇద్దరికీ నూతనంగా ఈ పింఛన్లు మంజూరైనట్టు సర్పంచ్ తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన సంక్షేమము ,అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని సర్పంచ్ తెలిపారు. రాష్ట్రములో ఉన్న ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యత తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గాప్రసాద్, సచివాల సిబ్బంది పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో సోమవారం ప్రజావాణి 6 ఫిర్యాదుల స్వీకరణ

**కొయ్యూరు మార్చి 2 (మనసులో మాట):** మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 6 ఫిర్యాదులు అందాయి. అందులో 2 ఫిర్యాదులు జనన తేదీ సర్టిఫికెట్ జారీకి సంబంధించినవి, 1 ఫిర్యాదు భూ సర్వే, భూ వివాదంపై, 2 ఫిర్యాదులు వెబ్ ల్యాండ్ ఆన్లైన్ సవరణలపై, 1 ఫిర్యాదు మరణ ధ్రువీకరణ పత్రం, భూ సర్వేకు సంబంధించినదిగా నమోదయ్యాయి. సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని నిర్ణయించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## గ్రామకంఠం అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు



మాకవరపాలెం, మార్చి 2, ( మనసులో మాట) : మాకవరపాలెం సర్వేనెంబర్ 173లో పంచాయితీకి చెందిన గ్రామకంఠం కు సంబంధించిన భూమి మీద కొందరు భూ ఆక్రమణదారులు కన్నేశారనే సమాచారం మేరకు గ్రామ కార్యదర్శి మరియు సర్పంచ్ శిరీష ఆధ్వర్యంలో సోమవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. సర్వేనెంబర్ 171 కవిశెట్టి చెరువుకు ఆనుకొని ఉన్న సర్వేనెంబర్173 భూమిలో ఎటువంటి ఆక్రమణలు జరగకుండా ముందస్తుగా హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేశామని సర్పంచ్ తెలిపారు. భవిష్యత్తులో ఈ స్థలములో రన్నింగ్ ట్రాక్, మరియు పార్కు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ అల్లంపల్లి శిరీష వెల్లడించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అంగన్వాడి తొమ్మిది డిమాండ్లు ఇప్పటికే పరిష్కారం
- అంగన్వాడి జీతాలు రెండుసార్లు పెంచిన ఘనత మాదే
- పార్లమెంట్ కమిటీ సెక్రటరీ పెదపాటి కళ్యాణి

**కశింకోట, మార్చి 2, మనసులో మాట..** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్వైజర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పార్లమెంటరీ కమిటీ సెక్రటరీ పెదపాటి కళ్యాణి స్పష్టం చేశారు. సోమవారం కళ్యాణి నివాసం లో నిర్వహించిన మీడియా సమావేశంలో కళ్యాణి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు రెండు సార్లు వేతనాలు పెంచిన ఘనత సాధించిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధానం అమలు చేసి, జీతాల ఆలస్యానికి శాశ్వత పరిష్కారం చూపామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 మంది అంగన్వాడీ సిబ్బందికి రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు అందజేసినట్లు వెల్లడించారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో హాజరు శాతం 70 నుండి 96 శాతానికి పెరగడం ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితమని చెప్పారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, =ూ ప్లాంట్లు, టీవీలు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు, ఆటవస్తువులు, బోధన సామగ్రి వంటి సదుపాయాలు కల్పించామని వివరించారు. వేసవిలో 15 రోజుల ప్రత్యేక సెలవులు ఇవ్వడం ద్వారా కార్యకర్తలకు ఉపశమనం కల్పించినట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ సౌకర్యం కలను నిజం చేస్తూ 2025 బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అలాగే 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ, మినీ కార్యకర్తలకు పదోన్నతులు కల్పించనున్నట్లు తెలిపారు. అదనంగా 5,000 మంది కొత్త సహాయకులను నియమించనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన 9 ప్రధాన డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా త్వరలో అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసినా, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అంగన్వాడీలకు అండగా నిలిచి, వారి గౌరవాన్ని పెంచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని ఆమె తెలిపారు.

## భీమసింగి సుగర్స్ కార్మికుల, ఉద్యోగుల కుటుంబాలను
# ఆదుకోండి భీశెట్టి బాబ్జి

**విజయనగరం(మనసులోమాట ): మార్చ్ :2:** జిల్లాలో సహకార రంగంలో అత్యంత కీలకమైన భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ని మూతవేసి కార్మికుల,ఉద్యోగుల కుటుంబాలను గత ప్రభుత్వం, రోడ్డున పడేసిందని కార్మికుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ని కోరారు సోమవారం ఉదయం జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కార్మికుల, ఉద్యోగుల తో కలిసి తమ నిరసన వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందచేసి అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కార్మికుల కి ఇవ్వవలసిన పిఎఫ్,గ్రాట్యుటీ నేటికీ చెల్లించకపోవడంతో చాలామంది కార్మికులు




ఆందోళన తో అప్పుల బాధతో చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు, 16,862 మంది రైతుల షేరుధనం తో 1976,77 లో 1250 కెపాసిటీతో ప్రారంభమైన ఈ సుగర్ ఫ్యాక్టరీ 2019 లో మూతపడిందని సుమారు 3 వందల కుటుంబాలకు 9 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్న చెల్లించలేదని, నేటికీ 7 సంవత్సరాలు పూర్తి అయినా కార్మికులను, ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు జిల్లాలోని మంత్రి, ఎమ్మెల్యేలకి రాష్ట్రంలో ని ఉన్నతాధికారుల దృష్టి కి సమస్య ను తీసుకు వెళ్లినప్పటికి ప్రయోజనం లేదని జిల్లా కలెక్టర్ గా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఫ్యాక్టరీ చైర్మన్ జాయింట్ సేదు మాధవన్ ని కోరామని భీశెట్టి తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు ఉంగరాల శ్రీను,రౌతు కనకరాజు ,పిన్నిటి కృష్ణ,చలుమూరి వెంకటరావు,సూర్యనారాయణ, వి.జగన్నాధం,భీశెట్టి అధిబాబు,సత్యనారాయణ, టి.లక్ష్మీ.. రామునాయుడు,దేముడు,దుర్గయ్య,పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత వారోత్సవాలలో వివిధ పోటీలు

**విజయనగరం (మనసులో మాట జిల్లా ప్రతినిది) మార్చి 02,.** మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లాలో మార్చ్ 8 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు




పెయింటింగ్, డ్రాయింగ్, వక్తృత్వ, వ్యాస రచన పోటీలను, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, మహిళలు, పిల్లల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలను మరియు ర్యాలీలను మార్చి 2న నిర్వహించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కుటుంబంలో ఒక మహిళ సాధికారత సాధిస్తే, ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, తద్వారా సమాజం ముందుకు సాగుతుందన్నారు. ప్రతీ మహిళకు సమాన హక్కులు, అవకాశాలు లభించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేందుకు మహిళలు అన్ని రంగాల్లో రాణించా లన్నారు. మహిళా సాధికారత, సమాన హక్కులు, లింగ వివక్షను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గుడ్ టచ్-బ్యాడ్ టచ్ మరియు మహిళలను రక్షించడంలో పోలీసులు మరియు సమాజం పాత్ర, మహిళల భద్రత కోసం మనుషుల మనస్తత్వాలను మార్చడం వంటి వాటిపై జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో పెయింటింగ్, డ్రాయింగ్, వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలో నిర్వహించే మహిళా దినోత్సవ ముగింపు వేడుకల్లో బహుమతులను ప్రధానం చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత విజయనగరం 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో మోటారు సైకిల్ మీద జయహో జనయిత్రి పేరిట మహిళా సాధికార ర్యాలీని ప్రారంభించారు.

# రోలుగుంటలో పాడి రైతులకు పశు విజ్ఞాన సదస్సు, లేగ దూడల పోటీలు

**రోలుగుంట మనసులో మాట మార్చి 2.** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట సంతబయల్లో పాడి రైతుల కోసం పశు విజ్ఞాన సదస్సు, లేగ దూడల మెగా ప్రదర్శన, పశు ఆరోగ్య శిబిరం మొదలైన కార్యక్రమాలు మంగళవారం (03.03. 2026) ఉ 9 శ జరగనున్నాయి. పాడి రైతుల సలహా సంఘం (రోలుగుంట), పశు సంవర్ధక (అనకాపల్లి జిల్లా),



పశుగణాభివృద్ధి సంస్థ (ఉమ్మడి విశాఖ జిల్లా), పశుగ్రాస ఉత్పత్తి సంఘం (కశింకోట), వ్యవసాయ మార్కెట్ కమిటీ (చోడవరం), విజయ విశాఖ సహకార డైరీమెడికల్ షాప్స్, అభ్యుదయ పాడిరైతులు, రోలుగుంట మండల పెద్దలు కలిసి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. లేగ దూడల మెగా ప్రదర్శనలో 10 రోజుల నుంచి 10 నెలల వయస్సు గల ఆడ పెయ్యలు (లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పుట్టినవి) ప్రదర్శించబడతాయి. జాతి అనుగుణ లక్షణాలు, వయసుకు తగిన బరువు, ఆరోగ్య సూచికల ఆధారంగా నిపుణులైన జడ్జీలు పెయ్యల పోటీలలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు, ప్రోత్సాహకాలు అందిస్తారు. ప్రాథమిక కిట్లు ఉచితంగా పంపిణీ చేస్తారు. పశు ఆరోగ్య శిబిరంలో ఉచిత గర్భకోశ పరీక్షలు, తక్షణ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు, బలవర్ధకాలు అందించబడతాయి. అనుభవజ్ఞులైన పశు వైద్యులచే ఉచిత వైద్యం లభిస్తుంది. వ్యాధిగ్రస్త ఆవులు, గేదెలు, గొర్రెలు, గొడ్డుమోతు పశువులను తీసుకురావాలని సూచించారు. పశు విజ్ఞాన సదస్సులో ఆధునిక యాజమాన్య పద్ధతులు, శాస్త్రీయ పశు పోషణపై వివరణలు, రైతులతో ఇష్టాగోష్టి, సందేహ నివృత్తి జరుగుతాయి. ప్రభుత్వ పథకాల ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేసి రాయితీలు, పథకాలపై అవగాహన కల్పిస్తారు. ఆధునిక, శాస్త్రీయ పశు పోషణపై జ్ఞానం, ఉచిత వైద్య సేవలు, ఉత్తమ రైతులకు బహుమతులు ద్వారా పశుపోషణను అభివృద్ధి చేసి కుటుంబ జీవనోపాధిని సాధించాలని నిర్వాహకులు రైతులందరినీ పాల్గొనమని విజ్ఞప్తి చేశారు.



# నర్సీపట్నం ఎస్ వి జి మొబైల్స్ సంక్రాంతి సంబరాల లక్కీడ్రా

**బహుమతులు గెలుచుకున్న పలువురు అదృష్టవంతులు..** నర్సీపట్నం రూరల్, మార్చి 2, ( మనసులో మాట) : పట్టణంలోని ఎస్ వి జి మొబైల్స్ జనవరి 12 నుండి ఫిబ్రవరి 28 వరకు నిర్వహించిన సంక్రాంతి సంబరాల లక్కీ డ్రా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, వార్డు నాయకుడు పెదిరెడ్ల చింటూ హాజరయ్యారు. లక్కీ డ్రా లో మొదటి బహుమతిగా ఏ సి ని పి వాసవి గెలుచుకోగా , ద్వితీయ బహుమతి వాషింగ్ మిషన్ రాజశేఖర్, తృతీయ బహుమతి ఎల్ఈడి టీవీ జె హరీష్ దక్కించుకున్నారు. మరొక 30 మందికి కన్సలేషన్ బహుమతులను యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధు మాట్లాడుతూ, ఎస్ వి జి మొబైల్స్ యాజమాన్యం పి శివకుమార్, సంతోషి కుమారి ఆధ్వర్యంలో ఇంత భారీ ఎత్తున లక్కీ డ్రా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్ వినియోగంలో మంచి, చెడు రెండు కోణాలు ఉంటాయని, ప్రపంచంలో ఉన్న జ్ఞానమంతా మన అరచేతిలోనే ఇమిడి ఉందని, యువత సక్రమమైన మార్గంలో మొబైల్ ఫోన్ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కస్టమర్లకు మరిన్ని ఆకర్షణీయమైన రీతిలో సౌకర్యాలు కల్పించేలా ఎస్ వి జి మొబైల్స్ యాజమాన్యం ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కాగా లక్కీ డ్రా సందర్భంగా వందలాదిమంది కస్టమర్లు సందడి చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వివో ఎక్స్ క్లూజివ్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి పథకం ద్వారా మర్ల గుమ్మి లైనింగ్ కాలువలో పూడికతీత పనులు



**చీడికాడ, మార్చి 2, (మనసులో మాట)..** జిరాంజి ఉపాధి హామీ పథకం ద్వారా మర్లగుమ్మి లైనింగ్ కాలువలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి దిబ్బపాలెం నుండి బయలు పూడి వరకు లైనింగ్ కాలవలో ఈ పనులు జరుగుతున్నాయి ఈ పనులు పూర్తయితే కోనాం రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగునీరు ఈ రెండు గ్రామాలకు అందుతుందని విఆర్ పి చిన్న తెలిపారు.

# జీడికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు ఇవ్వాలి
- చింతలపూడి సచివాలయం వద్ద గిరిజన రైతులు ఆందోళన




**దేవరాపల్లి, మార్చి 2, (మనసులో మాట) :** జీడి పంటకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన రైతులు ఆందోళన చేపట్టారు. మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కోనుగోలు చేయాలని, కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు ఇవ్వాలని, ఇతర దేశాల నుండి దిగుమతి అవుతున్న జీడి పిక్కలను తక్షణమే నిలుపుదల చేయాలని, ఈ ప్రాంత జీడి పిక్కలపై అసెంబ్లీలో చర్చించి మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తు సోమవారం చింతలపూడి సచివాలయం ఎదుట పెద్ద ఎత్తున గిరిజన రైతులు నిరసనకు దిగి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. విరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు బి. టి దొర పాల్గొని మాట్లాడారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి,పామ్ ఆయిల్ పంటలకు మద్దతు ధర ప్రకటి స్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయమన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర, మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు. జీడీ రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జీడికి మద్దతు ధర కోసం జిల్లా వ్యాప్తంగా అందోళనను చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఎం.ఎర్రునాయుడు, జె. ఈశ్వరావు, దాయిరి ఈశ్వరావు, గమ్మెల శ్రీను, చిన్నారావు, సావు రాము, పోయిరి రాము, ఇరట ఈశ్వరావు, పాంగి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యార్థినులకు విద్యాసామగ్రి పంపిణీ..



**డుంబ్రిగుడ, మార్చి 2, (మనసులో మాట):** మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని పదోతరగతి పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి సురేష్కుమార్ సుమారు 38 మంది విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు వీలుగా అట్టలు, పెన్నులు, స్కేల్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్, టీఎస్ఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి 9 సంవత్సరాలు కావస్తుందని, 11 మండలలో ఇలా విద్యార్థులకు పరీక్షల సమయంలో ప్రతి ఏటా తనవంతు సహాయం కల్పిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలోని యూట్యూబ్ ఛానల్ ద్వారా మారుముల గిరిజన ప్రజాలకు సేవలందిస్తున్న సీతతో కలిసి అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ దేవి పెద్దింటమ్మ తల్లి మహోత్సవాలు విజయవంతంగా..




**రోలుగుంట మనసులో మాట మార్చి 2..** అనకాపల్లి జిల్లా చోడవరం శాసన సభ్యులు కె.యస్.యన్.యస్. ఆధ్వర్యంలో 27-02-2026 03-03-2026 శ శ రోలుగుంట మండలంలోని కుసర్లపూడి గ్రామంలో కుసర్లపూడి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దేవి పెద్దింటమ్మ తల్లి ఉత్సవ మహోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ మడ్లు అప్పలనాయుడు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్లు కిల్లాడ విధంగా అప్పలసీతయ్య నాయుడు, గొల్లు రాంబాబు, గ్రామ టి.డి.పి. నాయకులు సబ్బవరపు పెట్టినాయుడు, గొల్లు రమణ, మండల వైస్ ఎం.పి.పి. కొల్లి సన్యాసినాయుడు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఆతిథ్యం అందించారు. ప్రతిరోజు ప్రధాన కార్యక్రమాలు కొనసాగుతాయి. 27-02-2026: మధ్యాహ్నం 12:00 గంటలకు సర్పంచ్ మడ్లు అప్పలనాయుడు ఆధ్వర్యంలో అన్న సమారాధన; రాత్రి 9:00 గంటలకు విశాఖపట్నం వారిచే "డ్యాన్స్ బేబీ డ్యాన్స్" హంగామా (విల్లూరి పట్టాభి ఆర్థిక సహాయంతో) 28-02-2026: మధ్యాహ్నం 12:00 గంటలకు కీశే సబ్బవరపు యల్లయ్య మనుమరాళ్ళు, మనవళ్ళు ఆర్థిక సహాయంతో అన్న సమారాధన; రాత్రి 9:00 గంటలకు గుంటూరు వారిచే "దొందు దొందే" నాటిక (దాతలు: పుత్రులు, సబ్బవరపు లక్ష్మీనారాయణ). 01-03-2026: మధ్యాహ్నం 12:00 గంటలకు కీశే కిల్లాడ జోగినాయుడు మనవడు రామకృష్ణ, పచ్చిగోళ్ళ భావనరాయణ (తాతాజీ) ఆర్థిక సహాయంతో అన్న సమారాధన. 02-03-2026: మధ్యాహ్నం 12:00 గంటలకు కొరుప్రోలు రాజుబాబు కుమారులు, కేతిరెడ్డి రామునాయుడు ఆర్థిక సహాయంతో అన్న సమారాధన; రాత్రి 9:00 గంటలకు అనకాపల్లి వారిచే "కంటే కూతుర్నే కనాలి" నాటిక (రచన & దర్శకత్వం దాడి జగన్నాధరావు; దాతలు: కీశే గొల్లు గంగునాయుడు కుటుంబ సభ్యులు). ప్రత్యేక కార్యక్రమాలు -03-03-2026 ఉదయం 9:00 గంటలకు వేద పండితులచే ఆలయంలో హోమం నిర్వహిస్తారు. సాయంత్రం 3:00 నుండి 5:00 గంటల వరకు గుర్రం పందాలు జరిగాయి (ప్రథమ బహుమతి 5. 20,000, ద్వి. 15,000, 5. 10,000). శ 7:00 ఆలయ ప్రాంగణంలో జెండా ఎదురు కట్టడంతో అనంతరం జాతర ఊరేగింపు ఏర్పాటు చేస్తారు. ఊరేగింపులో శక్తి వేషాలు, కేరళ డ్రమ్స్, దాండియా డ్యాన్స్తో పాటు అన్నవరం వారిచే భారీ మందుగుండు సామాగ్రి ప్రదర్శిస్తారు (దాతలు: కీశే కిల్లాడ జోగినాయుడు కుటుంబ సభ్యులు). ఈ రోజు బాణాసంచా తక్కువను కూడా అదే కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో నిర్వహించనున్నారు. అమ్మవారి ఆలయ పరిశుభ్రత, డెకరేషన్లు, సన్నాయి మేళం27-02-2026: అమ్మవారి ఆలయానికి పచ్చిపూల డెకరేషన్కు విజదుర్గ జ్యూయలరి పెదపాటి సర్వేశ్వరరావు & రమేష్, గాలి రాజుబాబు, కశిరెడ్డి రమణ, పోలుపర్తి శ్రీను, చిటికెల ప్రసాద్, కేతిరెడ్డి లోవనాయుడు, సబ్బవరపు రమేష్ దాతలుగా




వ్యవహరించారు. 03-03-2026: అమ్మవారి ఆలయ పచ్చిపూల డెకరేషన్కు గేదల మహాలక్ష్మి నాయుడు, గేదల వెంకటేష్ (డాక్టర్), కీశే సబ్బవరపు పెట్టినాయుడు కుమారులు శివన్నారాయణ, 502 దాతలుగా వ్యవహరిస్తున్నారు. 27-02-2026 నుండి 03-03-2026: ఉత్సవ కాలంలో అమ్మవారి ఆలయంలో నర్సీపట్నంకు చెందిన సన్నాయి మేళం అందరికీ ఆకట్టుకుంది. రాజా మైక్, లైటింగ్, భారీ విద్యుత్ సమాయత్తంఉత్సవ కాలంలో జంగాలపల్లి బాబులు ఆధ్వర్యంలో రాజా మైక్ & లైటింగ్, భారీ విద్యుత్ సెట్టింగులు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం, రామాలయం వెనుక, వై.యస్.ఆర్. సెంటర్, హైస్కూల్ గ్రౌండ్లో ప్రత్యేక విద్యుత్ సౌకర్యాలతో ప్రతి కార్యక్రమం వెలుగులో సాగనుంది.

మనసులో మాట — సంచలన తెలుగు దిన పత్రిక



## ఆశక్తి గల యువతకు 45 రోజులు పాటు
# ఉచిత డ్రైవింగ్ శిక్షణ
### - ఐటిడి ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా.

**పాడేరు రూరల్ మార్చి 2 మనసులో మాట ..** అల్లూరి జిల్లా జిల్లాలోని 11 మండలాలకు సంబంధించిన గిరిజన యువతీ యువకులకు 45 రోజులపాటు 120 మందికి డ్రైవింగ్ పై ఉచితంగా ఈనెల అనగా మార్చి 6 వ తేదీ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, శ్రీమతి తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే భాగంగా అరకువేలి డిగ్రీ కాలేజ్ హాస్టల్ లో 45 రోజులపాటు 120 మందికి ఉచిత భోజన వసతి తో పాటు డ్రైవింగ్ పై అనుభవజ్ఞులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు పదవ తరగతి పాసై వారు ఈ క్రింది 8019867264, 7287075464 నెంబర్ లకు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐటిడిఏ కార్యాలయానికి సమర్పించవచ్చని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

# జిల్లాలోని ప్రాధమిక రంగాలు

- ఆర్థిక పురోగతి సాధించే విధముగా లక్ష్య సాధనకై జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలి.
- నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు యంగ్ ప్రొఫెషనల్స్, జిల్లా మరియుమండల స్థాయి అగ్రికల్చర్ ప్రొడక్షన్ బృందాలు క్రియాశీలకంగా వ్యవహరించాలి.
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**పాడేరు మార్చి 02 మనసులోమాట ..** జిల్లాలోని ప్రాథమిక రంగాల ఆర్థిక పురోగతి, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనపై జిల్లా అధికార యంత్రాంగం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం పోలవరం జిల్లా కేంద్రంగా రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరం నుండి రెండు జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రాథమిక రంగాల ఆర్థిక పురోగతి లక్ష సాధనకై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక పనితీరు సాధనలో వెనుకబడిన శాఖలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

ప్రాథమిక రంగాలపై దృష్టి వ్యవసాయం, ఉద్యానవన, మత్స్య, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, పర్యాటకం, పి 4, మరియు అటవీ శాఖలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా గణాంక అధికారి, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారులు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ప్రతివారం నిర్దేశించుకున్నటువంటి లక్ష్యాలపై సమీక్షల నిర్వహించుకొని ఆయా రంగాలు పురోగతి సాధించడానికి కృషి చేయాలన్నారు.

ఉత్పాదకత పెంపు, సాగు విస్తీర్ణం పెంచడంతో పాటు, దిగుబడి పెంచేలా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని అధికారులకు సూచించారు.

సి వి ఏ పి మరియు డి వి ఏ పి టీమ్స్ ద్వారా జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి అగ్రికల్చర్ ప్రొడక్షన్ బృందాలు యంగ్ ప్రొఫెషనల్స్ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, గణాంకాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అప్డేట్ చేయని శాఖలు వెంటనే పూర్తి చేయాలని అన్నారు.

మత్స్య & పశుసంవర్ధక శాఖ మత్స్యకారులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ జిల్లా ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక రంగాల పాత్ర అత్యంత కీలకం. ప్రతి శాఖకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ, చింతూరు ఇంచార్జ్ పిఓ శుభం నోక్వాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ భూములు ఆక్రమించిన వారిపై
# సిబిఐ విచారణ జరిపించాలి..
### వైయస్సార్సీపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త భరత్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డేడ ప్రసాద్..




**అనకాపల్లి టౌన్ మార్చ్ 2 మనసులో మాట..** పట్టణంలో 100 కోట్ల విలువైన దేవాదాయ శాఖ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అన్యాక్రాంతం చేయడం చూస్తూ జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ ఏం చేస్తున్నారని వైసిపి అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్, వైసిపి పార్లమెంట్ నియోజవర్గ ఇన్చార్జ్ బొడ్డేడ ప్రసాద్ ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఈ భూమి విషయంలో ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైసీపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూరేలా కలెక్టర్ వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఆమె జారీ చేసిన ఉత్తర్వులు దేవాదాయ శాఖ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ నుంచి కిందిస్థాయి ఉద్యోగుల పాత్ర వరకు ప్రభుత్వం సిబిఐ చేత ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి సర్వేనెంబర్ 1539 /5 లో 2.49 సెంట్లు భూమి దూరి కామమ్మ అనే మహిళ అన్నదాన సత్రం కోసం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి 2005లో దత్తత ఇచ్చారని తెలిపారు. కాగా ఇందులో 1.39 ఎకరాల భూమి అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. మార్కెట్ యార్డ్ మధ్యలోనే రోడ్డును ఆనుకుని ఈ భూమి ఉందన్నారు. కాగా మిగిలిన 1. 11 సెంట్లు దేవాదాయ శాఖ భూమిపై అక్రమార్కుల కన్ను పడిందన్నారు. దీంతో కన్యకా పరమేశ్వరి దేవస్థానం హైకోర్టుని ఆశ్రయించిందని చెప్పారు. అలాగే ఎండోమెంట్ కోర్టులో కూడా వాజ్యం దాఖలు చేసిందని పేర్కొన్నారు. కాగా ఈ రెండు కోర్టుల్లోనూ ఈ భూమి కామమ్మ సత్రానికి చెందినదే అని తీర్పులు వెలువడినట్లు భరత్ తెలిపారు. కాగా దీనిపై 2017లో ఈ భూమి దేవాదాయ శాఖకు చెందినదిగా అప్పటి ఎండోమెంట్ అధికారులు నిర్ధారించి 22 (ఏ) కింద నిషేధిత భూముల జాబితాలో చేర్చాలని తెలిపారు. కాగా ఈ విలువైన భూమిని ఎలాగైనా కాజయాలని కుట్రలో భాగంగా 2022 సెప్టెంబర్ 6న కాంగ్రేగుల చినతల్లి పేరుతో ఈ భూమిని 22 (ఏ) నుంచి తొలగించాలని కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. దీనిపై అప్పటి కలెక్టర్ స్పందించలేదన్నారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ దస్త్రం మళ్ళీ తెరపైకి వచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటి కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి తన క్రింది స్థాయి అధికారులతో తనకు కావలసిన రీతిలో నివేదికలు తయారు చేయించుకున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ నుంచి క్రింది స్థాయి రెవెన్యూ ఉద్యోగి వరకు అందరి పాత్ర పై అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా ప్రస్తుత కలెక్టర్ ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నంలో 22 (ఏ) జాబితా నుంచి ఈ భూమికి మినహాయింపు ఇచ్చారని ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు ఆరోపించారు. దేవదాయ శాఖ భూమిపై జిల్లా కలెక్టర్ కు ఉత్తర్వులు ఇచ్చే అధికారం ఉందా అని ప్రశ్నించారు. అదే వాస్తవం అయితే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ఈ భూ వ్యవహారంపై నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. భూమి కౌలుదారులకు లబ్ధి చేకూర్చేలా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వటం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీనిపై ఎందుకు ప్రత్యేకంగా శ్రద్ధ కనబరుస్తున్నారో తెలియాల్సి ఉందన్నారు. అనకాపల్లి పట్టణంలో ప్రభుత్వ, దేవాదాయ శాఖ భూములను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందన్నారు. దేవాదాయ శాఖ ఆస్తులను రక్షించే క్రమంలో పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఐక్యం కావాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన ఆక్రమణ స్థలాన్ని వైసీపీ నాయకులమంతా పరిశీలిస్తామని తెలిపారు. దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ కలిగించే దిశగా దీనిపై ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. అనకాపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న దేవాదాయశాఖ భూములను ఆక్రమిస్తే సనాతన ధర్మమని చెప్పుకునే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం అన్యాయం అన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కోట్లాది రూపాయల విలువైన ఈ దేవాదాయ శాఖ భూమిని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాలతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు
# జీవితాలో వెలుగులు నింపాలి
### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ



**పాడేరు రూరల్ మర్చి 02 మనసులో మాట..** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్ లో పశువర్ధక శాఖ, డిఆర్డిఎ (వెలుగు ) శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు పలు అంశాలను సూచించారు. స్వయం ఉపాధి రుణాలతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు జివితాలో వెలుగులు నింపాలి జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని 11 మండలాలకు సంబంధించి డిఆర్డిఏ వెలుగు మరియు గిరిజన ఆర్థిక సహకార సంస్థ(ట్రైకర్) ద్వారా 984 యూనిట్లు ఉన్నవని, లబ్ధిదారులు ఇందుకు సంబంధించి త్వరగాతిన దరఖాస్తులను చేసుకో వచ్చు అన్నారు. యూనిట్ ఖరీదు 1 లక్ష, కాగా, 50 వేలు సబ్సిడీ గాను, 40 వేలు ఉన్నతి పథకం క్రిందా వడ్డీ లేని అప్పు, 10 వేలు లబ్ధిదారుని పెట్టుబడిగా ఉంటుందని వివరించారు. ఇందుకు సంబంధించిన యువతీ యువకులు తమ దరఖాస్తులను నేరుగా మండల వెలుగు అధికారులకు అందించాలని అన్నారు. లబ్దిదారులు వారికి ఎ వ్యాపార రంగంలో అయితే వారు అవగాహన కలిగిన ఉంటారో అలాంటి వారికీ అ వ్యాపారం పెటుకోనుటకు రుణం అందించాలి అన్నారు. యూనిట్ ఎంపిక కొరకు లబ్దిదారుడుకి పూర్తి స్వేచ ఇవ్వాలి అని తెలిపారు . ఈ పథకం పూర్తిగా శతశాతం అమలు కొరకు క్షేత్రస్థాయిలో అందరు పని చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. లబ్దిదారుల ఎంపిక మండల అభివృద్ధి అధికారి సమక్షంలో పారదర్శికంగా జరుగుతుందని అన్నారు. ఈ పథకం పూర్తిగా అమలుకోరకు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెలుగు కన్వినర్గా వ్యవహరించాలని అని అన్నారు. అలాగే పశువర్ధక శాఖ ద్వారా త్వరలో ప్రారంభం కానున గోకులం లో రైతు లకు మేలు రకపు పాడి పశువులు, గేదెలు, ఇవ్వాలి అన్ని త్వరితగతిన పశువులను కొనుగోలు చేయాలి ఆశాఖ అధికారులకు సూచించారు. ఈ పథకం ద్వారా కొయ్యూరు, పాడేరు మండల్లో పాడి రైతుల కుటుంబాలు అభివృద్ధి చెందేల మనం అంతగానో కృషి చేయాలని అన్నారు. అలాగే దేశివాలి కోళ్లను పెంపకం కొరకు జిల్లాకు 1466 యూనిట్లు పూర్తి సబ్సిడీతో మనకు [illegible] జరిగిందని, యూనిట్ విలువ రూ. 15 వేలు రూపాయలుగా ఈ పథకంలో ద్వారా లబ్ది పొందవచ్చని, లబ్ధి దారులకు అవగాహనతో పాటు, పూర్తి శిక్షణ ఇవ్వాలని అన్నారు. శాస్త్రీయ మరియు వ్యాపార సరళి లో మెలుకువలు నేర్పి పూర్తీ అవగాహన కలిపించాలి ఆమే జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి. జయరాజు కి మరియు హిపర్ ఇంటర్నేషనల్ సిబ్బంది తో కలిసి సంయుక్తంగా ఈ పథకం అమలు చేయాలి ఆమే సూచించారు.

ఈ సమావేశంలో ఐ టి డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి(పివిటిజి) వి. వెంకటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వేణుమాధవ్, డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి మురళి, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పి. కనకారావు ఐటీడీఏ ట్రైకర్ అసిస్టెంట్ ఎన్. సీతారామయ్య, 11 మండలాల మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు (వెలుగు) మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం ఉందా చచ్చిందా
## జూపూడి జూపూడి ప్రశ్న
### దళిత భూ నిర్వాసితుల శిబిరాన్ని సందర్శించిన వైయస్సార్సీపి అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్



రాంబిల్లి మార్చి 2 ( మనసులో మాట) నెలరోజుల నుండి నిద్రాహారాలు మని పోరాటం చేస్తున్న పేద దళిత కుటుంబాలు ఆందోళనను పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు కనిపించక పోవడంపై ప్రభుత్వం ఉందా? చచ్చిందా? అని వైయస్సార్సీపి అధికార ప్రతినిధి జూపూడి ప్రశ్నించారు.

ప్రభుత్వం 48 సంవత్సరాల క్రిందట ఇచ్చిన డి పట్టాలను భూములను పంచదార దళితుల నుండి చాతనైతే లాక్కోండి ఈ భూములపై మీకు మాకు ఛాలెంజ్ అని న్యాయబద్ధంగానే మిమ్మలను కోర్టుకు ఈడుస్తామని వైయస్సార్సీపి అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ రావు హెచ్చరించారు. ఆయన సోమవారం పంచదారల భూ నిర్వాసి తదళిత రైతుల శిబిరాన్ని సందర్శించి స్థానిక నాయకుల తో కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఇక్కడ దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని వినడానికి ప్రభుత్వం ఉందా చచ్చిందా అనిప్రశ్నించారు. స్థానిక ప్రజలకు మేలు చేస్తానని ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఎమ్మెల్యే ఎక్కడున్నారని నెల రోజులుగా ఈ కొండల్లో గుట్టలో తమ భూములు కోసం దళిత సోదరులందరూ నిద్రాహారాలు మాని ఎదురు చూస్తుంటే ఒక్కసారి కూడా కన్నెత్తి చూడని ఎమ్మెల్యే మనకెందుకని ప్రశ్నించారు. ఇటువంటి ప్రభుత్వం ఇటువంటి ఎమ్మెల్యే మనకు వద్దే వద్దని నిరసన నిర్వాసితులతో నినాదాలు పలికించారు. నోటీసులు ఇచ్చి ఆ భూములు మీవి కావని చెప్పన ఎమ్మార్వో రేపు ట్రాన్సఫర్ కావచ్చు లేకపోతే సస్పెండ్ కావచ్చు జరుగుతున్న అన్యాయంపై న్యాయపోరాటం చేస్తాం, ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తాం కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తాం అవసరమైతే ఎమ్మెల్యే ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. పేదలను బెదిరించి వారి భూముల్లోకి ప్రొక్లెన్లు తీసుకొచ్చి వారిపై ఎక్కించి చంపేద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు. మమ్మల్ని అందరినీ శవలు చేసి పరిపాలించాలనుకుంటున్నారా అని ఈ దళిత మహిళ రవణమ్మ ప్రశ్నికు మీ సమాధానం ఏమిటి? శవాలను పాలిస్తారా మనుషుల్ని పరిపాలిస్తారని అని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. ఇలాంటి ప్రభుత్వాలు వస్తాయని ఇటువంటి నాయకులు పేదలు భూములు కొట్టేస్తారనే ఉద్దేశంతోనే ఢీ పట్టా భూములపై జగన్మోహన్ రెడ్డి ఒక జీవో తీసుకువచ్చారని ఈ సందర్భంగా చెప్పారు.

మీ కుటుంబాలు పెరిగాయి ఇంకా ప్రభుత్వ భూములు ఉన్నాయి తీసుకోమని పండించుకోమని భరోసా ఇచ్చిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జూపూడి గుర్తు చేశారు అది నాయకుని యొక్క పేదల పట్ల హృదయాన్ని పరచడం అంటే అని కొనియాడారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకొస్తున్న ప్రభుత్వం నడుపుతున్న నాయకుడు అన్నీ కల్తీ అని తీవ్రంగా విమర్శించారు. పాలు కల్తీ నీళ్లు కల్తీ లడ్డు కల్తీ ప్రభుత్వం కూడా కల్తీయేనని విమర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పార్టీ నాయకు డు దేవుడు నాయుడు పోరాటానికి అండగా నిలిచినందుకు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సురేష్ అధ్యక్షత వహించగా జిల్లావైయస్సార్సీపి ఎస్సీ సెల్ నాయకురాలు సుజాత, శీయాద్రి శ్రీను, లవ రాజు, ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, జడ్పిటిసి నాగరాజు, నీరుకుండి వెంకట సూర్యనారాయణ దూళి వెంకట్ సిహెచ్ చిట్టిబాబు, రేబాక రాము, దళిత సంఘాల ప్రతినిధులు ఆ నాయకులు పాల్గొన్నారు



## గత ప్రభుత్వ మద్యం పాలసీ అవకతవకలపై
# లోతైనవిచారణ చేయాలి
### జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు
### జనత వారిది కార్యక్రమంలో ద్వారపరెడ్డి పరమేశ్వరరావు

అనకాపల్లి రూరల్, మార్చ్ రెండు (మనసులో మాట): జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ పాలసీ అమలు సమయంలో జరిగిన అవకతవకలపై లోతైన విచారణ చేయాలని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బిజెపి జనతా వారధి కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పరమేశ్వరరావు తెలిపారు. బిజెపి శ్రేణులతో కలిసి పరమేశ్వరరావు జాయింట్ కలెక్టర్ ను కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు కలెక్టరేట్ ఆవరణలో మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019-2024 కాలంలో లిక్కర్ పాలసీ విధానంలో అవకతలకు పాల్పడి, 3500 కోట్లు దారి మళ్లించాలని ఆరోపించారు. ఈ కుంభకోణంలో నియమ, నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కి మనీ లాంటిది పద్ధతిలో నడిపారని తీవ్రంగా విమర్శించారు. సుమారు 3500 కోట్లు భారీ కుంభకోణం జరిగిందని సిట్ నివేదికలో తేలిందన్నారు. సూత్రధారులు, పాత్రధారులుతప్పించుకున్నారని ఎక్కడైనా దశల భారీగా లోతైన విచారణ జరిపించి దోషులను శిక్షించాలన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత క్రేజీ వాల్ ఆధ్వర్యం లో ఢిల్లీలో మద్యం కుంభకోణం చేసి దేశం పరువు తీయగా, ఆంధ్రాలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో మద్యం కుంభకోణం చేసి రాష్ట్రం పరువు తీశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, గొర్లె రామానాయుడు, చిన్నారావు, పీలా మురళి, మహిళ మోర్చా ఓరుగంటి నాగమణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిధిలావస్థకు చేరిన గవరపాలెం మెయిన్ రోడ్ లోని
# బాలకృష్ణ బస్ స్టాఫ్
### వేరేచోట కి మార్పుచేసి బస్ స్టాఫ్ నిర్మించాలని బాలకృష్ణ ఫ్యాన్స్, కాలనీవాసులు జోనల్ కమిషనర్ చక్రవర్తి కి వినతి



**అనకాపల్లి, మార్చి 2 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం గవరపాలెం మెయిన్ రోడ్ లోగల బాలకృష్ణ బస్ స్టాఫ్ శిధిలావస్థ కు చేరడంతో వేరే చోటకి మార్పు చేసి బస్ స్టాఫ్ నిర్మించేందుకు అనుమతి ఇవ్వాలని అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి కి సోమవారం బాలకృష్ణ ఫ్యాన్స్, కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. గవరపాలెం మెయిన్ రోడ్ లో నిర్మించిన బస్ స్టాప్ చాలా కాలం అయినందున బలహీనపడి శిధిలావస్థకు చేరుకుంది. దీంతో జీవీఎంసీ ఇంజనీరింగ్ శాఖ ఆ బస్టాప్ లోకి ఎవరు వెళ్లకుండా కర్రలకు తాళ్లు కట్టి నోటీస్ అంటించడం జరిగింది. కాగా ఇటీవల బస్ స్టాప్ ను అనుకొని ఉన్న భవనాన్ని తొలగించి వెనుక ఉన్న కాలనీ కి జివిఎంసి నిధులతో సిమెంట్ రోడ్డు, కాలువలు నిర్మాణం చేపట్టడం జరిగింది. దీంతో బస్ స్టాఫ్ మరింత బలహీన పడడంతో కర్రలు సపోర్టుగా నిలిపారు. ఇటువంటి పరిస్థితి లలో ప్రయాణికులు పోరపాటున అదమర్చి లోపలికి వెళితే జరగకూడని ప్రమాదం ఏదైనా జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని పలువురు అంటున్నారు. ఏదేమైనా బస్ స్టాఫ్ ను వేరేచోట కీ మార్పు చేసి ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా నిర్మాణం చేపట్టాలని బాలకృష్ణ ఫ్యాన్స్, కాలనీవాసులు అంటున్నారు. ఇదిలావుంటే బస్ స్టాప్ అక్కడ ఉండటంవల్ల విపరీతమైన ట్రాఫిక్ జామ్ అవుతుందని, చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని జోనల్ కమిషనర్ చక్రవర్తి దృష్టికి వారు తీసుకెళ్లారు. వీటన్నిటి దృష్ట్యా వేరేచోట బాలకృష్ణ బస్ స్టాఫ్ నిర్మించి ఈ సమస్య పరిష్కరించాలని జోనల్ కమిషనర్ చక్రవర్తిని బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవాధ్యక్షులు పొలిమేర నాయుడు కోరారు. ఈ కార్యక్రమం లో బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మల్ల సంతోష్, మాజీ అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, కొణతాల బాల నాగేశ్వరరావు, మల్ల గణేష్, గొంప మహేష్, మొల్లి రమణ, పెతకంశెట్టి శ్రీనివాసరావు, కొణతాల త్రినాధ్, విల్లూరి అప్పలనాయుడు, తుమ్మపాల నాయుడు, కాలనీవాసులు కొణతాల ఆధి గణేష్, దాడి లింగేశ్వరరావు, కాంద్రేగుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గొర్లివానిపాలెంలో స్థల వివాదం
## ఇరువర్గాలపై బైండోవర్ కేసులు
### చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు సబ్బవరం తహశీల్దార్ చిన్నికృష్ణ, సీఐ రామచంద్రరావు హెచ్చరిక



**సబ్బవరం, మార్చి 2, మనసులో మాట:** మండలంలోని గొర్లివానిపాలెం గ్రామంలో నెలకొన్న ఇంటి స్థలం వివాదంపై శాంతిభద్రతల దృష్ట్యా ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సబ్బవరం తహశీల్దార్ బి. చిన్నికృష్ణ మరియు సీఐ రామచంద్రరావు వెల్లడించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ వివరాలను వెల్లడించారు. గొర్లివానిపాలెం గ్రామానికి చెందిన షేక్ సలీమా, షేక్ శ్రీనివాస్ మరియు అదే గ్రామానికి చెందిన ఎర్ర మధు కుమార్, గొర్లె కుమార్ మధ్య సర్వే నెంబర్ 342లో గల సుమారు ఐదున్నర సెంట్ల ఇళ్ల స్థలం విషయమై గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ మేరకు అందిన ఫిర్యాదుపై విచారణ చేపట్టేందుకు తహశీల్దార్ కార్యాలయానికి రావాలని నోటీసులు జారీ చేయగా, షేక్ సలీమా మరియు షేక్ శ్రీనివాసరావు సమన్లు తీసుకుని హాజరుకాకుండా ధిక్కరించారని తహశీల్దార్ తెలిపారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ రామచంద్రరావు స్పష్టం చేశారు. వివాదానికి సంబంధించిన భూమి మరియు ఇంటి డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు ఎవరూ దౌర్జన్యాలకు పాల్పడకూడదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని మీడియా ద్వారా హెచ్చరించారు. ఆధారాల పరిశీలన అనంతరం అసలైన బాధితులకు తగిన న్యాయం చేస్తామని అధికారులు తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# ఆమని.. పాడవే హాయిగా..

# హోలీ పండుగ...వేళ

ఎం.విజయభాస్కర్...
విజయనగరం(మనసులో మాట)

ప్రకృతి సిద్ధమైన సంప్రదాయ పండుగల్లో హోలీ ఒకటి. ఇది వసంత మాసానికి ఆరంభం కావటం వల్ల అప్పుడప్పుడే చివురించే చెట్ల మధ్య వాటిని కాస్త రుచిచూస్తూ కోయిల హుషారుగా పాటలందుకుంటుంది. ప్రకృతి పరవశంలో ఒక సంబరం. సంతోషం. ఉత్సవం. ఉత్సాహం. ఓ వేడుక. ఓ తీపి జ్ఞాపిక. పండుగ ఒక ఆటవిడుపు. హోలీ వసంతాగమనానికి పీఠిక కాబట్టి. అది ప్రకృతి కొత్త అందాలు నింపుకున్నదనటానికి సూచిక కాబట్టి. ఆమని వచ్చే వేళ రంగురంగులతో ముస్తాబవుతున్న రుతువుల్లో వసంతరుతువును నేను అని చెప్పుకున్నాడు గీతలో శ్రీకృష్ణపరమాత్ముడు. నిజంగానే ఆరురుతువుల్లో వసంతానికి సాటి మరోటి లేదు. ఒక ఉత్సవమే ఫాల్గుణోత్సవం. అదే వసంతోత్సవం. ఆ వసంతాగమనానికి ఒక్కో చోట ఒక్కోలా స్వాగతం పలుకుతూ సంబరపడిపోతుంది. కల్యాణ పూర్ణమ అన్నా, డోలా పున్నమి అన్నా, హుతశనీ పూర్ణిమ అన్నా, కాముని పున్నమి అన్నా, అనంతపూర్ణిమ అన్నా అదే! రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు, చాలా కాలం తపస్సు చేసి, తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని "పగలు లేదా రాత్రి సమయంలో, ఇంటి లోపల లేదా బయట, భూమిపైన లేదా ఆకాశంలో, మనుషుల వలన, జంతువుల వలన, అస్త్రములు, శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందాడు. దానితో అతడికి దురహంకారం పెరిగి, స్వర్గం , భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్ళని ఆరాధించడం మాని, తనను మాత్రమే పూజించాలని ఆజ్ఞాపించగా దానికి విరుద్ధంగా, హిరణ్యకశ్యపుడి పుత్రుడైన ప్రహ్లాదుడు, భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్యకశ్యపుడు పలు మార్లు బెదిరించినప్పటికి, ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుని ప్రార్థించేవాడు. ఇతడి నోటిలో విషం పోస్తే, అది అమృతంగా మారింది. ఏనుగులచే తొక్కించమని ఆదేశించినా అతనికి ఎటువంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించ గలిగాడు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరిగా, ప్రహ్లాదుడిని హిరణ్యకశ్యపుడి యొక్క సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు, ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకి ఎలాంటి హాని జరగదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హోలిక శాలువా ఎగిరి పోవడం వలన ఆమె దహనం అవుతుంది ఆ శాలువా ప్రహ్లాదుడిని కప్పడం వలన అతడికి ఎటువంటి హాని జరగదు. హోలిక మంటల్లో కాలిపోవటం వల్ల మనం హోలీను జరుపుకుంటున్నాము.

**రాధ , గోపికల హోలి.**

తరువాత భగవంతుడైన విష్ణువు నరసింహ అవతారంలో (సగం మనిషి , సగం సింహం) వచ్చి హిరణ్యకశ్యపుడిని సంధ్యా సమయంలో (పగలు లేదా రాత్రి కాని) అతని ఇంటి గడప మెట్లపై (లోపల లేదా ఇంటి బయట కాదు) తన యొక్క ఒడిలో కూర్చోబెట్టుకొని (ఆకాశంలో లేదా భూమి పైన కాదు) , తన యొక్క పంజాతో చీల్చి చెండాడినాడు (అస్త్రాలు లేదా శస్త్రాలచే కాకుండా). ఈ పండుగను భగవంతుడైన కృష్ణుడి పెరిగిన ప్రాంతాలైన మథుర , బృందావనంలలో 16 రోజులపాటు ఘనంగా జరుపుకొంటారు ప్రతి సంవత్సరం రంగపంచమి రోజున భగవంతుడైన కృష్ణుడికి రాధపై ఉన్న ప్రేమను కొనియాడతారు భగవంతుడైన కృష్ణుడు గోపికలతో తన చేష్టల ద్వారా ఈ పండుగ ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు. కృష్ణుడు తన తల్లితో అతని యొక్క నల్లని శరీర రంగు , రాధ యొక్క శరీర రంగు మధ్య వ్యత్యాసం గురించి ఫిర్యాదు చేశాడని నమ్ముతారు. కృష్ణుడి తల్లి రాధ యొక్క ముఖానికి రంగు పూయాలని నిర్ణయించుకుంది. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంతఋతువులో అంటే ప్రేమ వికసించే వసంతంలో జరుపుకుంటారు. హోలీ పుట్టుక వివరాల గురించి వేరొక కథ ఉంది. ఈ కథ ప్రేమ దేవుడైన కామదేవుడు గురించి తెలుపుతుంది. పార్వతి శివుణ్ణి పెళ్లి చేసుకోవడానికి సహాయంగా శివుని తపస్సును భంగ పరచడానికి అతనిపై పూల బాణం వదిలిన కామదేవుని శరీరాన్ని శివుడు నాశనం చేసాడు. తరువాత శివుడు, తన త్రినేత్రాన్ని తెరిచి, కామదేవుని శరీరాన్ని బూడిద చేశాడు. కామదేవుని యొక్క భార్య రతి కోరిక మేరకు శివుడు కామదేవుడిని మరలా బ్రతికిస్తాడు. కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్రేక పూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హోలీ రోజున భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకొంటారు. హోలీ విశ్వ వ్యాప్తంగా ప్రకాశించే పండుగ. ఈ పండుగ రోజున, తేజం యొక్క వివిధ తరంగాలు విశ్వవ్యాప్తంగా పయనిస్తాయి, అక్కడ వివిధ రంగులు ఉత్పత్తి అయ్యి వృద్ధి పొంది , వాతావరణంలో ధాతువు పూర్తి సంపూర్ణ ధర్మాన్ని కలిగి ఉంటాయి.

**పంజాబ్....**

పంజాబ్‌లో సిక్కులు కూడా ఈ పండుగను జరుపుకుంటారు. ఇక్కడ హోలీని హోలా మోహల్లా అంటారు. ఈ పండుగను భారీ ఎత్తున జరుపుకొంటారు. వాస్తవానికి, భారత దేశ మొత్తంలో ఆనంద్‌పూర్ సాహిబ్ లో జరిగే హోలీ ఉత్సవం చాలా పేరు గడించింది. విదేశాల నుండి కూడా ప్రజలు పంజాబ్‌కు వచ్చి వారి సంప్రదాయ పద్ధతిలో హోలీ పండుగను జరుపుకొంటారు.

**ఉత్తర్ ప్రదేశ్...**

హోలీ పండుగకు బర్సాన ప్రదేశం చాలా ప్రసిద్ధి. ఇక్కడ రాధా రాణి ఆలయంలో లాత్ మార్ హోలీ అనే క్రీడను ఆడతారు. లాత్ మార్ హోలీలో కొన్ని వేల మంది సాక్షిగా స్త్రీలు పురుషులను కర్రలతో కొడతారు, హోలీ పాటలను పాడుకుంటూ, పెద్దగా శ్రీ రాదే లేదా శ్రీ కృష్ణ అంటూ పాడతారు. పరిశుద్ధమైన బ్రజ్ భాషలో బ్రజ్ మండలం హోలీ పాటలను పాడతారు. బర్సానాలో హోలీ రోజున స్త్రీలు పురుషులను కర్రలతో వెంబడిస్తారు. పురుషులు రెచ్చగొట్టే పాటలు పాడుతూ స్త్రీలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. తరువాత స్త్రీలు కోపంతో వెళ్లి పురుషులను లాఠీలు అనే పొడవైన కర్రలను ఉపయోగించి కొడతారు పురుషులు వారితో ఉన్న డాలుతో కాపాడుకొంటారు. యు.పి సుల్తాన్పూర్‌లో హోలీ సరదాగా ఉంటుంది. అన్ని గ్రామాలు కలసి ఉత్సాహంగా జరుపుకొంటారు.

భగవంతుడైన కృష్ణుడి జన్మ స్థలం అయిన మథురలో, బృందావన్లో హోలీ రోజు ప్రత్యేకమైన పూజలు చేస్తారు, పండుగ చివరి 16 రోజులు, సంప్రదాయక పద్ధతులలో ఆచార వ్యవహారాలతో భగవంతుడైన కృష్ణుడిని పూజిస్తారు. మథుర, బృందావన్, బర్సానాలలో హోలీ జరుపుకొన్నట్లు బ్రజ్ ప్రాంతంలో, దాని సమీప ప్రాంతాలైన హత్రాస్, ఆలీగర్, ఆగ్రాలలో కూడా కొంచెం అదేవిధంగా జరుపుకొంటారు.

ఉత్తరప్రదేశ్‌కు ఉత్తర తూర్పు జిల్లా గోరఖ్‌పూర్‌లో, హోలీ రోజు ఉదయాన ప్రత్యేకమైన పూజలను నిర్వహిస్తారు. హోలీ రోజును సంతోషకరమైన, సంవత్సరంలో సౌభాగ్యవంతమైన దినంగా ప్రజలు భావిస్తారు. దీనినే హోలీ మిలన్ అని అంటారు. ఈ రోజు ప్రజలు ప్రతి ఇంటిని దర్శించి, హోలీ పాటలను పాడుతూ, రంగు పొడిని (అబీర్) పూస్తూ వారి కృతజ్ఞతా భావాన్ని చాటుకుంటారు. హోలీ హిందూ పంచాంగ నెల ఫాల్గునం చివరి రోజన వస్తుంది కాబట్టి దీన్ని సంవత్సర ముగింపుగా కూడా భావిస్తారు. ప్రజలు క్రొత్త సంవత్సర హిందూ పంచాంగం (పంచాంగ్) ప్రకారం హోలీ రోజు సాయంకాలమే రాబోవు సంవత్సరములో హోలీ కొరకు ప్రణాళికలను ప్రారంభిస్తారు. హోలీని పుష్కర్, రాజస్థాన్ లలో జరపుకుంటారు

**బీహార్....**

బీహార్‌లో కూడా ఉత్తర భారతదేశం జరుపుకున్నట్లు హోలీని అదే స్థాయిలో, మనోహరంగా జరుపుకొంటారు. ఇక్కడ కూడా, హోలిక పురాణం ప్రబలమైనది. ఫాల్గున పూర్ణిమ పర్వ దినానికి ముందు రోజు, ప్రజలు పెద్ద మంటలను వెలిగిస్తారు. వారు పేడ పదార్థాలను, ఆరాడ్, రెడి చెట్ల యొక్క కలప, హోలీక చెట్టు, పంటలను కోసిన తరువాత మిగిలిన పొట్టును, అవసరం లేని కలపను పెద్ద మంటలలో వేస్తారు. సంప్రదాయం ప్రకారం ఈ రోజు ప్రజలు వారి గృహాలను శుభ్రముగా ఉంచుకొంటారు.

ప్రజలందరు హోలీక సమయమప్పుడు మంటల దగ్గరికి వస్తారు. ప్రజలందరి సమక్షములో పురోహితుడు మంటను ఆరంభిస్తాడు. తరువాత ఇతడు ఇతరులకు రంగును పూసి ఒక సూచనా ప్రాయంగా శుభాకాంక్షలు తెలుపుతాడు. తరువాత రోజు ఈ పండుగను రంగులతో ఉల్లాసముగా జరుపుకుంటారు. ఈ పండుగను పిల్లలు, యువకులు చాలా ఆనందముగా జరుపుకొంటారు. ఈ పండుగను సాధారణంగా రంగులతో ఆడుకుంటారు, కొన్ని ప్రదేశాలలో ప్రజలు హోలీ పండుగను బురదతో కూడా ఆడుకొంటారు. హోలీ రోజున మంచి శృతితో జానపద పాటలను పాడతారు, ప్రజలు డోలక్ యొక్క శబ్దానికి నాట్యం చేస్తారు. పండుగ సందర్భముగా మైకాన్ని కలుగజేసే గంజాయినే కాక వైవిధ్యమైన పకోరాస్, తండైలను కూడా తీసుకొంటారు.

**బెంగాల్**

డోల్ పూర్ణిమ ఉదయం వేళలలో, విద్యార్థులు కుంకుమ పువ్వు రంగు దుస్తులను, పరిమళము వెదజల్లే పూల దండలను ధరిస్తారు. వారు పాటలు పాడతారు, సంగీత పరికరాల అయిన ఎక్‌తార, డుబ్రి, వీణా మొదలగువాటి శ్రుతికి తగ్గట్టు నృత్యం చేస్తారు. వీక్షించే వారు కూడా ఉల్లాసంగా ఊగుతారు, కొన్ని సంవత్సరాల వరకు గుర్తుండిపోతుంది. హోలీ పండగను 'డోల్ జాత్ర', 'డోల్ పూర్ణిమ' లేదా 'స్వింగ్ పండుగ' అని కూడా అంటారు. ఈ పండుగను సంప్రదాయ పద్ధతిలో జరుపుకుంటారు, పట్టణాల్లోని ముఖ్యమైన వీధులలో లేదా పల్లెల్లో కృష్ణుడి, రాధా ప్రతిమలను అలంకరించి పల్లకిలో ఊరేగిస్తారు. ఆడవాళ్లు ఊగుతూ నాట్యం చేస్తున్నప్పుడు భక్తులు వాళ్ళ చుట్టూ తిరుగుతూ భక్తి పాటలను పాడతారు. అప్పుడు పురుషులు రంగు నీటిని, రంగు పొడి అబీర్ జల్లుకొంటారు.

కుటుంబ పెద్దలు భగవంతుడైన కృష్ణుడిని, అగ్నిదేవుడిని ప్రార్థిస్తాడు., సాంప్రదాయకంగా కృష్ణుడి ప్రతిమలకు గులాల్ రంగు పూసి భోగ్‌ను అర్పిస్తారు. శాంతినికేతన్‌లో, హోలీ ఒక ప్రత్యకమైన సంగీత అభిరుచి కలిగి ఉంటుంది. సంప్రదాయమైన వంటకాలు మల్పోయే, కీర్ సందేష్, బాసంతి సందేష్ (సాఫ్రన్ యొక్క), సాఫ్రన్ పాలు, పాయసం మొదలైనవి.

**ఒడిషా**

ఒడిషా ప్రజలు కూడా హోలీని ఇదే విధంగా జరుపుకొంటారు కానీ కృష్ణ, రాధా విగ్రహాలకు బదులుగా పూరీలో ఉన్న జగన్నాధుడి విగ్రహాలను పూజిస్తారు.

**గుజరాత్**

భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రంలో రంగుల పండుగ హోలీని శోభాయమానంగా జరుపుకుంటారు. ఫాల్గుణ నెలలో పౌర్ణమి రోజున వచ్చే హోలీ ముఖ్యముగా హిందువుల పండుగ, వ్యవసాయములో రబీ పంటలకు ఇది ఒక సూచనా ప్రాయముగా ఉంటుంది.

పల్లెల యొక్క కూడళ్ళలో, కాలనీలలో, వీధులలో భోగీ మంటలను వేస్తారు. ప్రజలు భోగీ మంటల ముందు ప్రార్థనలు చేస్తారు, వారు అలా నృత్యం చేయటం, పాటలు పాడటం వల్ల చెడు మన దరి చేరదని సూచనప్రాయంగా విశ్వసిస్తారు. గుజరాత్‌కు చెందిన వారు అందరు హోలీ పండుగ రోజున అధిక ఉత్సాహముతో మంటల చుట్టూ నాట్యము చేస్తారు. దక్షిణ భారతదేశంలో, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఒక కుండలో మజ్జిగను వేసి వీధిలో వ్రేలాడదీస్తారు, యువకులు ఆ కుండను పగులగొట్టడానికి ప్రయత్నిస్తారు అదేసమయములో వారిని ఆపుటకు అమ్మాయిలు వారిపై నీళ్ళను విసురుతారు, ఎందుకంటే కృష్ణుడు, అతని స్నేహితులు వెన్న దొంగతనము చేస్తున్నప్పుడు వారిని 'గోపికలు' ఆపినట్లు ఆపుతారు. కృష్ణుడు వెన్న దొంగతనం చేయడానికి వస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండే వారిని ఎగతాళి చేస్తూ రంగులతో తడిసిన పురుషులు వీధులలో పెద్ద ఊరేగింపు నిర్వహిస్తారు. చివరికి ఏ యువకుడైతే ఆ కుండను పగులగొడతాడో అతడిని హోలీ రాజుగా కిరీటాన్నిస్తారు.

కొన్ని ప్రదేశములలో, హిందూవుల ఆచారం ప్రకారం అమ్మాయిలు చీరను తాడుగా చేసి బావలను కొడుతూ రంగులను పూస్తూ ఆటపట్టిస్తారు, ఆమె కొరకు బావ ఆ రోజు సాయంకాలం తీపి తినుబండారాలను తీసుకొని వస్తాడు.

**మహారాష్ట్ర**

మహారాష్ట్రలో, హోలీ ముఖ్యముగా హోలీక యొక్క మంటలతో అనుసంధానమై ఉంది. హోలీ పౌర్ణమిను షింగా వలె కూడా జరుపుకొంటారు. పండుగకు ఒక వారం ముందు, యువకులు చుట్టుప్రక్కల ప్రదేశాలలో ఉన్న కలపను తీసుకువచ్చి అందరి ఇంటికి వెళ్లి డబ్బును పోగు చేస్తారు. హోలీ రోజున, ఒక ప్రదేశములో మంటకు చెక్కను పెద్ద కుప్పగా పోగు చేస్తారు. సాయంత్రం మంటలను వెలగిస్తారు. ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరు తిను బండారాలను, భోజనం అర్పిస్తారు. పూరణ్ పోలి అనేది రుచికరమైన తినుబండారం, పిల్లలు "హోలీ రే హోలీ పురాణచి పోలి" అని పాడతారు. షింగా దౌర్భాగ్యాలన్నింటిని తొలగిస్తుందని ప్రజలు విశ్వసిస్తారు. ఉత్తర భారతదేశంలో వలె రెండవ రోజు జరుపుకోకుండా సంప్రదాయంగా రంగపంచమి రోజున ఉత్సాహంగా రంగులతో ఆడుకొంటారు.

మణిపూర్

భారత దేశానికి ఈశాన్య దిశలో ఉన్న మణిపూర్‌లో హోలీ పండుగను ఆరు రోజులు జరుపుకొంటారు. 18వ శతాబ్దంలో వైష్ణవులు ప్రారంభించినా, ఇది కొన్ని శతాబ్దాల నుండి యోసంగ్ పండుగతో విలీనమైపోయింది. సంప్రదాయంగా, యువకులు రాత్రి వేళల్లో ఫాల్గునమాసము పౌర్ణమి రోజున 'తాబల్ చోంగ్‌బా' జానపద నృత్యాలతో జానపద పాటలతో అద్భుతముగా డోలును వాయిస్తారు. ఎలాగైతేనేమి, వెన్నల రాత్రుల్లో ప్రజలు విందులలో పాల్గొంటారు, ప్రతిదీప్తి దీపం (ఫ్లోరిసెంట్ దీపాలు) ను ఉపయోగిస్తారు, భోగీ మంటలకు ఎండు గడ్డిని, రెమ్మలను ఉపయోగిస్తారు. బాలురు అమ్మాయిలకు తమతో 'గులాల' ఆట ఆడమని డబ్బు ఇస్తారు. కృష్ణుడి గుడిలో, భక్తులు దేవుడి పాటలను పాడతారు, సంప్రదాయక పద్ధతిలో తెలుపు, పసుపు తలపాగాలను ధరించి గులాల్ ఆడుతూ నృత్యం చేస్తారు. పండుగ చివరి రోజు, కృష్ణుడి గుడి ఆవరణలో ఇంఫాల్ దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఊరేగింపు చేస్తారు.

దక్షిణ భారతదేశం

కొచి ప్రాంతములోని మటన్‌చెర్రీలో, సామరస్యంతో జీవిస్తున్న 22 సంఘాల వారు ఉన్నారు. అంతేకాకుండా, దక్షిణ కొచి ప్రదేశమైన చెర్లై ప్రాంతములో కొంకణి భాష మాట్లాడే గౌడ్ సరావత్ బ్రాహ్మణులు (జిఎస్‌బి) కూడా హోలీ పండుగను ఘనంగా జరుపుకొంటారు. వారిని స్థానికంగా కొంకణి భాషలో ఉక్కులి అని లేదా మలయాళంలో మంజల్ కూలి అని పిలుస్తారు. ఇది ముఖ్యముగా కొంకణి గుడిలో జరగును దీనిని గోశ్రీపురం తిరుమల గుడి అని అంటారు. భగల్‌కోట్ లో కూడా హోలీని భారీ ఎత్తున జరుపుకొంటారు. పాఠశాలలు, కళాశాలలు హోలీ రోజున సెలవు ప్రకటిస్తాయి, బెంగుళూరులో 2009 సంవత్సరంలో కొన్ని బహుళదేశ కంపెనీలు అనగా టాటా కన్సల్‌టెన్సీ సర్వీసెస్, కాగ్నిజెంట్ టెక్నోలాజీ సొల్యూషన్స్ హోలీ సందర్భముగా సెలవు ప్రకటిస్తాయి. పిల్లలు, పెద్దలు అందరు కలసి హోలీ ఆడతారు.

కాశ్మీర్

కాశ్మీర్‌లో పౌరులు, భారత రక్షక దళ అధికారులు కూడా హోలీ సంబరాలను జరుపుకుంటారు. హోలీని ఎండ కాలమునకు ప్రారంభములో పంటలు కోయు సమయానికి సూచన, ఒకరిపై ఒకరు రంగు పొడిని, రంగు నీళ్ళను విసురుకుంటూ, పాటలు పాడుకుంటూ, నృత్యము చేస్తూ, అధిక ఉత్సాహముతో పండుగను జరపుకొంటారు.



### కలెక్టరేట్‌లో గూగుల్ మీట్ ద్వారా

# క్షేత్ర స్థాయి అధికారులతో విస్తృత సమీక్ష

- వాట్సప్ గవర్నెన్స్ 95523 00009 నంబర్ కు మరింత ప్రచారం కల్పించాలి
- వాట్సప్ సేవలు అందించే క్రమంలో కనీసం ప్రతి వారం మండలం పరిధిలో 10 సేవలు అందించాలి
- ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై, ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా అధికారులకు దిశానిర్దేశం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** కలెక్టరేట్ బొమ్మూరులోని దృశ్యమాధ్యమ సమావేశ మందిరం నుంచి సోమవారం సాయంత్రం జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో పాటు జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఇతర సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షలో అక్షరాంధ్ర, జనగణన 2027, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (గ్రేడ్ బీ అండ్ సీ), వాట్సప్ గవర్నెన్స్, పుష్కరాలు 2027కు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాత్రను వర్క్ చార్ట్ ద్వారా సిద్ధం చేయమని ఆదేశించారు. గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయమని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పర్యాటక రంగ అభివృద్ధి, హోమ్ స్టే గుర్తింపు, భూసంబంధిత కోర్టు కేసులు, పీజీఆర్ఎస్, ఈపీటీఎస్, డీసీబీ పన్నుల వసూళ్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అన్నా క్యాంటీన్ నిర్వహణ, ఫ్యామిలీ లైన్ సర్వే, ఆర్ఓఆర్ సర్వే, రేషన్ పంపిణీ, పారిశుద్ధ్యం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, పంచాయతీ ద్వారా అందించే పౌర సేవలు, గ్రామ సచివాలయ సేవలు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి ఆచరణలో చూపాలని అన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రతి ప్రభుత్వ సేవలో అవగాహన, చైతన్యం పెంచడం ముఖ్యమని ఉద్దేశిస్తూ, వాట్సప్ గవర్నెన్స్ 95523 00009 నెంబర్ ను మరింత ప్రచారం చేసి, ప్రజల్లో సమాచారం చేరేలా చర్యలు ప్రచారం చేపట్టాలన్నారు. అలాగే వాట్సప్ సేవలు అందించే క్రమంలో కనీసం ప్రతి వారం ప్రతి మండలంలో 10 సేవలు నిరంతరం అందించడానికి క్రమ శిక్షణ తీసుకోవాలని, ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాల పరంగా అవగాహన, చైతన్యాన్ని కలిగించే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వాహించాలని పిలుపు నిచ్చారు. తద్వారా ప్రజలు తమ హక్కులు, సేవల లబ్ధాలను తెలుసుకుని, ప్రభుత్వ యంత్రాంగంతో సులభంగా అనుసంధానమవ్వ లన్నారు. వాట్సప్ గవర్నెన్స్ పై సమాజంలో సానుకూల భాగస్వామ్య భావన ఏర్పడేలా చూడాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.

రీ-సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయమని, ప్రతి నియోజకవర్గానికి మూడు ముఖ్య సమస్యలను గుర్తించి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలు, ప్రాధాన్యతల మేరకు పనులు పూర్తి చేయాలన్నారు. జేసీ వై మేఘా స్వరూప్ రీ-సర్వే, పబ్లిక్ పర్సెప్షన్, భూ వివాదాల పరిష్కారం, భూసేకరణ కేసులు, కోర్టు ధిక్కార కేసులపై విస్తృత సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం పెంచి సమస్యలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి కేంద్రాల భూముల కేటాయింపు, పన్నుల (డీసీబీ) వసూళ్లు, పట్టణ సేవలపై క్షేత్ర స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల్లో పారదర్శకత, నాణ్యత పెంచాలని, సమస్యలు వచ్చిన వెంటనే స్పందించే విధంగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ తో రాజమండ్రి కాంగ్రెస్ నేతలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కాంగ్రెస్ నేతలు కలసి ఫొటో తీయించుకునే అమూల్య అవకాశం దక్కింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'సంఘటన శ్రీజన్ అభయాన్' అనే సంస్థాగత కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన జిల్లా, అర్బన్ జిల్లా అధ్యక్షులకు తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ లో 10 రోజుల శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. శిక్షణను పూర్తి చేసి పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డితో ఆత్మీయ కలయిక ఈ ఫొటో. చిత్రంలో రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ తదితరులు ఉన్నారు.



## మంత్రి కందుల దుర్గేష్ కృషితో పిట్టల వేమవరానికి

# సీసీ రోడ్డు మంజూరు

- యర్రాయిచెరువు - పిట్టల వేమవరం రహదారికి రూ. 1.30 కోట్లు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు జారీ
- నిడదవోలు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
- ఇచ్చిన హామీలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్న మంత్రి దుర్గేష్..హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

**నిడదవోలు (మనసులో మాట), మార్చి 2:** నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో మరో కీలక మౌలిక సదుపాయాల పనులకు మోక్షం లభించింది. నియోజకవర్గ పరిధిలోని యర్రాయి చెరువు నుండి పిట్టల వేమవరం వరకు నిర్మించ తలపెట్టిన 1.1 కి.మీ. పొడవైన సీసీ రోడ్డుకు కూటమి ప్రభుత్వం రూ. 1.30 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న జిల్లా ప్రధాన రహదారులు, రాష్ట్ర రహదారులను మెరుగుపరిచే క్రమంలో భాగంగా, ఆర్ అండ్ బీ శాఖ సోమవారం జీవో ఆర్టీ నెంబర్ 115ను విడుదల చేసింది. మంత్రి కందుల దుర్గేష్ పంపిన ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఈ నిధులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. "నిడదవోలు నియోజకవర్గంలోని రోడ్ల సమస్యలకు స్వస్తి పలకడమే మా లక్ష్యం. ఇప్పటికే మరిన్ని ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి, త్వరలోనే అవి కూడా ఆమోదం పొందుతాయి. నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం" అని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు కావడం పట్ల పిట్టల వేమవరం గ్రామస్థులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇది నిజంగా మంచి ప్రభుత్వం" అని వారు కొనియాడారు.

# 18 మందికి సహాయక ఉపకరణాల పంపిణీ

- దివ్యాంగుల సాధికారతకు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రాజెక్టు కింద..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** బొమ్మూరు కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం సుమారు రూ.68 వేల విలువ గల 10 వినికిడి యంత్రాలు, 8 కృత్రిమ అవయవాలను 18 మంది దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పంపిణీ చేశారు. ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రత్యేక పునరావాస ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ సహాయక పరికరాల పంపిణీ జరుగుతున్న దన్నారు. కృత్రిమ కాళ్లు, కాలిపర్లు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు తదితర సహాయక పరికరాలను సదరం ధృవపత్రం కలిగిన దివ్యాంగులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారిని స్వావలంబులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. పలువురు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు. చదువుకున్న దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించి, వికాస పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. జిల్లాలో సదరం ధృవపత్రం కలిగిన దివ్యాంగులు తమకు అవసరమైన కృత్రిమ ఉపకరణాలు లేదా పునరావాస సేవలు పొందుటకు రాజమహేంద్రవరం లాలా చెరువులోని హౌసింగ్ బోర్డు ఎంఐజీ 203లో ఉన్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సంప్రదించాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఏవై శ్రీనివాస్ సూచించారు. మరిన్ని వివరాలకు 9493421098 దూరవాణి సంఖ్యను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కేంద్రంలో దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు, వీల్‌చైర్లు, త్రిచక్ర వాహనాలు పంపిణీ చేయడంతో పాటు భౌతిక చికిత్స (ఫిజియోథెరపీ), మార్గదర్శక సలహాలు (కౌన్సెలింగ్), ప్రత్యేక విద్యా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై శ్రీనివాస్, ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ కార్యనిర్వాహక సంచాలకుడు ఎస్.పీ రెడ్డి, జూనియర్ సహాయకుడు ప్రకాష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలసిన కొవ్వూరు నూతన ఆర్డీఓ

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి కందుల దుర్గేష్ సూచన
- కొవ్వూరు డివిజన్, నిడదవోలు ప్రగతికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆదేశం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో ఇటీవల కొవ్వూరు నూతన ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం రాజా రమేశ్ ప్రేమ్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో గెయిల్ లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన ఆయన, కొవ్వూరు ఆర్డీవోగా ఉన్న రాణి సుస్మిత బదిలీ నేపథ్యంలో నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవోకు మంత్రి దుర్గేష్ పలు కీలక సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. కొవ్వూరు డివిజన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. నిడదవోలు ప్రాంతాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో రాజా రమేశ్ ప్రేమ్ కుమార్ .. మంత్రి దుర్గేష్ సూచనల మేరకు నియోజకవర్గం, డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

### మావుళ్ళమ్మ వెండి కిరీటానికి

# కంబాల రూ.10 లక్షలు విరాళం

- అమ్మవారి అలయంలో కమిటీ సభ్యులకు చెక్ లు అందజేత





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం గ్రామంలోని మావుళ్ళమ్మ వెండి కిరీటానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు రూ.10 లక్షలు భారీ విరాళాన్ని సోమవారం అందజేశారు. సీతానగరం గ్రామంలో మావుళ్ళమ్మ జాతర 12 సంవత్సరాలకు ఒక్కసారి జరుగుతుందని, ఈ ఏడాది జరిగే జాతర సందర్భంగా అమ్మ వారికి వెండి కిరీటం చేయించాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గత నెలలో కంబాల శ్రీనివాసరావుని కలిసి కోరారు. దీనిపై స్పందించిన ఆయన వెండి కిరీటానికి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. దీనిలో భాగంగా సోమవారం కంబాల శ్రీనివాసరావు సీతానగరం గ్రామాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. తొలుత సాయిబాబా, వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మావుళ్ళమ్మ ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి, ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూడున్నర కిలోల వెండి కిరీటానికి గాను రూ.2.5 లక్షలు చొప్పున నాలుగు చెక్కులు వెరసి పది లక్షలు రూపాయలు విరాళం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### 14 న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో

# జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీ లక్ష్మి, వివిధ ఇన్సూరెన్స్ సంస్థల ప్రతినిధులు, ఆయా సంస్థల న్యాయవాదులతో సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించి బాధితులకు తగిన పరిహారం అందించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చ జరిగింది. పెండింగ్‌లో ఉన్న వివిధ సంస్థల సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి, ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని సూచించారు. రాజీ పడదగిన ఇతర కేసులను గుర్తించి, వాటిని త్వరగా పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సీఎం సహాయ నిధి

## పేదల పాలిట గొప్ప వరం

### చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ప్రజారోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని, దీని ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారికి ఆర్థికంగా గొప్ప చేయూత లభిస్తుందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. సోమవారం గోరంట్ల తన కార్యాలయంలో నియోజకవర్గం లోని 24 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గోరంట్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో సీఎం సహాయ నిధి పేదలకు అందని ద్రాక్షలా ఉండేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నామన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవతో పాటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు కూడా ఈ సహాయ నిధి తోడ్పాటుగా నిలుస్తోందన్నారు. రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన 24 మంది లబ్ధిదారులకు రూ. 31 లక్షల 36 వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే గోరంట్ల పంపిణీ చేశారు. రూరల్ నియోజకవర్గంలోని కడియం, రాజమహేంద్రవరం రూరల్ మండలాలలో ఇప్పటి వరకు 354 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 71 లక్షల 57 వేల విలువగల ఎల్ఓసీలు, చెక్కుల రూపంలో అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఈ నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ సహాయం పేదలకు ఎంతగానో తోడ్పాటును అందిస్తోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, కడియం మండల జనసేన అధ్యక్షుడు ముద్రగడ జమ్మి, డైరెక్టర్ కర్రీ అప్పలస్వామి, సొసైటీ అధ్యక్షుడు అడ్డాల శ్రీను, దండమూడి తేజ, ఆళ్ల ఆనందరావు, శీలం గోవిందు, నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, తాడేపల్లి నాగరాజు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై జాయింట్ మీటింగ్ నిర్వహించాలి

**- ఎపి గ్రామపంచాయతీ యూనియన్ విజ్ఞప్తి**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** దీర్ఘకాలంగా అపరిష్కరితంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను చర్చించడం కోసం జిల్లా పంచాయతీ అధికారులతో, పంచాయతీ యూనియన్ నాయకులు (సీఐటీయూ), గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఒక జాయింట్ మీటింగ్ నిర్వహించాలని సోమవారం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ని పంచాయతీ యూనియన్ నాయకులు అజయ్ కుమార్, సిఐటియు రూరల్ కార్యదర్శి టి రాజాలు జె సి అపూర్వ భరత్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్మికుల సమస్య లను తక్షణం పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా జె సి సానుకూలంగా స్పందించారని, త్వరలో జాయింట్ మీటింగు వేస్తామని అపూర్వ భరత్ తెలియజేసారని అజయ్ కుమార్ తెలిపారు.

# రాష్ట్ర వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షుడిగా న్యాయవాది కొమ్మూరి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడిగా న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికయ్యారు. విజయవాడ లెనిన్ సెంటర్ సమావేశ మందిరంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షునిగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా భమిడి శివమూర్తి, ఉపాధ్యక్షుడిగా కొమ్మూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన భమిడి శివమూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మూరి శ్రీనివాసరావుకు అడబాల ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ అభినందనలు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికగా 3 అర్జీలు

**- రెవెన్యూ క్లినిక్‌లో 5 అర్జీల స్వీకరణ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్లలో ప్రజలు సమర్పించిన ఎనిమిది అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం సుజాత అధికారులు సూచించారు. సోమవారం ఉదయం ఆర్డీఓ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ క్లినిక్, పీజీఆర్‌ఎస్ కు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు స్వీకరించబడ్డాయన్నారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారిణి ఎం సుజాత ప్రజల నుండి అందిన అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు సూచిస్తూ, వీటిపై తక్షణ విచారణ చేసి, తగిన పరిష్కారాలను చేపట్టాలని ఆదేశించారు. పరిష్కారం లక్ష్యంగా అందిన అర్జీలను 100 శాతం పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సహాయ సంచాలకులు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# 16న చలో రాజమహేంద్రవరం

**- వేలాదిగా మున్సిపల్ కార్మికులు తరలి రండి**
**- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ సుబ్బారాయుడు పిలుపు**
**- మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయండి**
**- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ఈ నెల 16 న రాజమహేంద్రవరంలో నిర్వహించే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 6 వ రాష్ట్ర మహా సభలకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు తరలి రావాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బ రాయుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం కోటగుమ్మం, గో రక్షణ పేట ప్రాంతాల్లో మున్సిపల్ మస్తర్ వద్దకు వెళ్లి అక్కడ రాష్ట్ర మున్సిపల్ మహాసభల జయప్రదం చేయాలంటూ కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులు సమస్యల సుడి గుండంలోకి నెట్టివేయబడుతున్నారని అన్నారు. అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ రూల్స్ ను ఖాతరు చేసే స్థితిలో లేకుండా పోయిందని, ఇందుకు ప్రధాన కారణం కూటమి ప్రభుత్వమేనన్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు చంద్రబాబు ఇచ్చేస్తాడని నిన్నటి దాకా ఊరించిన లోకేష్ బాబు మాటలు ఈ అసెంబ్లీ సమావేశాల్లో తేలిపోయిందన్నారు. ఎన్నికల ముందు సకాలంలో పీఆర్సీ వేసి వేతనాలు పెంచుతామని చెప్పి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. ఒప్పందం సిబ్బంది ని రెగ్యులర్ చేస్తామన్న హామీ పెండింగ్ బకాయిలు రెగ్యులర్ ఉద్యోగులకు చెల్లిస్తామన్న హామీకు కట్టుబడి లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రభుత్వం వర్క్ అఫ్ కాంట్రాక్టు పేరితో చాప కింద నీరులా డైలివేజ్ కార్మికులను తీసుకు వస్తున్నారని వారికి కార్మిక హక్కులు అందవని అన్నారు. మున్సిపల్ కార్మికులకు భవిష్యత్తు పోరాటాలకు దిశ దశ చూపేందుకు మార్చి 16, 17, 18 తేదీలలో రాజమండ్రిలో జరిగే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 6 వ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దానాల దుర్గమ్మ, బంగారు గిరి, గుడుపు గిరి, కాకి శారద, పీ పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం రూరల్ టీడీపీ వినూత్న సేవా స్ఫూర్తి..

**-ఎమ్మెల్యే గోరంట్ల జన్మదినోత్సవం సందర్భంగా భారీ ఉచిత రక్త పరీక్షల శిబిరం**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ఈ నెల 15వ తేదీన రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో క్యాడర్ వెల్ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్వయంగా ప్రారంభించారు. పార్టీ శ్రేణుల ఆరోగ్య పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, యువ నాయకులు, ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, ఐటీడీపీ సభ్యులు, మహిళా కమిటీలు, అనుబంధ సంఘాల ప్రతినిధులకు పూర్తి స్థాయి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ మాట్లాడుతూ పార్టీ కేడర్ ఆరోగ్యం సంక్షేమంపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎప్పుడూ ఆలోచనలు చేస్తారని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని తెలిపారు. అందుకే ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని ముందస్తుగా ఆయనకు అత్యంత ఇష్టమైన ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే ఈ పరీక్షలు చేయించుకున్న వారికి రిపోర్టుల ఆధారంగా తమ జీఎస్ఆర్ హాస్పిటల్ లో మొదటి సారి ఉచితంగా ఓపీ ఉంటుందని, ఆ తర్వాత ప్రత్యేక రాయితీ ధరలో ఉంటుందని, అలానే సంవత్సరానికి ఒక్కసారి ఉచితంగా రక్త పరీక్షలు చేసి అందుకు అనుగుణంగా సలహా ఇవ్వడంతో పాటు తమ కమిటీ ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిని వ్యక్తి గతంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. అలానే ఈ కార్యక్రమం గోరంట్ల శాంతా రావు మెడికల్ సెంటర్ (జీఎస్ఆర్) హాస్పటల్ నందు ఐదు రోజులపాటు కొనసాగుతుందని, పార్టీ క్యాడర్ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కడియం మండల పరిషత్ అధ్యక్షుడు వెలుగుబంటి ప్రసాద్, రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మార్ని వాసుదేవ్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ పార్టీ శ్రేణుల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి వెల్ఫేర్ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే కీలకం





**కాజులూరు (మనసులో మాట) మార్చి 2..** విద్య అనేది ప్రతి మనిషి జీవితాన్ని మలిచే శక్తివంతమైన సాధనమని సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి విద్య అత్యంత అవసరమని ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయనీ ముఖ్యంగా ఒత్తిడి లేని విద్యా విధానం, ఉచిత భోజనం, పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను చూపిస్తున్నాయని కుయ్యేరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిడి ప్రసన్నకుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని కోలంక గ్రామంలో కుయ్యేరు జిల్లా పరిషత్ పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలను తెలియజేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు వద్దకు వెళ్లి పాఠశాల ప్రత్యేకతను తెలియజేసి తమ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని విద్యా వాతావరణం ఉంటుంది. విద్యార్థులపై అనవసరమైన పోటీ ఒత్తిడి లేకుండా, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధంగా బోధన జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేమతో, సహనంతో మార్గనిర్దేశనం చేస్తారనీ దీని వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందన్నారు. ఉచిత మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఆకర్షణనీ భారతదేశంలో విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న (పూర్వం మధ్యాహ్న భోజన పథకం) ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నారు. ఈ పథకం వల్ల పేద కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందనీ. పిల్లలు ఆకలితో కాకుండా ఆరోగ్యంగా చదువుపై దృష్టి పెట్టగలుగుతున్నారనీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందనీ విశాలమైన తరగతి గదులు, శుభ్రమైన తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, డిజిటల్ తరగతులు, గ్రంథాలయాలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు సమగ్ర శిక్ష వంటి పథకాల ద్వారా విద్యా రంగంలో సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారనీ. ఈ మార్పులు విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతున్నాయన్నారు. అదనంగా, ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యేతర కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తారనీ. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతోందనీ ఇది వారికి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాన అవకాశాలను కల్పిస్తున్నాయి. ఒత్తిడి లేని విద్యా విధానం, ఉచిత భోజనం, సమృద్ధిగా మౌలిక సదుపాయాలు వంటి అంశాలు విద్యార్థుల జీవితాలను మార్చే శక్తి కలిగి ఉన్నాయనీ అందువల్ల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే నిజమైన పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఉమాకాంత్ , కె వి వి ఎస్ యం నాగేశ్వర రావు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పీజీఆర్‌ఎస్ కు 31 ఫిర్యాదులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక “పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం” (పీజీఆర్ఎస్) కార్యక్రమం తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. నేటి పోలీసు “పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం” కార్యక్రమానికి 31 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.




# జాతీయస్థాయి కార్టూన్ పోటీల్లో రాము కార్టూన్ ఎంపిక



**అమలాపురం(మనసులో మాట) మార్చి 2:** ఉగాది పర్వదినం సందర్భంగా “హాస్యానందం“ మాసపత్రిక సౌజన్యం తో నార్త్ కోస్టల్ ఆంధ్రాకార్టూనిస్ట్స్ ఫోరమ్,విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కార్టూన్ పోటీల్లో అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన వ్యంగ్య చిత్రకారుడు మాడా రాము గీసిన కార్టూన్,ఎంపికైయింది. ఈ పోటీల్లో 144 మంది కార్టూన్లు పాల్గొనగా పదిమంది ఉత్తమ కార్టూన్లు నిలిచారని వీటిలో రాముగీచిన కార్టూన్ ఎంపికైనట్టు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీ లలో న్యాయనిర్ణేతలు పది ఉత్తమకార్టూన్లను, ఐదు జ్యూరీ అవార్డు కార్టూన్లను ఎంపిక చేసారని, మార్చి 22న విజయవాడలో బహుమతి ప్రధాన సభ నిర్వహిస్తున్నట్లు హాస్యానందం ఎన్ సిసిఎఫ్ పోటీ నిర్వాహకులనుండి కార్టూనిస్ట్ రాముకు సమాచారం అందుకున్నాడు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో

# కరప మండలంలో అభివృద్ధి..



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** కాకినాడ రూరర్ నియోజకవర్గం కరప మండలం పెనుగుదురు గ్రామంలో జగనన్న కాలనీలో జెడ్. బావరం సరిహద్దు లో కరప మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి ఆధ్వర్యంలో సి.సి. రోడ్ శంకుస్థాపన చేయడం గ్రాంటు 12 లక్షల 50 వేలు రూపాయలు కరప మండలం మొత్తం వర్కులు 94. 11 కోట్లు సాంక్షన్ చేయడం జరిగింది. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు, కరప మండలంలో అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు, వేయడం జరుగుతుంది. పెనుగుదురు మాజీ ఎక్స్ ఎం పి టి సి తుమ్మలపల్లి మాచర రావు, పెనుగుదురు జనసేన పార్టీ అధ్యక్షులు గంటా నాని బాబు, జెడ్.భావారం జనసేన పార్టీ అధ్యక్షులు గుణం ఉదయ శంకర్, జెడ్. భావారం టిడిపి అధ్యక్షులు పాలిక సూరిబాబు, పెనుగుదురు జనసేన వీర మహిళ గుబ్బల భవాని సత్తిబాబు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9న నన్నయలో ప్లేస్మెంట్ డ్రైవ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో హెటీరో డ్రగ్స్, ఎంఆర్ఎఫ్ టైర్స్ కంపెనీల ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్నట్టు విశ్వ విద్యాలయ ఉప కులపతి ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆమె తెలియజేస్తూ 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్కులు, పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ పాస్ ఆర్ ఫెయిల్ అయిన పురుష అభ్యర్థులకు, బీఏ, బీఎస్సీ, బీకాం డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుంచి 25 సంవత్సరాల పురుష అభ్యర్థులకు ఎంఆర్ఎఫ్ టైర్స్ హైదరాబాద్ సదాశివపేట నందు వివిధ పోస్టులకు విశ్వ విద్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 17,500 నుంచి 20,500 వరకు స్టైఫండ్ ఇస్తారని, కేటగిరీలు వారీగా ఇంక్రిమెంట్లు, అలవెన్సులు, వసతి సదుపాయం ఉంటాయన్నారు. అలాగే హెటిరో డ్రగ్స్ హైదరాబాద్ కంపెనీలో 2024, 2025 ,2026 లో పాసైన బీఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ , ఐటిఐ చదివిన పురుష అభ్యర్థులకు కెమిస్ట్, జూనియర్ టెక్నీషియన్, జూనియర్ ఆఫీసర్, ట్రైనీలుగా 2.3 నుంచి 2.8 లక్షలు వార్షిక జీతంతో పని చేయుటకు హైదరాబాదులో ఉద్యోగ అవకాశాల కొరకు ఇంటర్వ్యూ లు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9515481671 మరియు 9347 153 270 నెంబర్లను సంప్రదించగలరు.

## రాజోలు భవిత కేంద్రంలోని

# పిల్లలకు దుస్తుల పంపిణి




**రాజోలు మార్చి 2 మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో ఉన్న భవిత కేంద్రంలో ఉన్న 25 మంది దివ్యాంగ విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి నల్లి మనోహరం తన సొంత ఖర్చులతో దుస్తులను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే గాని మనసుకు కాదని సరైన తోడ్పాటు వారికి కలిగించినట్లయితే వారు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. అలాగే వారి పట్ల హేళన భావం లేకుండా వారిని అన్ని రంగాలలో ప్రోత్సాహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుడిమెల్లంక భాస్కరరావు, ఐఈఆర్టి లు సుబ్బలక్ష్మి, అనిత, యూనియన్ భాధ్యులు రాపాక రామకృష్ణ ప్రసాద్, ఉండవల్లి శ్రీనివాస్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేషనల్ వాలీబాల్ టీంకు ఎంపికైన తేజస్విని

**ముమ్మిడివరం (మనసులో మాట) మార్చ్ 2..** నేషనల్ యూత్ వాలీబాల్ 2026 టోర్నమెంట్ కు ఎన్నికైన జంగా తేజస్విని ముమ్మిడివరం రావ్ బహుద్దూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల బి. ఎస్. సి కంప్యూటర్స్ ప్రథమ సంవత్సరం చదువుచున్నది. ఈ విద్యార్థిని ఒరిస్సా లో ఆంధ్రప్రదేశ్ టీం తరుపున ఆడుతుంది.ఏ ఎస్ ఆర్ .వాలీబాల్ అసోసియేషన్ గొల్లవల్లి ప్లేయర్ ఈమెకు కోచ్ గా గొల్లకోటి ఫణి, టీ. సునీత, డి సరస్వతి,వి. విజ్జు, వ్యవహరించారు. నేషనల్ కు సెల్లెక్ట్ అయిన సందర్భంగా కళాశాల కరస్పాండంట్ గణేసుల బ్రహ్మానందం, ప్రిన్సిపల్ గంధం శ్రీ రామమూర్తి, డైరెక్టర్ జగతా సురేష్, గణేసుల సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

### వేట్లపాలెం పంట పొలాల్లో

## మానవ అవశేషాలు

### అధికారుల నిర్లక్ష్యం - రైతులు ఆగ్రహం





**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 2;** వేట్లపాలెంలో శనివారం భూకంపాన్ని తలపిస్తూ బాణాసంచా పరిశ్రమలలో పేలుళ్లు సంభవించగా సుమారు 22 మంది మృతి చెందారు. బాణాసంచా పరిశ్రమలో ప్రమాదం జరిగి సోమవారం నాటికి 48 గంటలు పూర్తయింది. కానీ పంట పొలాల్లో ఇంకా మానవ అవశేషాలు ఉండడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం పంట పొలాల్లో ఒక మహిళ మృతదేహానికి చెందిన తల, ఒక కాలు కనిపించడంతో రైతులు సర్వత్రా ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మహిళ కార్మికురాలికి సంబంధించిన తల ఒక కాలు పొలం గట్టుపై కనిపించడంతో మరోసారి అక్కడ దయనీయ పరిస్థితులు ఎదురయ్యాయి. చనిపోయిన వారిని గౌరవించే సాంప్రదాయం నెలకొని ఉండగా ఇలా మృత అవశేషాలను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వదిలేయటం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పొలం గట్లు పై కనిపించిన తలభాగం కాలు కు సంబంధించి ఆ మృతదేహ భాగాలు ఏ మహిళకు చెందినవి? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. పంట పొలాల్లో ఇంకా మాంసం మొదలు ఉన్నట్లు రైతులు వివరిస్తుండగా, పొలాల వెంబడి కుక్కలు నక్కలు కూడా మాంసం మొదల కోసం ఎగబడుతున్నట్లు రైతులు తెలిపారు. ఇప్పటికైనా ప్రమాదం జరిగిన పరిసర ప్రాంతాలను పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని వేట్లపాలెం గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు

## సీనియర్ పాత్రికేయుడు వారణాసి కన్నుమూత



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** సీనియర్ పాత్రికేయులు వారణాసి సూర్యనారాయణ , సోమవారం తుది శ్వాస విడిచారు. సుమారు 60 ,సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ 40, సంవత్సరాలు పైగా ఆల్ ఇండియా రేడియో, జర్నలిస్టుగా కొనసాగారు. కొంతకాలం హిందూ, ఆంధ్రపత్రిక వంటి పత్రికల్లో కూడా విలేకరిగా పనిచేసి జిల్లాలోని మంచి పేరు సంపాదించుకుని చివరి వరకు పాత్రికేయుడుగా కొనసాగారు.ఆయన మరణం పాత్రికేయ రంగానికి తీరనిలోటని ఆయనతో సన్నిహిత్యం ఉన్నవారు చాలామంది బాధ వెలిబుచ్చారు. అలాగే ఆయన మరణించడం తెలుసుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు పాత్రికేయులు పారిశ్రమకువేత్తలు , వారణాసి సూర్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బీమా కోసం రైతులు ఎదురుచూపులు



కాజులూరు ఫిబ్రవరి 21.. కాకినాడ జిల్లాలోని కాజులూరు మండలం పరిధిలో ఉన్న కోలంక గ్రామ రైతులు బీమా చెల్లింపుల విషయంలో తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. పంటలు నష్టపోయి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ బీమా సాయం అందకపోవడం వారిని ఆందోళనకు గురిచేస్తోంది.

**మేంథా పంట నష్టంపై ఎదురు చూపులు**

ఈ ప్రాంతంలో సాగుచేసిన వరి పంట మేంథా తుఫాన్ తో పంట దెబ్బతింది. అకాల వర్షాలు, నీటి నిల్వలు, వంటి అంశాల వల్ల దిగుబడి తీవ్రంగా తగ్గింది. రైతులు అప్పులు చేసి పంటలు వేసిన నేపథ్యంలో నష్టం మరింత భారంగా మారింది.

పంట నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర కమిటీ సభ్యులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, భీమా కంపెనీల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. నష్టాన్ని నమోదు చేసి నివేదికలు సిద్ధం చేసినప్పటికీ, ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో బీమా చెల్లింపులు జమ కాలేదని వారు వాపోతున్నారు.

**భీమా చెల్లింపులపై స్పష్టత లేమి**

రైతుల ప్రకారం, భీమా క్లెయిమ్ ప్రక్రియ ఎక్కడ నిలిచిపోయిందో తెలియడం లేదు. అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టమవుతోంది. భీమా కంపెనీలు నివేదికలు ఉన్నతాధికారులకు పంపించి వేసామని చెబుతుండగా, స్థానిక అధికారులు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు. ఈ పరిస్థితి రైతులను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది.

జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించగా క్రింది స్థాయి అధికారులకు చర్యలు తీసుకోమని ఆదేశించారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి అశోక్ ను వివరణ కోరగా తాము పూర్తి నివేదికను జిల్లా అధికారులకు నివేదించమన్నారు.

ఈ నేపథ్యంలో కోలంక రైతులు నందికోళ్ల సత్తిబాబు , నామ కుమార స్వామి , బొండా సత్యనారాయణ , బొండా సూర్య భాస్కరరావు బొండా సూర్యనారాయణ సుందరపల్లి అంజి , కంబాల వెంకటేశ్వరరావు మారెళ్ళ రాంబాబు కొడగాల వాడపల్లి జొన్నలగడ్డ నాగేశ్వరరావు సమిష్టిగా జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు సిద్ధమవుతున్నారు .న్యాయమైన పరిష్కారం కోసం ఫిర్యాదు చేయడానికి సమాయత్తమవుతున్నారు. బీమా సాయం తక్షణం అందించాలని, తమ నష్టాన్ని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం**

వ్యవసాయం ప్రధానాధారంగా జీవిస్తున్న గ్రామీణ రైతులకు ఇలాంటి పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పంట బీమా పథకం రైతులకు రక్షణ కవచంగా ఉండాలి గానీ, ఆలస్యాలతో మరింత భారంగా మారకూడదు. సంబంధిత అధికారులు, భీమా సంస్థలు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన బీమా చెల్లింపులు చేయాల్సిన అవసరం ఉంది.

రైతుల న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకుని, కోలంక రైతులకు తక్షణ ఉపశమనం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా మారింది.

## స్వచ్ఛతకు పాటుపడదాం - నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతా...

### కాకినాడ నగర కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** చెత్త నిర్వహణను పక్కాగా అమలు చేస్తే కాకినాడ నగరం పరిశుభ్రంగా ఉండటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం నగరంలోని 23, 24 డివిజన్లలోని రెల్లి కాలనీ, గాయత్రి నగర్, అన్నమఘాటి సెంటర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడిన కమిషనర్, ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా వేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ కాలువల శుభ్రపరిచే పనులు జరుగుతున్నాయా లేదా అని సంబంధిత అధికారులను ఆరా తీశారు. తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా అని ప్రజలను ప్రశ్నించి, నీటి నాణ్యత పరీక్షలు ఎలా నిర్వహిస్తారో వివరించారు. త్రాగునీటి ప్రాథమిక సాంద్రత పరీక్షలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ, "స్వచ్ఛత మన నుంచే ప్రారంభం కావాలి. ప్రతి ఇంట్లో ఉత్పత్తి అయ్యే తడి చెత్తను ఇంటి వద్దే కంపోస్టింగ్ చేయడం వల్ల చెత్త సమస్య తగ్గడమే కాకుండా మంచి ఎరువు కూడా లభిస్తుంది" అని సూచించారు. రోడ్లపై ఎవరూ చెత్త వేయకూడదని, కట్టెల పొయ్యిలు ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో కాకినాడకు మంచి స్థానం దక్కేలా ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం అన్నమఘాటి సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సత్యనారాయణ సందర్శించారు. అక్కడ అల్పాహారం తీసుకుంటున్న ప్రజలతో మాట్లాడి క్యాంటీన్ నిర్వహణపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రజలను సూచించారు. అన్న క్యాంటీన్ సేవలు నాణ్యంగా అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ కనకారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అడప సత్యనారాయణ, మేస్త్రి చిన్న, కూటమి నాయకులు పూర్ణ, పాలిక నాని సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాది దురహంకారాన్ని, యుద్దోన్మాదాన్ని, ఖండించండి

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు




**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 2..** ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కలిసి దాడి చేయడాన్ని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ ఇరాన్ ప్రజల పైన, ఆ దేశ సుప్రీం ఖమేని నివాస భవన్ పై దాడి చేసి హత్య చేయడం, పాఠశాలలపై బాంబులు వేసి, పిల్లల్ని సహితం చంపడం సామ్రాజ్యవాద దురహంకారానికి పరాకాష్టని అన్నారు. ఈ దాడులు ఇరాన్ దేశ సార్వభౌమ అధికారాన్ని, ఐక్యరాజ్యసమితి నిబంధన వళిని, అన్ని అంతర్జాతీయ ఒప్పందాలను దారుణంగా ఉల్లంఘించడమేనని విమర్శించారు. ఇటీవల వెనుజుల అధ్యక్షుడు మధురోను, ఆయన భార్యను సొంత నివాసం నుండే కిడ్నాప్ చేసి అమెరికాలో నిర్బంధించారని గుర్తు చేశారు. వెనుజుల ఆయిల్ వనరులపై ఆధిపత్యం తమదేనని ట్రంపు ప్రకటించడం ద్వారా తన అసలు స్వరూపం బయటపెట్టాడన్నారు. క్యూబా దేశం పై కూడా అమెరికా బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. గాజా పై దాడులు చేసి నరమేధం సృష్టించిన, ఇజ్రాయిల్ శాంతి ఒప్పందం కుదిరిందని ప్రకటించాక కూడా గాజా పై దాడులు ఆపలేదన్నారు. ఇరాన్ పై దాడి అసలు లక్ష్యం గల్ఫ్ లో ఉన్న సహజ వనరులు అన్నింటిని స్వాధీనం చేసుకోవడమేనని వెల్లడించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం చేసిన దురాగాతల ఫలితంగానే ఉగ్రవాద సంస్థలు పుట్టాయని నేడు వాటిని సాకుగా చూపి వివిధ దేశాలపై దాడులు చేస్తున్నారని అన్నారు. ఆయా దేశాల వనరులను కాపాడుకునేందుకు తమకు తోచిన రీతిలో పోరాడుతున్న ప్రభుత్వాలను అమెరికా బలవంతంగా లొంగ దీసుకుంటుందని పేర్కొన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడిని భారత ప్రభుత్వం ఖండించాలని ప్రధానమంత్రి మోడీని డిమాండ్ చేశారు. ప్రపంచ శాంతి కోసం భారత్ ప్రజలు ఈ దాడులను ఖండించాలని, సామ్రాజ్యవాద దురాహంకార, యుద్దోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు దాన్ శ్రీను, సోమరాజు, లక్ష్మి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాల హాస్టల్ ని కళాశాల విద్యా శాఖ స్వాధీనం చేసుకోవాలి

### - ఫలించిన ఎస్కేఆర్ మహిళా కళాశాల విద్యార్థుల పోరాటం - ఎస్ఎఫ్ఐ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ఎస్కేఆర్ మహిళా కళాశాల హాస్టల్ ను ఎండోమెంట్ నుంచి కళాశాలకు స్వాధీనం చేయలని కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం డీఆర్ఓ, డిగ్రీ ఆర్జేడీ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వై భాస్కర్ మాట్లాడుతూ 'శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళ కళాశాల' లోపల ఉన్నటువంటి స్టూడెంట్ మెనేజ్మెంట్ హాస్టల్ ని హితకారిణి సమాజం దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని, దీన్ని తక్షణమే కళాశాల విద్యా శాఖకు అప్పగించాలని విద్యార్థులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఎస్ కేఆర్ మహిళ కళాశాల జీఓ నెం.28 ద్వారా 2023 లో ప్రభుత్వ పరం అయ్యిందని అన్నారు. అయితే ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న కళాశాల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ని హితకారిణి సమాజం దౌర్జన్యంగా 2025 నవంబరు లో స్వాధీనం చేసుకుంది. దీంతో కళాశాల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ని కళాశాల విద్యా శాఖకు అప్పగించాలని విద్యార్థులు అధికారులకు వినతి పత్రాలు, ఆందోళన చేయటంతో ఈ పోరాటాల ఫలితంగా ఫిబ్రవరి 25 న కళాశాల విద్యా శాఖ మండలి కమిషనర్ భరత్ గుప్తా కళాశాల లోపల ఉన్నటువంటి హాస్టల్ ని డిగ్రీ ఆర్జేడీ స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసి ఐదు రోజులు అవుతున్నా సరే నేటికీ హాస్టల్ ను కళాశాల విద్యా శాఖ స్వాధీనం చేసుకోలేదు. కావున తక్షణమే స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో డీఆర్ఓ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. అనంతరం డిగ్రీ ఆర్.జేడీ ని కలసి ఉత్తర్వులు ప్రకారం హాస్టల్ ని స్వాధీనం చేసుకోవాలని కోరామన్నారు. ఆర్.జేడీ పీవీ కృష్ణాజి సమాధానం ఇస్తూ 10 రోజుల్లో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. తక్షణమే విద్య శాఖ ఇచ్చినా ఉత్తర్వులు ప్రకారం కళాశాల లోపల ఉన్నటువంటి హాస్టల్ ను విద్య శాఖ స్వాధీనం చేసుకోవాలని డిమాండు చేశారు. భవిష్యత్తులో కూడా కందుకూరి ఆశయాలకు తూట్లు పొడిచేలా ఎవరైనా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కే జ్యోతి, కార్తీక్, సౌమ్య, కనక, శివ బాలాజీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్ను సకాలంలో చెల్లించండి

### ఏం.పి.డి.ఓ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పన్ను వసూలు చేసిన పంచాయతీ సిబ్బంది

**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 2..** ఇంటి పన్నులు, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని జగ్గంపేట ఏం.పి డి.ఓ చంద్రశేఖర్ తెలియజేశారు.కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో ఇంటి పన్ను వసూలు చేసేందుకు అధికారులు గ్రామాలలో పర్యటించి డోర్ టు డోర్ తిరిగారు.దీంట్లో భాగంగా సోమవారం జగ్గంపేట మండలంలోని గుర్రంపాలెం,గొల్లలగుంట, కాండ్రేగుల,మామిడాడ,నరేంద్ర పట్నం,ఇర్రిపాక గ్రామాలలో బకాయిల వసూలు కోసం జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు ప్రత్యేక బృందాలతో ఇంటింటికి ప్రచారం చేపట్టి, ఇంటి పన్నులను వసూలు చేశారు.గ్రామ పంచాయతీల్లో పన్ను వసూళ్లు డిజిటల్ లేదా ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చునన్నారు. బిల్ కలెక్టర్లకు మొబైల్ యాప్‌లను ఉపయోగించి ఇంటి పన్ను బకాయిలను వసూలు చేశారు.కొంతమంది బకాయిలు ఉన్నటువంటి వారు చెల్లించేందుకు సమయం కోరినట్లు అధికారులు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో (పి అర్ ), డిప్యూటీ ఎంపీడీవో, (జి ఎస్ డబల్యూ ఎస్ ) స్పెషల్ డ్రైవ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ సమగ్ర మహోత్సవ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థుల ప్రతిభకు గోల్డ్ మెడల్స్



**కోటనందూరు(మనసులో మాట) మార్చి 2 ..** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ సమగ్ర మహోత్సవ్ 2026 లో కాకినాడ జిల్లా, తుని లోవ కొత్తూరు, పీఎం శ్రీ ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 3 గోల్డ్ మెడల్స్ 1 కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 27 తేదీ 2026న ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కు రాష్ట్రస్థాయిలో 29 వేల పాఠశాలలు నుండి భాగస్వామ్యం అవ్వగా 4వేల పాఠశాలలు ఎంపికైనట్లు తదుపరి జిల్లా స్థాయిలో 26 పాఠశాలలు ఎంపిక కాగా లోవ కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం 8వ తరగతి విద్యార్థులు పి అభిలాష్, ఎల్ జస్వంత్, వై శ్యామ్, కె అనిల్ జిల్లా లో ప్రథమ స్థానము లో నిలిసారని, వీరు రాష్ట్రస్థాయికి ఎంపికై 3 బంగారు పతకాలు 1 కన్సోలేషన్ బహుమతులు సాధించారని తెలియజేశారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, స్టేట్ ప్రాజెక్టు సీఈవో కే వెంకటేశ్వర్లు, ఏపీ విమానాయన అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య (ఐఏఎస్) లు పాల్గొన్నారు. ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై అతిధులకు చక్కగా వివరించడంతో సంతృప్తి చెంది గోల్డ్ మెడల్స్ ప్రధానం చేశారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో తుని, లోవ కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో గోల్డ్ మెడల్స్ సాధించినందుకు ఆ సంస్థ కార్యదర్శి బి ప్రసన్న వెంకటేష్ విద్యార్థులను, గైడ్ చేసిన ఉపాధ్యాయుడు మోకా వెంకటేశ్వరరావును, ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావును అభినందించారు. సహసర విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

## జనసేన పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం

### - సభ్యత్వ నమోదును సాధక్ లు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
### - కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పిలుపు



**కాకినాడ (మనసులో మాట ) మర్చి 2..** పార్టీ సభ్యత్వంతో నాయకులకు గుర్తింపు,గౌరవంతో పాటు భీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ మాత్రమేనని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాకినాడ క్యాంపు కార్యాలయంలో కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, 'సాధక్' లతో సమావేశమై నియోజకవర్గంలో పార్టీ సభ్యత నమోదుపై చర్చించారు. సమావేశానికి అధిక సంఖ్యలో హాజరైన సాధక్ లను ఉద్దేశించి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26 నుండి మొదలైన సభ్యత నమోదు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. కాకినాడ సిటీ పార్టీ కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంగా సభ్యత నమోదులో పాల్గొని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాధక్ లు ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతం వివరించి సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తలాటం సత్య, అడబాల సత్యనారాయణ, మచ్చ గంగాధర్, డా. రజిని, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కోనసీమ జిల్లాలో నియోజకవర్గాల అభివృద్ధి పై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**అమలాపురం(మనసులో మాట) మార్చి 2:** జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజక వర్గాలను వచ్చే 5 సంవత్సరాల్లో ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దీర్ఘకాలిక లక్ష్యాల ప్రణాళిక 15 రోజులలో ప్రాధాన్యత అంశాలతో క్రోడీకరించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ 15% వృద్ధిరేటు సాధన,,పి4 బంగారు కుటుం బాల దత్తత తనిఖీ కి పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ అప్లోడ్ అంశాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నిర్దేశిత ప్రాధాన్యత అంశాల వారీగా లక్ష్యాలను
సాధించడానికి తీసుకునే కార్యాచరణ చర్యలు ద్వారా జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ రాష్ట్రంలో జిల్లాను ముందంజ లో నిలపాలన్నారు. ప్రాధాన్యత అంశాలైన త్రాగునీరు రహదా రులు విద్య, ఆరోగ్యం, వ్యవసాయం,ఉపాధి గ్రామ,వార్డు స్థాయి డేటా సేకరణ లోటు పాట్ల విశ్లేషణ ప్రాధాన్యత,బడ్జెట్ అంచనా నిధుల వనరులు సమీకరణ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలన్నారు. నిర్దేశిత పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయో కొలిచే ప్రమాణాలైనా కి పెర్ఫార్మె న్స్ ఇండికేటర్స్ తాగునీరు శాతాలను, గ్రామాలకు పైపులైన్ కనెక్షన్ రహదా రులు వ్రా ర్తి చేసిన రోడ్ల కిలోమీటర్లు విద్య పాఠశాల హాజరు శాతం , ఆరోగ్యం ్రానజ లో వ్రా సందర్శనలు పింఛన్లు పంపిణీ శాతాలను ప్రతి నెల 5 వ తేదీన అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం ఆధారంగా దత్తత కార్యక్రమం జూ4 సమర్థవంతంగా అమలు చేస్తూ కిందిస్థాయి నుండి పేదరిక నిర్మూలనకు పట్టం కట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ పథకంలో మార్గద ర్శకులైన పది శాతం ధనికులు సమాజం లో కింది స్థాయి నుండి 20 శాతం బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని జీవన ప్రమాణాల బలోపేతానికి పాటుపడాల న్నారు ్రా4 దత్తత తనిఖీ చెక్‌లిస్ట్ ఆధారంగా సచివాల యం సిబ్బంది సమగ్ర తనిఖీ నిర్వహించి వేగవంతంగా అర్హులకు న్యాయం చేకూ ర్చాలన్నారు. జిల్లాలో స్థూల దేశీయోత్పత్తి జిడీపీ పెంపును లక్ష్యంగా చేసుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా సమగ్రంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 జిల్లా విజన్ ప్లాన్ యూని ట్లో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి, కి పెర్ఫార్మన్స్ ఇండికే టర్స్ పి 4 పథకం ప్రగతిలో నిర్దేశిత లక్ష్యాలను చేరు కోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విజన్ ప్లాన్ యూనిట్ను, 6 నియోజ కవర్గాల్లో ప్రత్యేక విజన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతినెల ఐదో తేదీ నాటికి కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఓ మురళీకృష్ణ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం ఘటనపై సత్వర చర్యలు

**- డి.ఎస్.పి.**



సామర్లకోట (మనసులో మాట) మార్చి 2; సామర్లకోట మండలం వేట్లపాలెం పంట పొలాల్లో సోమవారం సాయంత్రం ఒక మహిళకు చెందిన తల, కాలు లభించడంపై సత్వర చర్యలు చేపట్టినట్లు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు తెలిపారు. ఇప్పటివరకు బాణాసంచా ప్రమాదాల్లో మృతి చెందిన మృతులకు శవ పంచనామాలు పూర్తి చేసినట్లు డీఎస్పీ శ్రీహరి రాజు వివరించారు. సోమవారం లభించిన మహిళ తల, కాలును సక్కుమల్ల రాఘవ అనే మహిళదిగా గుర్తించినట్లు డిఎస్పి శ్రీహర్రాజు తెలిపారు. ఆయా శరీర భాగాలను వైద్య పరీక్షలకు తరలించినట్లు డిఎస్పి శ్రీహరి తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెంద వద్దని డిఎస్పి శ్రీహరిరాజు కోరారు.

## అర్జీదారుడు సంతృప్తి పడే విధంగా పరిష్కారం ఉండాలి - కలెక్టర్



**అమలాపురం(మనసులోమాట) మార్చి 2:** ప్రజలనుండి స్వీకరించిన అర్జీలు పరిష్కరించడంలో ఆర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ డ్వామా పిడి ఎస్ మధుసూదన్తో కలిసి అర్జీదా రుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో అర్జీలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాల న్నారు ప్రజల నుంచి స్వీకరిం చిన ప్రతీ ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన గడు వులోగా పరిష్కరించాల్సిందేనన్నారు. నిబంధనలను పాటిస్తూ ఆర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సమస్యకు సంబంధించిన శాఖ జిల్లా స్థాయి అధికారి ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు స్పష్టతతో కూడిన పరి ష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుం టుంద న్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలాపారదర్శకంగా పరిష్కారం ఉండాలని, గడు వు తీరిన అర్జీలు ఏ స్థాయిలోను పెండింగ్ ఉండరాదన్నారు. సం తృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నా రు. జిల్లాస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా ఆర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో మొత్తం 200 అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. ప్రజా సమస్యల పరి ష్కారం ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రతి ఫిర్యాదును వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్య అంటూ మన దగ్గరకు వచ్చిన వారికి సరైన పరిష్కారం చూపించ డమే ప్రధాన ధ్యేయంగా అధికారులు చర్యలు తీసు కోవాలని సూచించారు. సమయ పాలన, ప్రజాస్పందన, పారదర్శకత మీదే పరిపాలన ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి అధికారి చిన్న చిన్న ఫిర్యాదులకు కూడా సత్వరం స్పందించి అర్జీదారులకు పరిష్కారం చూపించగలిగితే అర్జీదా రుల్లో విశ్వాసం పెరుగు తుందన్నారు ప్రజా సమస్య లను సత్వరమే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం మీద మరింత నమ్మకం పెరుగు తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మీకోసం అర్జీల పరిష్కా రంలో సహేతుకత ముఖ్య మని జాయింట్ కలెక్టర్ నిశాంతి చెప్పారు. ముఖ్యం గా రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాల ని స్పష్టం చేశారు. గ్రీవెన్స్ హాలులో సోమవారం నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో కలిసి ప్రజల నుంచి ఆమె అర్జీ లను స్వీకరించారు. వచ్చి న భూ సమస్యల అర్జీలను ఆయా విభాగాల అధికారు లకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లీనిక్ ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికా రులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పరిష్కరించలేని సమ స్యను ఎందుకు పరిష్కరిం చలే కపోతున్నారో అర్జీదారులకు సవివరంగా తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐ టూల్స్ పై వర్క్ షాప్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 2..** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో ఐక్యూ ఏసీ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్, సైన్స్ విభాగాలు "ఏఐ టూల్స్ " పై ఒక రోజు వర్క్ షాప్ ఘనంగా నిర్వహించబడింది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మార్గదర్శకాల ప్రకారం మొదటి సంవత్సరం విద్యార్థులందరికీ ఏఐ ను ఒక నైపుణ్య కోర్సుగా ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఈ వర్క్ షాప్ మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం మరియు ఉపాధి అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా.డి. చెన్నారావు ప్రారంభించి, నేటి సమాజంలో కృత్రిమ మేధస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో ఏఐ వినియోగం రోజురోజుకు పెరుగుతున్నదని, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ వర్క్ షాప్ ముఖ్య వక్తగా రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ అప్లికేషన్స్ లెక్చరర్ ఎమ్.శివ కుమారి పాల్గొన్నారు. ఆమె కృత్రిమ మేధస్సు యొక్క మూలాధారాలు, దాని వినియోగాలు మరియు ప్రస్తుత కాలంలో ఉపయోగంలో ఉన్న వివిధ ఏ ఐ టూల్స్ గురించి సమగ్రంగా వివరిస్తూ జీవశాస్త్ర విద్యార్థులకు డేటా విశ్లేషణ, పరిశోధన మరియు జన్యు సమాచార అధ్యయనంలో, గణిత విద్యార్థులకు సంక్లిష్ట సమస్యల పరిష్కారంలో, రసాయన శాస్త్ర విద్యార్థులకు అణు నిర్మాణ విశ్లేషణలో, రాజనీతి శాస్త్ర విద్యార్థులకు డేటా ఆధారిత సమీక్షలు మరియు విధానాల విశ్లేషణలో, వాణిజ్య విద్యార్థులకు మార్కెట్ విశ్లేషణ, ఆర్థిక అంచనాలు మరియు అకౌంటింగ్ ఆటోమేషన్లో ఏఐ టూల్స్ విస్తృతంగా సహాయపడతాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్ష ప్రాక్టికల్ సెషన్ నిర్వహించి, వివిధ ఏ ఐ టూల్స్ ఉపయోగించే విధానాన్ని చూపించారు. ఈ కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ ఆధ్యాపకురాలు వి. దేవి ప్రసన్న సమన్వయ కర్తగా వ్యవహరించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెంపొందడంతో పాటు, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగిందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు కెమిస్ట్రీ ఆధ్యాపకుడు వి. మల్లికార్జున శర్మ, కామర్స్ ఆద్యాపకుడు డా.జి. సురేష్ మరియు కె. వెంకట రావు, జువాలజీ ఆద్యాపకుడు పి. శ్రీనివాస రావు, హిస్టరీ ఆధ్యాపకుడు ఆర్. శ్రీను, ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పీజీఆర్ఎస్ లో 313 అర్జీలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో మొత్తం 313 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ప్రతి అర్జీపై సమగ్రంగా పరిశీలించి నిర్దిష్ట గడువులో పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖాధికారులకు దిశానిర్దేశం చేయబడిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని , అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీలు స్వీకరించడం, వాటి పరిష్కార స్థాయి ప్రజలు ఆన్ లైన్ విధానాన్ని ఎక్కువగా వినియోగించుకోవడం పై ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. త్వరితగతిన ప్రజల సమస్యల పరిష్కార మార్గానికి ఇది సానుకూల పరిణామమని కలెక్టర్ తెలిపారు. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్) 143, పంచాయతీరాజ్- గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన 86 అర్జీలు, మానవ వనరులు (పాఠశాల విద్య) 14 , హోం శాఖ 12, ఎనర్జీ 7 , మున్సిపల్ పరిపాలన- పట్టణాభివృద్ధి 7, పరిశ్రమలు-వాణిజ్యం 7, రవాణా, రోడ్లు-భవనాలు 5, వ్యవసాయం -సహకార శాఖ 4, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ - మత్స్య శాఖ 3, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - పౌర సరఫరాలు 3, జల వనరులు 2, సామాజిక సంక్షేమం 2, వెనుకబడిన వర్గాల సంక్షేమం 2, ఆరోగ్యం, వైద్య - కుటుంబ సంక్షేమం 1, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు-వృద్ధుల సంక్షేమం 1, గృహ నిర్మాణ శాఖ 1, గిరిజన సంక్షేమం 1 చొప్పున అర్జీలు అందినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి ఇతర శాఖాధికారులతో కలసి ప్రజల నుండి పీజీఆర్ఎస్ అర్జీలు స్వీకరించారు. అదే విధంగా ఇంచార్జి ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కే భాస్కర్ రెడ్డి, ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, కే భాగ్యలక్ష్మి, జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీ నారాయణ, తహశీల్దార్లు తదితరులు రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన వినతులను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు.

## వేట్లపాలెం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్...



**మండపేట (మనసులో మాట ) మార్చ్ 2..** ఇటీవల కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామంలో బాణాసంచా ప్రమాదం లో మృతి చెందిన బాధితులను ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, పెద్దాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చనిపోయిన కుటుంబానికి రూ 20, లక్షలు మంజూరు చేసిందని కాగా రూ 50 లక్షలు నష్టపరిహారం ఐదు ఎకరాలు భూమి ఇల్లు అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటెలెక్చువల్ ఫారం కార్యదర్శి కొడమంచిలి హరీష్ కుమార్ ,వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువ నాయకులు తాతపూడి రాజేష్ శర్మ, నాయకులు బడుగు శ్రీనివాస్,చెట్ల సత్యనారాయణ, క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వెళ్లి పరామర్శించారు.




**జిల్లాలో మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అధికారులు**

## పట్టణ పారిశుద్ధ్యం మెరుగుదలకు కార్యాచరణ చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన కాకినాడ జిల్లా - కలెక్టర్ సన్మోహన్ సగిలి**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** జిల్లాలోని పట్టణాలు పారిశుధ్య పరిశుభ్రతతో తీర్చి దిద్దేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ముమ్మర స్థాయిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కోర్టు హాలులో మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్ ఇంజనీర్లులతో సమావేశం నిర్వహించి పట్టన పారిశుద్యం మెరుగుదల కార్యాచరణ పై ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించిన సందర్భంగా పట్టనాలు, వాటి ప్రవేశ రహదార్లులలో పారిశుధ్యాన్ని పెంపోందించాలని ఆదేశించారన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రం కాకినాడతో బాటు సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం పట్టనాల్లో అంతర్గత పారిశుధ్యం, వాటి ప్రవేశ రహదారులలో చెత్త తొలగింపు కార్యక్రమాల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టిలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కాకినాడ నగరంలోకి నాలుగు వైపుల నుండి ప్రవేశించే ప్రధాన మార్గాలను డ్రోన్ కెమేరాలతో చిత్రీకరించి ఎక్కడెక్కడ, ఏఏ పనులు చేపట్టాలో గుర్తించి, వాటి నిర్వహణకు అంచనాలను సిద్దం చేసి, సోమవారం సాయంత్రానికి అవసరమైన జేసిబిలు, టిప్పర్లు, స్వీపింగ్ మిషన్లు, ఇతర యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. తొలగించిన చెత్తను తరలించేందుకు స్థానికంగా డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పనుల నిర్వహణకు పూర్వ స్థితిని, పనులు పూర్తి చేసాక రూపుదిద్దుకున్న స్థితిని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించాలని సూచించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ తేజ్, కాకినాడ మున్సిపల్ కమీషనర్ ఎస్. సత్యన్నారాయణ, పిఠాపురం, సామర్లకోట,పెద్దాపురం మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

**కాకినాడ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ జారీచేసిన**

## 489 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్‌లు

**- జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి**



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 2..** కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి అక్రిడిటేషన్లు జారీ చేసిన 489 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సోమవారం మద్యాహ్నం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఇంచార్జి డిఐపిఆర్వో ఆర్విఎస్ రామచంద్రరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సి. బాబూరావు, పలువురు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అక్రిడటేషన్ జారీ అయిన జర్నలిస్ట్ లందరికీ సోమవారం నుండి డిఐపిఆర్ఓ కార్యాలయంలో కార్డుల పంపిణీ చేస్తున్నామని, మంగళవారం హోలీ పండుగ శెలవు అయినప్పటికి జర్నలిస్ట్ ల సౌకర్యం కోసం ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకూ కార్డుల పంపిణి జరుగుతుందని డిడి రామచంద్రరావు తెలిపారు. అక్రిడిటేషన్ జారీ అయిన జర్నలిస్ట్ లు స్వయంగా వచ్చి రిజిష్టర్లో సంతకం చేసి కార్డులు తీసుకోవాలసినదిగా ఆయన కోరారు.

## ఫుట్వేర్ యూనియన్ కార్మికుడికి ఆర్థిక సాయం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** సూపర్ బజార్ సెంటర్ బాట షో రూమ్ లో పనిచేస్తున్న అబ్దుల్ అమిత్ షేక్ కొద్దిరోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ జరగడం వల్ల తలకి పెద్దగా దెబ్బలు తగలడం వల్ల కాకినాడ ఫుట్వేర్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా 21 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. కాకినాడ 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పేర్ల జోగారావు చేతుల మీదుగా 21 వేల రూపాయలు అందజేశారు.యూనియన్ ప్రెసిడెంట్ చిలుకూరి మనోజ్ కుమార్ మెయిన్ రోడ్డు బాట మేనేజర్ ఎం శ్రీనివాసరావు సూపర్ బజార్ సెంటర్ బాట మేనేజర్ జె రాము యూనియన్ సభ్యులు కే రామకృష్ణ కే. రవిశంకర్ పాల్గొని అమౌంట్ ఇవ్వడం జరిగింది

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## లిక్కర్ స్కాం సూత్రధారులను శిక్షించాలి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జనతా భారతి కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు వార్డుల్లో పర్యటించినప్పుడు ప్రజలు వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో లిక్కర్ పాలసీలో జరిగిన భారీ అవకతవకల గురించి తమ బాధను వెల్లడి చేశారు. మద్యం విక్రయాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకుని నాణ్యతలేని కల్తీ మద్యాన్ని ప్రోత్సహించి వేలాది కుటుంబాలు యువత భవిష్యత్తు చీకటిమయం అయ్యే విధంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. దీనిపై పూర్తి వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రజల డబ్బుకు జవాబుదారీతనం ఉండాలని, అసలు సూత్రధారులను వెంటనే అరెస్టుచేసి పూర్తి విచారణ చేపట్టి తగిన శిక్ష పడే విధంగా చూడాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ గోదావరి వంతెన పై గల రోడ్డు కం రైల్వే బ్రిడ్జి పైనుండి క్యారేజీ గల ఆర్టీసీ బస్సులను అనుమతించేకపోవడం వల్ల ప్రయాణికులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనితో పాటు ప్రజల నుంచి స్వీకరించిన పలు కాలనీలలో పారిశుద్ధ్య సమస్య భూ తగాదాల వంటి సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జనతా భారతి కన్వీనర్ ఎమ్మెస్సార్ కే రాజు, కో కన్వీనర్ యానాపు యేసు, బండి సత్య ప్రసాద్, సూర్యకిరణ్, మీనాక్షి, జగన్నాధ రావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో సరస్వతీ, సాయిబాబా ఆలయాల అష్ట వార్షికోత్సవ వేడుకలు



**గండేపల్లి (మనసులో మాట )మార్చి 2..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో గల ఆధ్యాత్మిక వేదిక సరస్వతీ దేవి, షిరిడి సాయి బాబా ఆలయాల అష్టమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రో.ఛాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి, ప్రతీ రోజు సాయి బాబా వారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక హారతులు తదితర పూజలు నిర్వహించబడతాయి అమ్మవారికి సా.4-00 గం.కు విఘ్నేశ్వర పూజ,మండపారాధన, పంచాయతన హోమాలు, సాయి బాబా వారికి ఉ.4-30 గంటలకు కాకడ హారతి,5-30 లకు విష్వక్సేన పూజ, అభిషేకాలు,108 కళాశాల అవగాహనలు,అర్చన, 8-30 గం.కు పంచామృత అభిషేకం,10-00 గం.కు నీరాజనం మంత్రపుష్పం,ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ, సా. 6-00 గం.ల పుష్పాభిషేకం, నీరాజనం, మహదాశీర్వాదం, హారతులు, ఊయల సేవ, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయని, అమ్మవారికి ఉ.7-00 ల నుండి 12-00 ల వరకు అభిషేకాలు,చండీ హోమం, పూర్ణాహుతి జరుగును, అలాగే సరస్వతి దేవికి పంచాయతన హోమాలు ఉ.8-00గం.లకు అభిషేకాలు, సా.4-00గం.లకు హోమాలు, రాత్రి కుంకుమార్చన, పుష్పాలంకరణ సేవలు జరుగును. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వామివారి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని డా. సతీష్ రెడ్డి కోరారు.

# పీజీఆర్ఎస్ కు 576 అర్జీలు..

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని అధికారులు చేయాలి**

**- కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి - జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2** .. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, డీఎల్పీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 576 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. పునరావృతం అయ్యే అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు.

రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, ఏడి సర్వే శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 19 అర్జీలు అందాయని డీఆర్వో వెంకటరావు తెలిపారు.

ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మరణించినప్పుడు ప్రభుత్వాలాంఛనాలు జరగలేదు

**- జ్ఞాపకార్థం రోజున పోలీసులు నివాళులర్పించారు**




**అమలాపురం(మనసులో మాట) మార్చి 2 :** సాధారణంగా సరిహద్దుల్లో పనిచేసే జవాన్ మరణిస్తే ప్రభుత్వ లాంఛనాలతో అతని అంత్యక్రియలు నిర్వహించడం ఆనవాయితీ. కానీ కోనసీమలో ఒక జవాన్ చనిపోతే కనీసం అధికారులు ఎవరూ స్పందించకపోవడం ఆ కుటుంబం తీవ్ర కలతనొందింది. జమ్మూ కాశ్మీర్లో ఆపరేషన్ రక్షక్ ఆపరేషన్ సింధూర్ లో లాంటి కీలక ఆపరేషన్ లో ఆ సైనికుడు కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. నెల రోజులు సెలవు పై తన సొంత ఊరు వచ్చి ఆకస్మికంగా మృతి చెందిన ఆ సైనికుడుకి ఇటువంటి ప్రభుత్వ ఆచనాలు జరగకపోగా జ్ఞాపకార్థం రోజున పోలీసులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం విశేషం. వివరాలు ఇలా ఉన్నాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామానికి చెందిన బడుగు నాగబాబు దేశ సరిహద్దుల్లో 12 ఏళ్ల నుండి సేవలందిస్తున్నారు. ఇటీవల 30 రోజులు సెలవు పై సొంతూరు వచ్చారు. ఈనెల 26 గురువారం రోజున అకస్మాత్తుగా తనకు తీవ్ర కడుపు నొప్పి రావడంతో తన కుటుంబ సభ్యులు అమలాపురం లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేశారు. నాగబాబు చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. అయితే ప్రభుత్వ అధికారులు ఎవరూ నాగబాబు మృతి పట్ల స్పందించక పోవడంతో నాగబాబు కుటుంబ సభ్యులు తీవ్ర మనస్తాపం పొందారు. దీంతో గ్రామస్తులే నాగబాబుకి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి నాగబాబు కుటుంబాన్ని పరపరామర్శించారు. ఈ సందర్భంగా తన సోదరుడు నాగబాబుకి జరిగిన అవమానం పట్ల నాగబాబు సోదరుడు శేఖర్ ఎంపీ హరీష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సోమవారం జవాన్ నాగబాబు ఇంటి వద్ద జరిగిన జ్ఞాపకార్థం కార్యక్రమంలో ఎంపీ హరీష్ బాలయోగి నాగబాబు చిత్రపటానికి నివాళిలు అర్పించగా పోలీసులు నాగబాబు చిత్రపటానికి ప్రభుత్వ లాంఛనాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపి హరీష్ బాలయోగి మాట్లాడుతూ 2003లో జవాన్ గా డ్యూటీలో చేరిన నాగబాబుకు 12 ఏళ్ల పాటు దేశ సరిహద్దులో సుదీర్ఘ సేవలందించారన్నారు. అయితే ఆయనకు త్వరలో అవాల్దార్ ర్యాంకు కూడా రానున్నదని ఇంతలోనే నాగబాబు ఆకస్మిక మృతి తీవ్ర బాధాకరమన్నారు. నాగబాబు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. చనిపోయినప్పుడు దక్కని ప్రభుత్వ గౌరవం జ్ఞాపకార్థం రోజున దక్కిందని ఇది ఎంపీ హరీష్ బాలయోగి చొరవతోనే జరిగిందని నాగబాబు సోదరుడు శేఖర్ అన్నారు.

## జగ్గంపేట గ్రామపంచాయతీకి 10 లక్షల రూపాయల మహాప్రస్థానం వ్యాన్

**- అందించిన శ్రీ స్నేహ ఎంటర్ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్**

**- మహాప్రస్థానం వ్యాన్ ప్రారంభించి పంచాయతీ వారికి అందించిన జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ**





**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 2..** జగ్గంపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు , శ్రీ స్నేహ ఎంటర్ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్ ఆదిలక్ష్మి దంపతులు జగ్గంపేట గ్రామపంచాయతీకి సుమారు 10 లక్షల రూపాయలతో సమకూర్చిన మహాప్రస్థానం వ్యాన్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించి జగ్గంపేట గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పాలకుర్తి సురేష్ దంపతులు ఒక పుణ్యకార్యం చేపట్టారని పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదని చివరి మజిలీ మహా ప్రస్థానానికి తీసుకువెళ్లే ఒక రథాన్ని జగ్గంపేట గ్రామపంచాయతీ కీ అందజేయడం చాలా మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సురేష్ దంపతులను అభినందించారు. రాజమండ్రి గోదావరి తీరానికి తీసుకెళ్లడానికి బాగా ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం జగ్గంపేట మండల పరిషత్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛరథం ప్రారంభించారు. మండలంలోని గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ పనికిరాని వస్తువులను తీసుకుని పనికొచ్చే నిత్యవసర వస్తువులు అందజేసి గ్రామాల పరిశుభ్రతకు ఎంతగానో ఈ స్వచ్ఛ రథాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఎండిఓ చంద్రశేఖర్, ఆయిల్ స్వామి, నండ్ల చిరంజీవి, మానేపల్లి బంగార్రాజు, రాయి సాయి, కోడూరి సత్యనారాయణ, ఎస్ వి ప్రసాద్, నాగిరెడ్డి సాంబకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ శివ, మానేపల్లి సాయి, బోండా సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి**



**మండపేట మార్చ్ 2..** మండపేట నియోజకవర్గంలో వివిధ కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు సీట్లు కేటాయిస్తూ కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని మండపేట నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు తల్లితండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాజమహేంద్ర వరం లోని తూర్పు గోదావరి జిల్లా కలక్టరేట్ లో వినతి పత్రాలు అందజేశారు. ఉచిత ఫ్రీ సీట్లు ఇవ్వాలన్నారు. ఎల్ కే జీ నుండి ఎనిమిది తరగతి వరకు కార్పొరేట్ స్కూల్లో ప్రవేశాలు కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో స్కూల్ కు సంబంధించిన మొత్తం డేటా ఇంకా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోనే ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో విద్యార్థులకు వారి అడ్రస్ ప్రకారం ఒక కిలోమీటర్ రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న స్కూల్ లిస్టు సిస్టంలో చూపించడం లేదన్నారు. మండపేట నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో విలీనం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు కలపడంతో పాటు కోనసీమ జిల్లాలో ఉన్న మండపేట నియోజకవర్గం స్కూల్ లిస్టు డేటాను తూర్పుగోదావరి జిల్లాకు అటాచ్ చేయాలన్నారు. దీనిపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు



## తులసి రెడ్డిని కలసిన కాంగ్రెస్ శ్రేణులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** అమలాపురంలో జరుగుతున్న తెలుగు మహా సభలకు హాజరయ్యేందుకు వెళ్తున్న కడప మాజీ జడ్పీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి మార్గ మధ్యలో స్థానిక మంజీరా హోటల్ లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బోడా వెంకట్ సూచన మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజింగ్ ) పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తులసిరెడ్డి కి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, మాజీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్ జహ బేగ్, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు రఫీ ఉల్లాహ్ బేగ్, గన్నిన రామారాయుడు, ఇజ్జు సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొతా శారద తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం వద్దు.. శాంతి ముద్దు

**ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులపై సీపీఐ, సీపీఎం నిరసన**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు దురాక్రమణ పూరితమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్ అన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి చేయడాన్ని ఖండిస్తూ సీపీఐ, సీపీఎం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్యామల సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీ మధు, టీ అరుణ్ మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాల కోసమే కుంటి సాకులతో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా, ఏకపక్షంగా దాడులకు తెగబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని వివరించారు. యుద్ధాలను సృష్టిస్తూ ప్రపంచంలో అశాంతికి అమెరికా కారణమవుతోందన్నారు. లక్షలాది మంది ప్రాణాలను యుద్ధాల పేరుతో బలి తీసుకుంటోందని వివరించారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే పద్ధతుల్లో సామ్రాజ్యవాద దురాక్రమణలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో భాగంగా వెనిజులా అధ్యక్షుడు మధురోను, ఆయన భార్యను అమెరికా కిడ్నాప్ చేసిందన్నారు. ఇప్పుడు ఇరాన్‌పై దాడికి తెగబడిందని తెలిపారు. శాంతి కాముకుడినంటూ, యుద్ధాలను నివారించే వాడినంటూ నీతిమాలిన మాటలు మాట్లాడటం ట్రంప్‌నకు మాత్రమే చెల్లుతుందని విమర్శించారు. ప్రపంచ శాంతి కాముకులందరూ ఈ దాడులను ఖండించాలని కోరారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని, యుద్ధోన్మాదం నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు, జిల్లా కార్యవర్గం సభ్యుడు అల్లం వెంకటేశ్వరావు, సీపీఎం జిల్లా నాయకులు బీ పవన్, రాంబాబు, మూర్తి, టీ ప్రకాష్, సీపీఐ నాయకులు నల్ల రామారావు, రెడ్డి రమణ, బంగారు గిరి, గుడుపు గిరి, సీపీఎం నాయకులు పూర్ణిమ రాజు పాల్గొన్నారు.

## అన్నవరం క్షేత్రం సమీపంలో వెలసిన కాణిపాక వరసిద్ధి వినాయకునికి ధూప దీప నైవేద్యాలు అందించండి

**- పవనానంద స్వామీజీ వారిని కోరిన భక్తులు**



**కోటనందూరు (మనసులో మాట) మార్చి 2..** కాకినాడ జిల్లా అన్నవరం క్షేత్ర కమీపంలో వెలసిన శ్రీ శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక క్షేత్రాన్ని శ్రీ శ్రీ అన్నవరం వారాహి దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ పవనానంద స్వామీజీ దర్శించుకుని స్వామివారికి పాలు పసుపు కుంకుమ కొబ్బరి ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం భక్తులు స్వామీజీకి మా కాణిపాక వరసిద్ధి వినాయకుని ధూప దీప నైవేద్యాలు జరిగే విధంగా సహకరించాలని కోరగా మా వారాహి దీక్ష పీఠం తరపున చేయవలసిన కార్యక్రమాలు జరిపిస్తామని స్థానిక పరిస్థితులు పరిశీలించి ఆలయ ధర్మకర్తతో మాట్లాడుతానని భక్తులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు వారాహి పీఠం సభ్యులు పాల్గొన్నారు.

## వల్లూరి సత్యానందం ను పరామర్శించిన బి.ఎస్.పి జగ్గంపేట ఇంచార్జ్ జె.నాగేశ్వరరావు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 2..** మాతృవియోగంతో బాధపడుతున్న వల్లూరి సత్యనందంను బి.ఎస్పి జగ్గంపేట ఇంచార్జ్ జుతుక నాగేశ్వరరావు పరామర్శించడం జరిగింది.సోమవారం జగ్గంపేట మండలం జె కొత్తూరు గ్రామానికి చేరుకుని వల్లూరి సత్యానందం నివాసం వద్ద వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 53 అర్జీలు..

**పిఠాపురం, (మనసులో మాట ) మార్చి 2:** పిఠాపురం పట్టణంలోని పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. పాడా ఏపీడీ వసంత మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ.. సోమవారం జరిగిన ఈ వేదికలో వివిధ అంశాలకు సంబంధించి మొత్తం 53 అర్జీలు అందినట్లు తెలిపారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు బదిలీ చేసినట్లు వివరించారు.
అర్జీదారులు తమ ఫిర్యాదుల నమోదు మరియు ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోవడానికి నేరుగా 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని ఆమె సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

## త్రాగునీటి బోర్ వెల్స్ ఏర్పాటు చేసిన నాసా సంస్థ





**కోటనందూరు( మనసులో మాట) మార్చి 2..** కోటనందూరు మండలం బొద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేఏ మల్లవరం గ్రామం ఎస్సీ కాలనీలో నాసా సంస్థ ఆధ్వర్యంలో మంచినీటి చేతి పంపు లను ఉచితంగా ఏర్పాటు చేశారు. అమెరికాకు చెందిన వెల్స్ ఫర్ లైఫ్ డైరెక్టర్ మైకేల్ వైజర్ ఈ చేతి పంపు బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పిల్లలకు త్రాగునీటి సమస్య ఉందని సంస్థ ఆధ్వర్యంలో బోర్వెల్ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయురాలు, అలాగే మల్లవరం గ్రామస్తులు కూడా ఏర్పాటు చేయమని కోరగా రెండు ప్రదేశాల్లోని బోర్వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ డైరెక్టర్ పి రాజా కులపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు విశాలి, కోటనందూరు మండల డిపిఐఎస్ ప్రెసిడెంట్ కడితి చిన నూకరాజు, నాసా సిబ్బంది బి సువర్ణలత, పి వెంకటరత్నం, కాపారపు అమ్మాజీ, కాపారపు నాగేశ్వరరావు, మార్తి దేవుళ్ళు, అరుగుల నాని, సత్యనారాయణ, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో మెరిసిన ఏవీఎం విద్యార్థులు



**కోటనందూరు (మనసులో మాట)మార్చి 2..** జాతీయ స్థాయిలో జరిగే సైనిక్– 2026 ప్రవేశ పరీక్షలో ఏవియం కోచింగ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సెంటర్ నుండి 18 మంది పరీక్షకు హాజరు కాగా 12 మంది అర్హత సాధించారు.వీరిలో కేఈ చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన అడిగర్ల లక్ష్మీనారాయణ 300 మార్కులకు గాను 211 మార్కులు, నాతవరం గ్రామానికి చెందిన గవిరెడ్డి జనార్ధన్ నాయుడు 210 మార్కులు, ఎస్ఆర్ పేట గ్రామానికి చెందిన ఢిల్లేశ్వర సాయి ఎల్లయ్య 202 మార్కులు, చిన్న గొలుగొండపేట గ్రామానికి చెందిన గాడి లోకేశ్వర్ 201 మార్కుల తో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయస్థాయిలో పోటీపడి త్రివిధ దళాలలో సేవ చేయడానికి విద్యార్థులు ప్రయత్నించడం శుభ సూచకమని స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. మరియు తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏవియం కోచింగ్ సెంటర్ అధినేత అల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ ఈ సంస్థ నుండి ప్రతి సంవత్సరము జాతీయ స్థాయిలో సైనిక్ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించి దేశ సేవలో తమ వంతు ప్రయత్నంగా కృషి చేయడం చాలా సంతోషంగా ఉందని ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

### దెందులూరు సిసి రోడ్డు నిర్మించాలంటూ

# కలెక్టర్ కు ఎమ్మెల్యే వినతి

**ఏలూరు జిల్లా, దెందులూరు మార్చి, 2(మనసులో మాట)..** ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం ద్వారా 29 కోట్ల రూపాయలతో 110 సిసి, బిటి రోడ్ల నిర్మాణ పనులు మాంజూరు చేయవలసిందిగా కోరుతూ లేఖను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లో పలు రోడ్లు అద్వాన పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, వాటిని అత్యవసరంగా నిర్మించవలసి ఉందని కలెక్టర్ ని కోరారు. దెందులూరు మండలంలో 5.96 కోట్ల రూపాయలతో 27 సిసి రోడ్లు,




దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలంలో 3.09 కోట్ల రూపాయలతో 11 రోడ్లు, పెదపాడు మండలంలో 4.69 కోట్ల రూపాయలతో 14 రోడ్లు, పెదవేగి మండలంలో 15.27 కోట్ల రూపాయలతో 58 రోడ్లు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కలెక్టర్ ని కోరారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రతిపాదించిన పనులను పరిశీలించి నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ సుబ్బారావుని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు.

### రెవెన్యూ క్లినిక్ ద్వారా అర్జీలను నిర్దిష్ట గడువు లోగా

# సమగ్రంగా పరిష్కరించండి

**- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలను నిర్ధిష్ట గడువులోపున సమగ్రంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ రెవెన్యూ, సర్వే అధికారులను సూచించారు . సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఆయన రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్, రిసర్వే అర్జీల పరిష్కారం, మ్యూటేషన్లు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ఆర్ఓఆర్, 22ఏ కేసుల పరిష్కారం, ఐవిఆర్ఎస్ పాజిటీవ్ ప్రజాభిప్రాయ సాధన, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్, ఏపి సేవా, మీసేవా, వాటర్ బాడీల పరిరక్షణ, కోర్టు కేసుల పురోగతి తదితర అంశాలపై ఆయన ఆర్డిఓలు, తహాశిల్దారులు, సర్వేయర్ల తో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఆయా అంశాలపై తహాశిల్దారులు, ఆర్డిఓలు ప్రత్యేక దృష్టి సారించి నిర్థిష్ట గడువు తేదీ దాటిపోకుండా అన్నిటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలపై సమగ్ర పరిష్కారం సకాలంలో అందించడంతో బాటు, తిరస్కరించిన అర్జీలపై ఏకారణంచేత తిరస్కరించడం జరిగిందో అర్జీదారులకు సవివరంగా వివరించాలని సూచించారు. వివిధ రెవెన్యూ సేవలపై ప్రజల సంతృప్తి, హర్షం స్థాయిని మరింత పెంపొందించేందుకు రెవెన్యూ అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 7 మండలాల్లో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ పూర్తి కాగా, కరప, పిఠాపురం మండలాల్లో ఈ ప్రక్రియ మందకొడిగా ఉందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను మరింత ముమ్మరం చేయాలని కోరారు. డివిజన్, మండల వాచ్ డాగ్ కమిటీలు వాటర్ బాడీ స్ట్రక్టర్ల పై ఆక్రమణ తొలగించి, రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ టి.తిప్పేనాయక్, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, డిఎల్డిఓ వాసుదేవరావు, ఏడి సర్వే కె. శ్రీనివాస్, తహాశిల్దారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి (మనసులో మాట) మార్చి 2:** అంగన్వాడీలకు, చిన్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల కోసం ముఖ్యంగా చిరు ఉద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, నాడు జగన్మోహన్ రెడ్డి హయాంలో ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు అందని పరిస్థితిని మనం చూసాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు అందజేయడం జరుగుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు అంగన్వాడీలకు రెండు సార్లు వేతనాలు పెంచిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని, ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి హయాంలో 45 రోజులపాటు సమ్మె చేసిన నేపథ్యంలో ఆనాడు కూటమి పార్టీలు కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది.వాటిని అమలు చేసే దిశగా ఇప్పుడు ప్రయత్నాలు చేస్తూ ఉంది. ఆ హామీలలో ఒకటి రెండు మినహా అన్నీ పూర్తి చేయడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సంక్షోభం సృష్టించి వెళ్లిపోవడంతో, ఇప్పుడు ఒకటి రెండు హామీలు అమలు చేయడంలో కొంత ఆలస్యం జరిగింది తప్పించి అన్ని హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని తెలియజేస్తున్నాను. నేను కూడా శాసనసభలో ఇటీవల అంగన్వాడీల సమస్యలను ప్రస్తావించడం జరిగింది. ప్రధానంగా వేతనాల పెంపు, సంక్షేమ పథకాలు అందజేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం కూడా ఆ దిశగా కృషి చేస్తా ఉంది. ఇప్పటికే 58,204 మంది అంగన్వాడి సూపర్వైజర్లకు, వర్కర్లకు 75 కోట్ల రూపాయల వ్యయంతో 5+ స్మార్ట్ ఫోన్ లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అందజేయడం జరిగింది. ఈ స్మార్ట్ ఫోన్లు అంద చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు సత్వరమే పౌష్టికాహారం అందించే దిశగా ఈ ఆలోచన చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడి సెంటర్లలో



హాజరు శాతం కూడా గణనీయంగా పెరిగింది. ఏళ్ల తరబడి అంగన్వాడీలు గ్రాట్యూటీ కోసం వేచి చూస్తా ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రాట్యూటీ ని అమలు చేయడం జరిగింది. ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ వచ్చిన తొమ్మిది నెలల్లోనే 20 కోట్లు కేటాయించి అందరికీ గ్రాట్యూటీ అందించడం జరిగింది. మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేయడం గానీ, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వడం గానీ చేయడం జరిగింది. ఇప్పటివరకు అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత ప్రాతిపదికన బిల్డింగులు లేవు అక్కడ బిల్డింగులు నిర్మించే దిశగా ప్రయత్నాలు చేస్తా ఉంది. అంగన్వాడి సిబ్బంది అంతా ఒక విషయాన్ని గమనించాలి, ఈరోజు కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంది. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వంటి చిరు ఉద్యోగుల సంక్షేమం కోసం కూడా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్థిక సంక్షోభం కారణంగా కొంత జాప్యం జరిగింది తప్పించి ఇందులో ఎటువంటి సందేహము లేదు. ఆ విషయాన్నిమీరంతా అర్థం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేయవలసిందిగా కోరుచున్నారు.

### కార్పొరేట్ పాఠశాలలో

# పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి**

**మండపేట (మనసులో మాట )మార్చ్ 2..** మండపేట నియోజకవర్గంలో వివిధ కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు సీట్లు కేటాయిస్తూ కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని మండపేట నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు తల్లితండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాజమహేంద్రవరం లోని తూర్పు గోదావరి జిల్లా కలక్టరేట్ లో వినతి పత్రాలు అందజేశారు.ఉచిత ఫ్రీ సీట్లు ఇవ్వాలన్నారు. ఎల్ కే జీ నుండి ఎనిమిది తరగతి వరకు కార్పొరేట్ స్కూల్లో ప్రవేశాలు కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో స్కూల్ కు సంబంధించిన మొత్తం డేటా ఇంకా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోనే ఉందన్నారు.
రిజిస్ట్రేషన్ చేసే సమయంలో విద్యార్థులకు వారి



అడ్రస్ ప్రకారం ఒక కిలోమీటర్ రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న స్కూల్ లిస్టు సిస్టంలో చూపించడం లేదన్నారు. మండపేట నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో విలీనం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు కలపడంతో పాటు కోనసీమ జిల్లాలో ఉన్న మండపేట నియోజకవర్గం స్కూల్ లిస్టు డేటాను తూర్పుగోదావరి జిల్లాకు అటాచ్ చేయాలన్నారు. దీనిపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు.



### గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే

# సుబ్బరాజు భూమి పూజ

**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 02:** మండల పరిధిలోని చొల్లంగి పేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులకు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ సహకారంతో సుమారు రూ. కోటి 16 లక్షల వ్యయంతో సిసి రహదారి, అదనపు గదుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. అంతకుముందు జీ.వేమవరం క్షత్రియ పరిషత్ భవనంలో ఏర్పాటుచేసిన తాగునీటి మినరల్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, గ్రామ సర్పంచులు కందెల్ల గంగబాబు, పుణ్యమంతుల సూరిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, కూటమి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, అత్తిలి బాబురావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎంజీఎస్ నారాయణ, నడింపల్లి వినోద్, గండి అప్పారావు, కనకాల చినబాబు, పుణ్యమంతుల సత్తిబాబు, బండారు దొరబాబు, గర్రె లక్ష్మీనారాయణ గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్య మద్యం దుకాణాలొద్దు

**- నాయకులు స్థానికులు కలెక్టర్కు వినతి పత్రం**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 2..** స్థానిక 13వ డివిజన్ సాంబమూర్తి నగర్ రెండో వీధిలో నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం పై స్థానికులు నాయకులు, ప్రజా ఫిర్యాదుల ప్రజా వేదిక లో కలెక్టర్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా టిడిపి 13 వ వార్డ్ ఇంచార్జ్ గాది శివరామకృష్ణ, స్థానికులు మాట్లాడుతూ నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడం సరికాదని, వెంటనే మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో 30 అడుగుల దూరంలో ఈ.ఎస్.ఐ హాస్పిటల్ వంద అడుగుల దూరంలో మున్సిపల్ స్కూల్, 50 అడుగుల దూరంలో దేవాలయాలు ఉన్న ఈ ప్రాంతాల్లోవైన్‌షాపు ఏర్పాటు చేయడం వల్ల స్థానికులు, పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని, తెలిపారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే ఈ మద్యం దుకాణాన్ని ఇక్కడి నుంచి తొలగించే వరకు రోజూ ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాలిక శివ, బిజెపి నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో

# అన్నాక్యాంటీన్ వద్ద అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 2..** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత కాట్రావులపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగింది ఈ అన్న క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీనుమణి బాబు, ముసిరెడ్డి శ్రీనివాస్ హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందజేశారని గత వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ రద్దు చేస్తే అప్పటినుంచి ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తొందర్లోనే ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభమవుతుందని ఈవారం 500 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దేవరపల్లి మూర్తి, టౌన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, పిలా మహేష్, రాయుడు శివ, కాకరపల్లి కామేష్, కానేటి ప్రసాద్, దువ్వ మోజేష్, వెలిశెట్టి బుజ్జి, బద్ది సురేష్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రైతు సంక్షేమానికి పెద్దపీట

- ధాన్యానికి మంచి ధర కల్పించాలని జిల్లాలో ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నాం
- రైతులకు 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నాం
- ప్రతి విషయంలో రైతుకు మంచి చేసే కచ్చితమైన నిర్ణయాలను తీసుకుంటున్నాం
- తమ ప్రభుత్వంలో వ్యవసాయానికి అగ్ర తాంబూలం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- సంగంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

**నెల్లూరు బ్యూరో,(మనసులో మాట) మార్చి 1:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లక్ష్యంగా సంగం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాజూ)లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డితో కలిసి ప్రారంభించారు. కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి అధికారులతో ఏర్పాట్లు, ధాన్యం సేకరణ విధానం, నగదు చెల్లింపుల ప్రక్రియపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పంట పండించిన ఏ ఒక్క రైతు కంట కన్నీరు రాకూడదనే సంకల్పంతో ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అగ్రతాంబూలం వేస్తోందని, రైతులకు మద్దతు ధర అందించడమే కాకుండా బహిరంగ మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువ ధర దక్కేలా ముందుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగంలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేశామని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కాలంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయ, పౌరసరఫరాల, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణకు అధికార యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా ఒక్క ఫోన్ కాల్‌తోనే వెంటనే పరిష్కారం అందించే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేశామని మంత్రి హామీ ఇచ్చారు. "ఇది రైతు పక్షపాత ప్రభుత్వండ ప్రతి విషయంలో రైతుల సంక్షేమానికే మా నిర్ణయాలు" అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, పౌర సరఫరాల సంస్థ డిఎం అర్జున్ రావు, డి ఎస్ వో లీలారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జనార్ధన్ నాయుడు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాణాసంచా కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

### - ఎంపీ ఉదయ శ్రీనివాస్



పిఠాపురం: (మనసులో మాట) మార్చి 1

బాణాసంచా తయారీ కేంద్రాలపై నిరంతరం నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పిఠాపురం నియోజకవర్గ అధికారులతో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారులు తరచూ తయారీ కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని, ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు రామకుమార్, చిన్నారావు, సీఐ జి. శ్రీనివాస్, రూరల్ ఎస్సై జాన్ బాషా, ఎంపీడీవోలు స్వప్న, సెలెట్రాజు, లక్ష్మారెడ్డి, అగ్నిమాపక అధికారి రామకృష్ణ, కార్మిక శాఖ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు శాంతి ప్రతీకలు

### - కనిమా మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు శాంతికి ప్రతీకలని... ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి నిదర్శనమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం స్థానిక నారాయణ పురంలోని కనిమా మదీనా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీక అన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, వారి విద్యా ఉద్యోగ అవకాశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనారిటీల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంజాన్ పండుగ ప్రజల మధ్య ప్రేమ, సోదర భావం, ఐక్యతను పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇవ్వటంతో పాటు వారి మతపరమైన ఆచారాలకు గౌరవం ఇస్తూ ప్రార్ధన మందిరాల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికీ సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. తన సోదరులైన ముస్లిం మైనారిటీలంతా ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. కాగా నగరంలోని పలు మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ ముస్లింలతో కలిసి ముందుకు నడుస్తామని, వారికి అండగా ఉంటామన్నారు. మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది ఒక్క తెలుగుదేశం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండపేటలో ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**మండపేట (మనసులో మాట ) మార్చ్ 2..** ప్రజల సౌకర్యార్థం ఆధార్ అనుసంధాన సేవలు కోసం మండపేట పోస్ట్ ఆఫీస్ లో ప్రత్యేక ఆధార్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పోస్టుమాస్టర్ ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ నవీకరణ, ఆధార్ కు చరవాణి మార్పు, బాలాధర్, ఆధార్లో అడ్రస్ మార్పు పుట్టిన తేదీ మార్పులు తదితర సేవలకై ఈ కేంద్రాన్ని సద్వినియోగపరుచు కోవాలనిఆయన పేర్కొన్నారు. 5 సంవత్సరాలు దాటిన బాలబాలికలకు ఆధార్ నవీకరణ కి ఎటువంటి రుసుము లేదని పేర్కొన్నారు. ఆధార్ నవీకరణ కు రూ 125 లు, డెమోగ్రాఫిక్ అప్డేట్ కి 75/- రూపాయలు చెల్లించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

# పాడి రైతులకు అండగా కరూర్ వైశ్య బ్యాంక్

### - కుమారపురంలో పాడి రైతులకు ఉచిత పశుగ్రాసం పంపిణీ



**పిఠాపురం (మనసులో మాట )మార్చి 2:** పిఠాపురం మండలంలోని కుమారపురం గ్రామంలో కరూర్ వైశ్యా బ్యాంక్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా 84 మంది పాడి రైతులకు ఉచితంగా పశు గ్రాసాన్ని పంపిణీ చేశారు. ఒక్కొక్కటి వెయ్యి రూపాయల విలువ చేసే 25 కేజీల పశువుల దాణా బ్యాగులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వి.శ్రీధర్ మాట్లాడుతూ.. పాడి రైతులు పశువుల ఆరోగ్యంపై, సరైన పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సేవా దృక్పథంతో రైతులకు అండగా నిలిచిన కరూర్ వైశ్యా బ్యాంక్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ సంచాలకులు రమేష్ చంద్ర, స్థానిక పశు వైద్యాధికారి రంజిత్ సింగ్, కరూర్ వైశ్యా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, పశుసంవర్ధక శాఖ సహాయకులు పాడి రైతులు పాల్గొన్నారు. ఉచితంగా దాణా అందుకున్న రైతులు బ్యాంకు ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి



**పల్నాడు, మార్చి 2, (మనసులో మాట):** ప్రాణాలకు రక్షణ కవచం లాంటి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని వాహనవారులను బెల్లంకొండ ఎస్సై పి.గోపి కోరారు. సోమవారం బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామం పాల కేంద్రం వద్ద టీడీపీ నాయకులు వెన్నా సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై పి.గోపి ద్విచక్ర వాహనదారులు కు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారిచేత ప్రతిజ్ఞ చేయించి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మె ట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలలో వాహనదారులు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపడం నేరమని దీనిని అతిక్రమిస్తే రూ.10వేల జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఐ ఎస్ ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ధరించడం మీ ప్రాణాలను కాపాడే ఉత్తమ మార్గం అని అన్నారు. హెల్మెట్ ప్రమాదాల సమయంలో తలకు జరిగే తీవ్రమైన గాయాలను మరణాలను దాదాపుగా తగ్గిస్తుంది. కుటుంబం కోసంసురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిచ్చారెడ్డి, పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మీసాల వెంకన్న రథోత్సవం

## స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం



**యానాం (మనసులో మాట) మార్చి 02:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో కొలువై ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణోత్సవాలు గత కొన్ని రోజులుగా భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన మీసాల వెంకన్న రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. విశేష అలంకరణలతో సిద్ధం చేసిన మహారథంపై ఉత్సవ మూర్తిని ప్రతిష్ఠించి యానాం పురవీధులలో ఊరేగించారు. రథం ముందుకు కదులుతుండగా భక్తులు "గోవిందాడ గోవిందాడ" అంటూ నామస్మరణతో పాల్గొన్నారు. మహిళలు హారతులు పట్టి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. మీసాల వెంకన్న రథోత్సవం యానాం ప్రాంతీయ ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీకగా నిలిచింది. వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా, యానం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటంశెట్టి రామ్మూర్తి, టీవీకే పార్టీ ఇన్చార్జ్ తోట రాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# కల్తీ పాలు బాధితులను పరామర్శించిన మంత్రి కందుల

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 2:** రాజమహేంద్రవరంలో ఇటీవల కల్తీ పాలు సేవించడం వల్ల అనూరియా సమస్యతో బాధపడుతూ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మంత్రి కందుల దుర్గేష్ మనోధైర్యాన్ని కల్గించారు. బాధితుల కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడారు.

## ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని

# కాంట్రాక్టు టీచర్ల వినతి




**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 02:** గురుకుల పాఠశాలలో 18 ఏళ్లుగా కాంట్రాక్టు టీచర్లుగా పనిచేస్తున్నామని తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని చొల్లంగిపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు కోరారు. సోమవారం గురుకుల పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పనిచేస్తున్నామని, తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాత్రి సమయంలో ఆర్టీసి బస్సులు ఆపకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, బస్సులను ఆపేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా స్కూలు వద్ద పోలీసు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

# గండేపల్లి లోపాజ్ పెన్షన్లు పంపిణీ



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 2..** మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కొండ్రపు ఎరకయ్య పెన్షన్లను భార్య కోండ్రపు రాజులమ్మ కు, గుర్రం రాజు మరణించగా భార్య గుర్రం బుల్లెమ్మకు పౌజ్ పెన్షన్ను గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు ఇచ్చే పౌజ్ పెన్షన్లను రద్దు చేయగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీన్ని పునరుద్ధరించిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అటు రాష్ట్రంలోనూ, ఇటు నియోజకవర్గంలోనూ అభివృద్ధి సంక్షేమాలతో ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాకండ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైల వెంకన్న నిమ్మలపూడి వీరబాబు గుర్రం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం....



**మండపేట (మనసులో మాట ) మార్చ్ 2..** మండపేట ఎస్సీ పేట డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు కోన సత్యనారాయణ, మల్లువలుస గణపతి, వీరమల్లు శ్రీనివాస్, రెల్లి రాష్ట్ర నాయకులు బొచ్చా నరసింహమూర్తి,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పలివెల లోవరాజు , పెనుమాక సాలెం రాజ్ ,వల్లూరి దొరకియ్య, ధూళి విజయరాజు ,డోకుబుర్ర రాజు బాబు,గోసాల ప్రసాద్, దుల్ల బుజ్జి, గంధం వెంకన్న ,మోరంపూడి సూరిబాబు, సిర్రా జోజిబాబు, మడికి అబ్బులు, బొమ్మ గంగాధర్ , కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 3 మార్చి 2026



### ఐసిడిఎస్ పిడి అవినీతి పై పోరాటం చేసే గొంతులను అణచివేస్తే..

# కుల సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని చేపడతాం

**- పీడీ పై ఫిర్యాదు చేస్తే ..ఆమెనే విచారణాధికారిగా నియమిస్తారా?!**

**- అవినీతి అక్రమాల పిడిని వెంటనే సస్పెండ్ చేయాలి**

**- బీఎస్పీ, జై భీమ్, ఎస్సీ జనసంఘ ఆగ్రహం**



**పుట్టపర్తి మార్చి 02 (మనసులో మాట )..** శ్రీ సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అవినీతి, అక్రమాలు కుల వివక్ష పై పోరాటం చేస్తుంటే వారి గొంతులను అణచివేయడానికి ప్రయత్నిస్తే మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని బీఎస్పీ జై భీమ్ ఎస్సీ జన సంఘం నాయకులు హెచ్చరించారు.

బహుజన్ సమాజ్ పార్టీ, జై భీమ్ రావు భారత్ పార్టీ, ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో పలు సంఘాలు, పలు పార్టీ నాయకులు కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ నీ కలసి పిడి వైఖరి, సాకే వినయ్ పై ఆరోపణలను నిరసిస్తూ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం కుళ్లాయప్ప ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్గా ప్రమీల బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం వివాదాస్పదరాలుగా నిలిచారన్నారు. కిందిస్థాయి సిబ్బంది పై పీడి వేధింపులు తగ్గించుకోవడంతో పాటు ఆమె చేస్తున్న అవినీతి అక్రమాలపై సాక్ష్యాలతో సహా సాకే వినయ్ కుమార్ ప్రజా పరిష్కార వేదిక ద్వారా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగానికి, పలు దఫాలుగా జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ డే లో సమర్పించడం జరిగిందన్నారు. ఫిర్యాదును స్వయంగా విచారించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, దానిని అదే ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖకు బదిలీ చేశారు. అనంతరం ఆర్జెడి కూడా విచారణ జరపకుండా పీడీ కే పంపడంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు తమపై వచ్చిన ఫిర్యాదును తామే విచారించుకోవడం వల్ల న్యాయం జరుగుతుందాని వారు ప్రశ్నించారు. ఫలితంగా పీడీ గారు తప్పుడు నివేదికలు సమర్పించి గ్రీవెన్స్‌ను మూసివేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాసినట్లేనన్నారు. ఫిర్యాదు దారునికి తెలియకుండా దొంగ సంతకాలు సృష్టించడం, తప్పుడు సాక్షాలు జతచేయడం ద్వారా కేసును క్లోజ్ చేయడం జరిగినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ అవినీతి పై పోరాటం చేసే వారిపై పోలీస్ కేసులు పెట్టించే ప్రయత్నం సరైన ధోరణి కాదని పోరాటాలు చేయడం ప్రశ్నించడం అవినీతి గురించి మాట్లాడటం అది రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ అన్నారు. తనపై అవినీతి ఎక్కడ నిరూపితమవుతుందోనన్న భయంతోనే పీడీ కలెక్టర్ మరియు ఎస్పీకి కంప్లైంట్ చేయడం జరుగుతోందని వారు విమర్శించారు. ఇటువంటి చర్యలు కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు. జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు మాట్లాడుతూ ఐసీడీఎస్ పీడీ అవినీతిపై మాట్లాడినందుకు అదే కార్యాలయంలో పనిచేసిన డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుదీష్ వర్మను టర్మినేట్ చేయడం దుర్మార్గమని, ఆయనకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని జెసిని కోరామన్నారు. ఫిర్యాదును స్వతంత్రంగా విచారించకుండా అదే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకే పంపడం అంటే "దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్టే" అని వారు విమర్శించారు. దొంగ సంతకాలు చేసి ఫోటోలు జతచేసి గ్రీవెన్స్ క్లోజ్ చేయడం న్యాయ వ్యవస్థను అవమానించే చర్య అని పేర్కొన్నారు. జిల్లా అధికారులైనా, రాష్ట్ర అధికారులైనా అవినీతి, వివక్ష చూపితే వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బియస్పి నాయకులు ఓం నాథ్, రాచర్ల నారాయణస్వామి, ఎస్సీ రాంప్రసాద్, జై భీమ్రావు భారత్ సురేష్, అశోక్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**పలమనేరు మార్చి 3 (మనసులో మాట):** ఈనెల 8వ తేదీ ఆదివారం ఫోరం ఫర్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ యూనియన్ రాష్ట్ర సహకార కార్యదర్శి సరస్వతి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిలకమ్మా కోరారు. అందులో భాగంగా సోమవారం పలమనేరు పట్టణంలో కార్యాలయం నందు మహిళా దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ.... బంగారుపాలెం మండలం మొగిలి గ్రామంలో ఉన్న ఆర్య వైశ్య కళ్యాణ మండపం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సాధించుకున్న మహిళల హక్కులను మరి కొంత విస్తృతంగా సాధించుకోవడానికి మహిళలందరూ ఐక్యమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు డి.వి. మునిరత్నం మాట్లాడుతూ.... మహిళలు రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకొచ్చినా అవి ఆవిరైపోయి మహిళలు, చిన్నారులపై రోజురోజుకు అఘాయిత్యాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు ఉన్నాయని నోరు మెదపకుండా ఉండిపోతే భవిష్యత్తులో మరెన్నో అఘాయిత్యాలు జరిగే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి మహిళ తిరగబడి, గర్జించే స్థాయికి ఎదగాలని కోరారు. 8 వ తేదీ జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా నలుమూలల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### అనుమతి లేని రఘు ఏడ్జ్ స్కూల్‘ సోషల్ మీడియా

## ప్రచారాలపై విచారణ జరపాలి

**- ఏఐఎస్బి, ఏఐఎస్ఓ, ఏఐఎస్యూ విద్యార్థి సంఘాలు**



**ధర్మవరం మార్చి 02 (మనసులో మాట)..** ధర్మవరం పట్టణంలోని యశోద స్కూలు ఎదురు సందులోఅనుమతుల లేని రఘు స్కూల్ పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్బి, ఏఐఎస్ఓ, ఏఐఎస్యూ విద్యార్థి సంఘాలు కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సదరు పాఠశాలకు విద్యాశాఖ/ప్రభుత్వం నుండి గానీ, సైనిక్ స్కూల్ సొసైటీ నుండి గానీ ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియా వేదికగా చేసుకొని, తప్పుడు ప్రకటనలు చేస్తూ, అమాయక తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు అని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు: గుర్తింపు లేని ఇలాంటి విద్యాసంస్థల్లో చేరడం వల్ల విద్యార్థులు విద్యాపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు..కావున వెంటనే ఈ పాఠశాల గుర్తింపు , అనుమతులపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంటే సదరు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే మోసపోకుండా ప్రజలను చైతన్యపరచాలని వారి కోరారు. కలెక్టర్ స్పందిస్తూ విచారణ చేపడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య ఏ ఐ ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ యాదవ్ ఏ ఐ ఎస్ యూ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తాను..

### బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుండగల నరేష్

ధర్మవరం మార్చి 02 (మనసులో మాట) శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన జిల్లా కమిటీ సమావేశంలో గుండెగల నరేష్ కుమార్ ధర్మవరం వాసికి బీజేవైఎం శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండగల నరేష్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలన్న ఆశయంతో ఎల్లప్పుడూ మార్గ నిర్దేశం చేస్తూ అపారమైన సహకారం అందిస్తున్న హిందూ టైగర్ మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కూడా వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ ఈ ఎల్ ఒలింప్ యాడ్ లో విజయకేతనం ఎగురవేసిన శ్రీ శ్రీనివాస స్కూల్



**ధర్మవరం మార్చి 02 (మనసులో మాట)..** జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ ఈ ఎల్ ఓలింపు యాడ్ 2025-26 సంవత్సరములో పట్టణములోని శాంతినగర్ లో గల శ్రీ శ్రీనివాస స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని హెడ్మాస్టర్ వెంకట పెరుమాళ్, డైరెక్టర్ యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ అనంతపురంలోని ఏ బి సి స్కూల్లో నిర్వహించిన ఈ ఈ ఎల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ఒకటవ తరగతి అబ్బాయి ఈక్షిత్ మొదటి బహుమతిని, వైష్ణవి రెండవ తరగతి ద్వితీయ బహుమతిని, దీక్షిత మూడవ తరగతి మొదటి బహుమతిని, అఫ్రాఫ్, కార్తికేయ నాలుగవ తరగతి ద్వితీయ స్థానమును, ఐదవ తరగతిలో హేమిక ద్వితీయ బహుమతులు సాధించి విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టారు డైరెక్టర్లతోపాటు కరెస్పాండెంట్ వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.


## చెత్త సేకరణ కొరకు వాహనాన్ని విరాళంగా ఇచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి




**ధర్మవరం మార్చి02 (మనసులో మాట)..** మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తనవంతుగా చెత్త సేకరణకు అవసరమైన ఆటో వాహనాన్ని విరాళంగా వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ఈ వాహనం చెత్తను డోర్ టు డోర్ వెళ్లి తీసుకొని రకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో ట్రై సైకిల్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్న సమస్యను దృష్టిలో పెట్టుకొని ఈ వాహనాన్ని ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. తన సొంత కచ్చుతో ఈ చెత్త సేకరణ కొరకు ప్రత్యేక ఆటను ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి పంచాయతీ కార్యదర్శి శివ భాస్కర్, సచివాలయ సిబ్బంది చిరకం మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఈ ఆటో వల్ల రేగాటిపల్లిలో శుభ్రత మరింత మెరుగుపడుతుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మోకాలి తుంటి కీళ్లు మార్పిడి శాస్త్ర చికిత్స నిపుణులు

**- డాక్టర్ దినేష్ మనీ**



పలమనేరు మార్చ్3( మనసులో మాట) : గంగవరం,పలమనేరు,పట్టణంలో ఇప్పుడు బెంగళూరు మణిపాల్ హాస్పిటల్ వర్తుర్ రోడ్డు ఎముకల శాస్త్ర చికిత్స నిపుణుల ద్వారా ఓ పి డి సేవలు ప్రతి నెల మొదటి శు క్రవారం నిర్వహించబడును. ఇందులో మోకాలి, తుంటి కీళ్ళు మార్పిడి శాస్త్ర చికిత్స ఆర్తోస్కోపీ సర్జరీ, క్రీడా గాయాలు వెన్నుముక, నరముల సమస్య ఉన్నవారు. డాక్టర్ దినేష్ మనీ ని సంప్రదించవచ్చునన్నారు. ప్రతినెలా మొదటి శుక్రవారం అందుబాటులో ఉంటారు. 6-3-2026 సమయం: సాయంకాలం4:00 నుండి6:00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. స్థలం సాయి హెల్త్ కేర్ మరియు డయాగ్లోసిస్ సాయి నగర్, మదనపల్లి రోడ్డు అపాయింట్మెంట్ కొరకు సంప్రదించండి: ఆర్. కిరణ్ 9986456234, నోబెల్ కుమార్:7729960664 ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.


## నూతన శోభ అలంకరణలో ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్



**ధర్మవరం మార్చి 02 (మనసులో మాట)..** ప్రయాణికుల సేవలను మరింత ఆకర్షించేందుకు ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ డిపో మేనేజర్ సత్యనారాయణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణమును, వివిధ గదులను నూతన పెయింటింగ్ తో నూతనంగా అలంకరింపజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ ఐదు లక్షల నిధులు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులను ఆకర్షించే విధంగా, మరిన్ని సేవలను అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పూల మొక్కలు, త్రాగునీరు, ఆర్వో వాటర్ క్యాన్స్, టాయిలెట్ మరమ్మత్తులు చేసి పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఆవరణంలో ప్రయాణికులు వేచి ఉండుటకు గతంలో ఉన్న కుర్చీలను తొలగించి కొత్త కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తదుపరి ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని చల్లదనం కోసం ఫ్యాన్లు వినోదం కోసం టీవీలను కూడా అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు సమాచారం కొరకు ఏఏ సేవలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియజేయుటకు బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో చిన్న పిల్లలు ఉండు ప్రయాణికులు పాలిచ్చుటకు ప్రత్యేకంగా ఒక బేబీ ఫీడింగ్ రూమును కూడా ఏర్పాటు చేయడం (రోటరీ క్లబ్ ద్వారా) జరిగిందని తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## ఐసిడిఎస్ పీడీపై అవినీతి ఆరోపణలు

**- ప్రజా సంఘాల ఆగ్రహం**



**పుట్టపర్తి: మార్చి 02 (మనసులో మాట)..** శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పీడీ ప్రమీలపై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో బియస్పి, జై భీమ్, ఎస్సీ జనసంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు జాయింట్ కలెక్టర్ భరద్వాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు పలు డిమాండ్లు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పీడీని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పీడీపై వచ్చిన ఫిర్యాదును ఆమెకే విచారణకు అప్పగించడం "దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్టే" అని విమర్శించారు. అలాగే, తొలగించబడిన డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుదీష్ వర్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయం జరగకపోతే కుల సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప, ధర్మవరం బిఎస్పి పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్, బీఎస్పీ నాయకులు ఓం నాథ్, రాచర్ల నారాయణస్వామి, ఎస్సీ జన సంఘం ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ సాకే కుళ్లాయప్ప, జై భీమ్రావు భారత్ సురేష్, అశోక్, ముత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

మంగళవారం 3 మార్చి 2026



# క్యాతన్‌పల్లి కేసులో బాల్క సుమన్‌కు బెయిల్



**మంచిర్యాల, మార్చి 2:** క్యాతన్‌పల్లి కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు బెయిల్ మంజూరయ్యింది. కోర్టు రూ. 25వేల పూచీకత్తుతో, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సోమవారం ఉదయం బాల్క సుమన్ కస్టడీ పిటిషన్‌ను వాయిదా వేసిన కోర్టు సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీ బాల్కసుమన్‌కు బెయిల్ రాకుండా అడుగడుగునా అడ్డుపడింది. బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పోలీసులతో జిల్లా కోర్టులో అప్పీల్ చేయించింది. పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన జిల్లా కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. ఇక బెయిల్ పిటిషన్‌పై లంచ్ తర్వాత తీర్పును వెల్లడించింది. గత 15 రోజులుగా ఆదిలాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ అగ్ర నాయకులు పరామర్శించి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ప్రశ్నించారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందింది. అయితే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ అడ్డుకుని చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు మరో 20 మందిపై అక్రమ కేసులు బనాయించి జైలులో బంధించింది.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

- అందుకోసం కలిసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం సీఎం రేవంత్



**వికారాబాద్, మార్చి 2:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

# రాజ్యసభకు మరో రెండురోజులే గడువు



- వికారాబాద్ సభలో రాజ్యసభ ప్రస్తావన
- సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక
- సింఘ్వీని తమిళనాడు నుంచి పంపాలని సూచన

**వికారాబాద్, మార్చి 2:** రాజ్యసభ నామినేషన్లకు మరో రెండు రోజుల గడువే ఉంది, ఈ రెండు స్థానాలను బలం రీత్యా కాంగ్రెస్ గెలచుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు అబ్యరథులను ఖరారు చేయలేదు. వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగిందని సమాచారం. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. 2026, ఫిబ్రవరి 18వ తేదీన రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. 10 రాష్టాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఈ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవులు ముగియనున్నాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక అనివార్యమైంది. ఃరాజ్యసభ ఎన్నికల నామినేషన్ల దాఖలు చేసే చివరి తేదీ: మార్చి 5 కావడంతో ఎంపిక త్వరగా చేయాలని ఒత్తిడి పెంచారు.

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

## బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు

### ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
### మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
### వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
### శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్



**వికారాబాద్, మార్చి 2:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రా హుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారా బాద్‌లో పీఏసీ సభ్యులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పని చేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతుకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

## క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత



**హైదరాబాద్, మార్చి 2:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్థరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

## విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్, మార్చి 2:** జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరఫున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తరుపున లాయర్లు వాదనలు వినిపించారు. సాక్షులు ఎవరైనా పిటిషనర్ కు వ్యతిరేకంగా స్టేట్మెంట్ ఇస్తే అప్పుడు నోటీస్ జారీ చేసి వారి వాదన వినాలని చట్టం చెబుతుందని కేసీఆర్ తరఫు న్యాయవాది వెల్లడించారు. నివేదికలో తీవ్ర ఆరోపణలు చేయడం , పిటిషనర్ పరువు, కీర్తికి నష్టం కలిగేలా చేయడం సరైంది కాదని హైకోర్టుకు తెలిపారు. దే సమయంలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కూడా పలు అంశాలను ప్రస్తావించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. కేసీఆర్, హరీశ్ రావుకు విచారణ కమిషన్ తగిన అవకాశం ఇచ్చింది. తన విధులు నిర్వహించడం లో స్మిత సబర్వాల్ విఫలం అయ్యారని నివేదిక లో ఉంది' అని ప్రభుత్వం తరఫు లాయర్లు హైకోర్టు ధర్మాసనంకు తెలియజేశారు. ఇరు-ంవైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2.15 కి వాయిదా వేసింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

## ఆకాశంలో కనిపించనున్న బ్లడ్‌మూన్

**హైదరాబాద్, మార్చి 2:** మంగళవారం రాత్రి ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. సంపూర్ణ చంద్రగ్రహణంతో ఈ అవకాశం దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 'బ్లడ్‌మూన్' కనువిందు చేయనుంది. మంగలశారం మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో బ్లడ్‌మూన్ దశ ప్రారంభం కానుంది. అయితే, దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కూడా సాయంత్రం 6 గంటల తర్వాతే బ్లడ్‌మూన్ ఉంటుంది. గ్రహణం ముగిసే చివరి ఘట్టాన్ని వీక్షించే అవకాశం కూడా తెలుగు రాష్ట్రాలకు ఉండనుంది. భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి, కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింపజేస్తుంది. దీని వల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి.. దాన్ని 'బ్లడ్‌మూన్' అని పిలుస్తారు. చంద్రునిపై భూమి నీడ దాదాపు ఒక గంట రెండు నిమిషాల పాటు పడనుంది. అయితే, ఇండియాలోని ప్రజలు బ్లడ్‌మూన్‌ను కొంత సమయం పాటు మాత్రమే చూసే అవకాశం ఉంటుంది. దేశంలోని చాలా నగరాల్లో 7 నుంచి 25 నిమిషాల పాటు బ్లడ్‌మూన్‌ను వీక్షించే అవకాశం ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీ ప్రజలకు దాదాపు 20 నిమిషాలకుపైగా సమయం వరకు గ్రహణాన్ని వీక్షించనున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించడానికి భారతదేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాలు అత్యంత అనుకూలమైనవి. ఈ ప్రాంతాల్లో త్వరగా చంద్రోదయం అవుతుంది కాబట్టి గ్రహణం ఎక్కువ సేపు ఉంటుంది. ఇటానగర్,గువహటి, సిలిగురి, కోల్‌కతా వంటి నగరాల్లో గ్రహణం అత్యంత స్పష్టంగా, ఎక్కువ సమయం పాటు కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# కుమ్మెర ఘటనపై కలెక్టర్ నివేదిక

## బీసీ కమిషన్‌కు సమర్పించినట్లు వెల్లడి

**హైదరాబాద్, మార్చి 2 :** తెలంగాణ బీసీ కమిషన్ గత నెల 23వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌ను కుమ్మెర జాతర సంఘటనకై నివేదిక కోరడం జరిగింది. కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి 24వ తేదీన కుమ్మెర గ్రామాన్ని సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బధ్వావత్ సంతోష్ పంపిన తమ నివేదిక బీసీ కమిషన్‌కు చేరింది. అందులో పాప తండ్రి గణేష్‌కు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. పాప తండ్రి గణెళిష్‌కు నాగర్‌కర్నూల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజిలో అవుట్‌సోర్సింగ్ జాబ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాప తండ్రి గణెళిష్‌కు 2 పడకల గదిని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పాప కుటుంబంతో మాట్లాడి, అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టులో 18వ తారీఖునాడు కుమ్మెర మల్లన్న జాతర నుండి 21వ తారీఖు వరకు జరిగిన అన్ని సంఘటనలను కూలంకుషంగా వివరించడం జరిగింది. 17 ఫిబ్రవరి నుండి 20 ఫిబ్రవరి వరకు ఆ జాతరలో సుమారు 20 వేల భక్తులు పాల్గొన్నారని తెలపడం జరిగింది. పాప తల్లి శ్రీమతి మౌనిక కులాన్ని నిర్ధారించడానికి ఆధారంగా ఆమె ఎటువంటి సర్టిఫికేట్లు ఇప్పటివరకు అందజేయలేదని తెలిపారు. శ్రీమతి మౌనిక కులాన్ని నిర్ధారించడానికి మహమ్మదాబాద్ తహశీల్‌దార్‌కు ఆదేశించగా మౌనిక తల్లి బాలక్రిష్ణమ్మ పిచ్చుగుంట్ల (వంశరాజ్) కులానికి చెందినదని తెలపడం జరిగింది.

# గవర్నర్, సిఎం హోళీ శుభాకాంక్షలు

హైదరాబాద్, మార్చి 2: తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోళీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోలీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోళీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. అలాగ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ ప్రజల్లో రంగులు నింపాలని కోరుకున్నారు.

# విజయ్ దంపతులకు కలెక్టర్ అభినందన



**నాగర్ కర్నూలు, మార్చి 2:** సినీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందాన నూతన దంపతులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దంపతులు కలిసి అభినందించారు. బల్మూరు మండలం తుమ్మన్‌పెట్ గ్రామంలో సోమవారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో నూతన దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. తమ అభిమాన నటులు సొంత ఊరిలో ఇంత సాదాసీదాగా, సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకోవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని వీధులన్నీ జనంతో కళకళలాడాయి. స్టార్ కపుల్ రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. వారి నివాసం వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. ముందస్తు పాసులు ఉన్న వారినే లోపలికి అనుమతిస్తున్నారు. అచ్చంపేట డీఎస్పీ ప్లలె శ్రీనివాస్ నేతృత్వంలో సీఐ నాగరాజు, బల్మూరు ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు

# తెలంగాణ కాంగ్రెస్‌కు 'ఏటీఎం'గా మారిందా?

- రాహుల్ పర్యటనపై కేటీఆర్ సెటైర్లు
- అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు
- ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలే నిదర్శనమని వ్యాఖ్య
- సూర్యాపేట మైనింగ్‌అక్రమాలపై సీఎంకు బహిరంగ లేఖ



**హైదరాబాద్, మార్చి 2 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం వికారాబాద్‌లో రాహుల్ పర్యటిస్తున్న వేళ, ఎక్స్ వేదికగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యంగ్యంగా స్వాగతం పలికిన కేటీఆర్, తెలంగాణను ఏఐసీసీకి 'ఏటీఎం'గా మార్చేశారని ఎద్దేవా చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఆ నిధుల వసూలు కోసమే రాహుల్ ఇక్కడికి వచ్చారా? అని ప్రశ్నించారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పిన 6 గ్యారంటీలు మరియు 420 ఇతర వాగ్దానాల పురోగతిపై కూడా రాహుల్ దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు. మరోవైపు, కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. మేడిగడ్డ తర్వాత ఇప్పుడు అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారని మండిపడ్డారు. బ్యారేజీ పిల్లర్ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమైన చర్య అని, ఇది అత్యంత పెద్ద నేరమని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ నేతల ఇసుక మాఫియా పగలు, రాత్రి తేడా లేకుండా వనరులను దోచుకుంటూ బ్యారేజీ ఉనికినే ప్రమాదంలోకి నెడుతోందని ధ్వజమెత్తారు. ప్రాజెక్టును బలహీనపరిచి ఆ నిందను బీఆర్ఎస్‌పై వేయడమే ప్రభుత్వ పన్నాగమని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను అన్నదాతలు క్షమించరని ఆయన హెచ్చరించారు.

## సూర్యాపేట మైనింగ్‌పై బహిరంగ లేఖ

సూర్యాపేట జిల్లాలో జరిగిన మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములపై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించడం మినరల్ ఆక్షన్ రూల్స్-2015కు విరుద్ధమని ఆరోపించారు. కీలక సాంకేతిక వివరాలు, జియోలాజికల్ నివేదికలు లేకుండానే కంపెనీలను ఎంపిక చేయడంపై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. హైకోర్టు సూచనలను పక్కనపెట్టి, పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం ప్రభుత్వ పారదర్శకతను ప్రశ్నిస్తోందని అన్నారు. ఈ అక్రమ టెండర్లను తక్షణమే రద్దు చేసి, స్వతంత్ర విచారణ జరిపించాలని, శాస్త్రీయ సర్వేల తర్వాతే కొత్త వేలం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మొత్తానికి, రాష్ట్ర వనరుల దోపిడీయే ధ్యేయంగా కాంగ్రెస్ 'ప్రజా పాలన' సాగుతోందని కేటీఆర్ నిశిత విమర్శలు చేశారు.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం

- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**కామారెడ్డి, మార్చి 2:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వగలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తే అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# మూసీపై బీఆర్ఎస్, బీజేపీ గోల

- గుజరాత్ వెళ్లి వివరాలు తెలుసుకోవాలి
- మండిపడ్డ మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్, మార్చి 2:** హైదరాబాద్ నగరంలో మూసీ ప్రక్షాళన చేసి గోదావరి నీటిని తెచ్చి కలపాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే భాజపా, భారాసలు అడ్డుపడుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. మూసీ ప్రక్షాళనతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సబర్మతి నది ప్రక్షాళనకు, మూసీ ప్రక్షాళనతో సంబంధం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అంటున్నారని, ఆయన మాటలన్నీ అవాస్తవాలని తమ పరిశీలనలో తేలిందన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి నదిని 22 కిలోమీటర్ల దూరం ప్రక్షాళన చేయడానికి గుజరాత్ ప్రభుత్వం పది వేలమందిని తరలించినట్లు అక్కడి అధికారులే స్వయంగా చెప్పారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలసి ఆయన సబర్మతి రివర్ ఫ్రంట్‌ను సందర్శించారు. అలగే విజయ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మదర్ డెయిరీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిలతో కలిసి ఆనంద్ అమూల్ పాల కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబర్మతి నీటిని ప్రక్షాళన చేసి పంటలకు అందిస్తున్నారని తెలిపారు. సబర్మతికి నీళ్లు నర్మదా నది నుంచి వస్తుంటే మూసీకి గోదావరి నుంచి తేవాలనేది రాష్ట్రప్రభుత్వ సంకల్పమని వివరించారు. సబర్మతి ప్రక్షాళనకు 2004 నుంచి 2014 వరకు 10 వేల మందిని తరలించినట్లు గుజరాత్ అధికారులు చెప్పారని, కానీ ఎవరినీ తరలించలేదని రామచందర్‌రావు అబద్ధాలాడుతున్నారని శ్రీహరి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన చేపట్టకుండా.. మురికికూపంలోనే బతుకుదామా అని ప్రశ్నించారు. రేవంత్‌మూసీ ప్రక్షాళన చేస్తే ఎప్పటికీ సీఎంగా ఉండిపోతారని భయపడి భాజపా, భారాస నేతలు వ్యతిరేకిస్తున్నారని చామల చెప్పారు. హరీశ్, రామచందర్‌రావు సబర్మతి ప్రక్షాళన జరిగిన తీరుచూసి మాట్లాడాలన్నారు. అలాగే గుజరాత్ తరహాలో తెలంగాణలో పాడి రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రైతులకు ఆదాయం, మహిళలకు ఆర్థిక సాధికారత, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శ్రీహరి తెలిపారు. మంత్రి తదితరులు ఆదివారం గుజరాత్‌లోని అమూల్ పాల ఉత్పత్తి ప్లాంటును సందర్శించారు.

# గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ ముగింపు

**హైదరాబాద్, మార్చి 2:** హైదరాబాద్ లోని గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత 5 రోజులుగా జరుగుతున్న గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ సోమవారం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి శిక్షణను పూర్తి చేసిన 30మంది గిరిజన టీచర్లను అభినందించి తమతమ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ కళను నేర్పించి వారి అభిరుచికి, ఆర్థికాభివృద్ధికై కృషి చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వాకులు గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ సంస్థం సంచాలకులు వేమూరి సముజ్వల మాట్లాడుతూ ఈ అరుదైన శిక్షణ కార్యక్రమానికి వెసులుబాటు కల్పించిన గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్‌కి కృతజ్ఞతలు తెలుపడంతో పాటు ఈ శిక్షణలో నైపుణ్యం సాధించినవారు తమ తమ ఐటీడీఏలలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థుల అభ్యున్నతికై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిష్ణాతులైన అభ్యర్థులు తాము తయారు చేసిన బ్లాక్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్స్ - చీరలు, షాలువాలు, డ్రెస్ మెటీరియల్స్- ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# బైపాస్ భూ నిర్వాసితుల పోరు

- కలెక్టరేట్ కు తరలివెళ్లిన రామాయంపేట రైతులు
- న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టరు ప్రతిమా సింగ్ కు వినతి



**రామాయంపేట, మార్చి 2 (మనసులో మాట):**
రామాయంపేట మండల కేంద్రంలో ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తరలివెళ్లారు. కలెక్టరు ప్రతిమా సింగ్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. మార్కెటు విలువకు సమానంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. భూ నిర్వాసితులు మాట్లాడుతూ గతంలో తమ భూములకు ప్రస్తుత మార్కెటు ధర ఆధారంగా పరిహారం ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రెండు వేల పదిహేడు సంవత్సరంలో గజానికి ఏడు వేల రూపాయల మార్కెటు ధర ఉండగా, చట్ట ప్రకారం దానికి మూడు రెట్లు అంటే గజానికి ఇరవై ఒక్క వేల రూపాయలు చెల్లించాల్సి ఉందని వివరించారు. అయితే ప్రస్తుతం అధికారులు కేవలం రెండు వేల వంద రూపాయలు మాత్రమే ఇస్తామని అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెటులో ఎకరం భూమి విలువ సుమారు కోటి రూపాయల వరకు పలుకుతుండగా, ప్రభుత్వం కేవలం ఎనిమిది లక్షల రూపాయలే నిర్ణయించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే పునర్విచారణ చేపట్టి, మార్కెటు రేటుకు సమానంగా పరిహారం అందజేయాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని కలెక్టరుకు స్పష్టం చేశారు. బాధితుల సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని కలెక్టరు హామీ ఇచ్చినట్లు సమాచారం.






# ఘనంగా బ్రహ్మకుమారీస్ సిల్వర్‌జూబ్లీ సెలబ్రేషన్స్


- శాంతి, శక్తితో సమస్యల పరిష్కారంపై ప్రసంగాలు
- హాజరైన మౌంట్ అబూ, యూఎస్ఏ ప్రతినిధులు
- అలరించిన రాజయోగం వివరణ

**శేరిలింగంపల్లి, మార్చి 2 (మనసులో మాట):**
ప్రజాపితా బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ మియాపూర్ శాఖ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సోమవారం ఘనంగా జరిగాయి. మాతృశ్రీ నగర్ లో కొత్తగా నిర్మించిన హార్మోనీ హైట్స్ భవనంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి, శక్తితో సమస్యలను ఎలా అధిగమించాలి అనే విషయంపై మౌంట్ అబూ నుండి విచ్చేసిన బీకే కరుణా భాయ్, బీకే రాజు భాయ్, యూఎస్ఏ నుండి వచ్చిన కుసుమ్ దీదీ వివరణాత్మక ప్రసంగాలు చేశారు. రాజయోగాన్ని ఎలా చేయాలో అందరికీ సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మియాపూర్ పరిసర ప్రాంతాల నుండి దాదాపు రెండు వందల మంది హాజరయ్యారు. కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, హోలిస్టిక్ హాస్పిటల్ ఎండీ రామచంద్ర, చైతన్య విద్యాసంస్థల ఏజీఎం రవికుమార్ ఈ వేడుకల్లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. మియాపూర్ సేవా కేంద్రం సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా మార్చి ఒకటో తేదీన చైతన్య స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి బ్రహ్మకుమారీ పరివారం భారీగా తరలివచ్చారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆశీర్వచనాలు అందించారు. రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ ఈశ్వరయ్య, జస్టిస్ రమేష్, మౌంట్ అబూ రూరల్ వింగ్ చైర్ పర్సన్ రాజు భాయ్, యూఎస్ఏ కు చెందిన కుసుమ్ దీదీ అతిథులుగా హాజరై తమ ఆశీర్వాదాలను అందించారు.

# మదనూర్ తహసీల్ కార్యాలయంలో ఆధార్ కేంద్రం ప్రారంభం

**కొత్త కార్డులు, సవరణలకు అందుబాటులోకి సేవలు**

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ముజీబ్ సూచన**



**మదనూర్, మార్చి 2 (మనసులో మాట):**
కామారెడ్డి జిల్లా మదనూర్ తహసీల్ కార్యాలయంలో సోమవారం కొత్తగా ఆధార్ కేంద్రాన్ని తహసీల్దార్ ముజీబ్ ప్రారంభించారు. మండలంలోని ప్రజలు కొత్త ఆధార్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేరు, చిరునామా వంటి మార్పులు, చేర్పులు ఇక్కడ చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఆధార్ కార్డులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తహసీల్ కార్యాలయంలోని ఈ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధార్ కేంద్రం నిర్వాహకుడు నార్లవార్ సునీల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగాదేవిపల్లెలో ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో గృహ నిర్మాణానికి శ్రీకారం**

**పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు**



**గొల్లపల్లి, మార్చి 2 (మనసులో మాట):**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కొలకాని మంగ లచ్చయ్య ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. గ్రామంలో పేద కుటుంబాలకు గృహ సదుపాయం కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లె గ్రామ సర్పంచ్ కొలకాని జలంధర్, ఉపసర్పంచ్ మని సాయి, వార్డు సభ్యుడు బోయపోతు రాజేష్ పాల్గొన్నారు. రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ తో పాటు పలువురు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచర్లు అరెస్ట్

**ఇద్దరు ఫుడ్ డెలివరీ బాయ్స్ పట్టివేత**

**పది గ్రాముల బంగారం స్వాధీనం**



**శేరిలింగంపల్లి, మార్చి 2 (మనసులో మాట):**
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఐ రమేష్ నాయుడు తెలిపారు. డీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన ముప్పై ఆరేళ్ల మహిళ గత నెల ఇరవై ఐదున మియాపూర్‌లోని వశిష్ట జూనియర్ కాలేజీలో చదువుతున్న తన కుమార్తెను కలిసేందుకు వచ్చారు. మధ్యాహ్నం కాలేజీ రోడ్‌లో బస్ స్టాప్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని డెబ్బై గ్రాముల మంగళసూత్రం గొలుసును లాగి పరారయ్యారు. ఈ ఘటనలో గొలుసులోని పది గ్రాముల బంగారు భాగం దొంగల పరం కాగా, మిగిలిన అరవై గ్రాముల భాగం ఆమె చీరలో చిక్కుకోవడంతో సురక్షితంగా మిగిలింది.
బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు పైప్‌లైన్ రోడ్ ప్రాంతంలో నివసిస్తున్న ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన అభయ్ కుమార్ ధుబే, ఆకాశ్ కుమార్ రాజక్ లను అరెస్ట్ చేశారు. నిందితులు ఫుడ్ డెలివరీ బాయ్స్ గా పని చేస్తూ ఒంటరిగా కనిపించే మహిళలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దొంగతనానికి ఉపయోగించిన బైక్ ఆధారంగా వారిని అదుపులోకి తీసుకుని, పది గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఐ రమేష్ వివరించారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో రోడ్డుపై నడిచేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.




# ట్రాఫిక్ నియమాల పాటింపుతోనే ప్రమాదాలకు చెక్

- జగిత్యాల డిపో మేనేజర్ కే. కల్పన
- విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు
- బహుమతులు అందుకున్న విజేతలు

**జగిత్యాల, మార్చి 2 (మనసులో మాట):**
ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కే. కల్పన అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్లో ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు నియమాల పాటింపు, సురక్షిత డ్రైవింగ్ అవసరం, ప్రమాదాల నివారణ, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై చక్కటి వ్యాసాలు రచించారు. చిన్నారుల ఆలోచనా విధానం, సామాజిక బాధ్యత పట్ల చూపిన చైతన్యం నిర్వాహకులను ఎంతగానో ఆకట్టుకుంది.

**బహుమతుల ప్రదానం**

పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతిని తొమ్మిదో తరగతి విద్యార్థిని ఏ. వర్షా రాణి అందుకోగా, ద్వితీయ బహుమతిని ఆరో తరగతి విద్యార్థి జీ. హరి చరణ్, తృతీయ బహుమతిని అదే తరగతికి చెందిన జీ. కార్తీక్ అందుకున్నారు. విజేతలను సభికులు హర్షధ్వానాలతో అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ అనగళ్ల రాజేందర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నారులు ఇప్పటి నుంచే నియమాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. భారతీయ నాగరిక విద్యాసమితి విద్యాసంస్థల అధినేత కాసుగంటి జగదీశ్ చందర్ రావు విద్యార్థులను అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ బీ. రవీందర్ రావు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ఎస్.జే. రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు.

# ధార్మిక కార్యక్రమాలతోనే సమాజంలో ఐక్యత

**బీజేపీ రాష్ట్ర నాయకుడు బోయిని మహేష్ యాదవ్**

**జనప్రియ సాయి బాబా ఆలయ 26వ వార్షికోత్సవం**

**ఘనంగా పూజలు, అన్నదాన కార్యక్రమాలు**



**శేరిలింగంపల్లి, మార్చి 2 (మనసులో మాట):**
హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ షిర్డీ సాయి బాబా దేవాలయం ఇరవై ఆరో వార్షికోత్సవ పూజలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు బోయిని మహేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత పెంపొందించడంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు కీలకమని మహేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, మహా మంగళహారతి, అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, బాబు రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నవీన్, మనోజ్ యాదవ్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కాలువలో మహిళా మృతదేహం లభ్యం

**గుర్తుపట్టాలని పోలీసుల విన్నపం**



**పెద్దపల్లి, మార్చి 2 (మనసులో మాట):**

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామ శివారులోని తొమ్మిది మైల్ మినీ హైడల్ ప్లాంట్ సమీపంలో గల డీ-83 ఎస్సారెస్పీ కాలువలో సోమవారం ఉదయం గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి వయస్సు సుమారు ముప్పై ఐదు నుండి నలభై ఏళ్ల మధ్యలో ఉండి, నాలుగు పాయింట్ ఏడు ఫీట్ల ఎత్తు కలదు. ఆమె ఎరుపు రంగు జాకెట్ ధరించి ఉండగా, దానిపై నీలం రంగు చుక్కలు ఉన్నాయి. కాళ్లకు ఎరుపు, ఆకుపచ్చ రంగు రాళ్లు ఉన్న పట్టీలు ధరించి ఉంది. లోపల ధరించిన దుస్తులపై గులాబీ, ఆకుపచ్చ, బ్లూ రంగులతో కూడిన పూల గుర్తులు ఉన్నాయి. ఈ ఆనవాళ్లతో ఎవరైనా మృతురాలిని గుర్తుపడితే జూలపల్లి ఎస్సై (8712656513), సుల్తానాబాద్ సీఐ (8712656510) లేదా జూలపల్లి రైటర్ (8712538469) ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# గల్ఫ్ దేశాల్లోని భారత కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

**పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు వేచి ఉండాలని విజ్ఞప్తి**

**గల్ఫ్ జేపీసీ నాయకుడు గోవిందుల జలపతి సూచనలు**



**గొల్లపల్లి, మార్చి 2 (మనసులో మాట):**

గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని గల్ఫ్ జేఏసీ నాయకుడు గోవిందుల జలపతి విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో పలు గల్ఫ్ దేశాల్లో భద్రతా ఆందోళనలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఒమాన్, ఖతార్, దుబాయ్, కువైట్, అబూధాబీ ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న కార్మికులు అత్యవసర అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పలు దేశాల్లో విమానాశ్రయాలు తాత్కాలికంగా మూసివేయడం లేదా విమాన సర్వీసులు నిలిపివేయడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. దీనివల్ల అనేక మంది ప్రయాణికులు చిక్కుకుపోయిన ఘటనలు మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. స్వదేశానికి రావాలనుకుంటున్న వారు కొంతకాలం పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు వేచి ఉండాలని సూచించారు. కార్మికులు తాము నివసిస్తున్న దేశ ప్రభుత్వాలు జారీ చేసే భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలను వెంటనే సంప్రదించాలని గోవిందుల జలపతి సూచించారు. అప్రమత్తతే రక్షణ అని, భద్రతా మార్గదర్శకాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

# ఉపాధి హామీ పథకంపై కూలీలకు అవగాహన

**మోగా గ్రామంలో పనుల పరిశీలన**

**కూలీల సంఖ్య పెంచాలని అధికారులకు సూచన**



**మద్నూర్, మార్చి 2 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని మోగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆ గ్రామ సర్పంచ్ హాలేబస్వంత్, ఉపసర్పంచ్ బాబు పటేల్, గ్రామ కార్యదర్శి నందు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూలీలకు పథకం పనితీరుపై అవగాహన కల్పించారు. గ్రామంలో కూలీల సంఖ్య పెంచేందుకు తగిన కృషి జరగాలని ఫీల్డ్ అసిస్టెంట్ రఘునాథను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు కూలీలు పాల్గొన్నారు.

# హోలీ సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత

**సైబరాబాద్ సీపీ ఎం. రమేష్ ఉత్తర్వులు**

**శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు**

**శేరిలింగంపల్లి, మార్చి 2 (మనసులో మాట):**

హోలీ పండుగ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఎం. రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా మార్చి మూడు, రెండు వేల ఇరవై ఆరు (మంగళవారం) ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం పందొమ్మిది వందల అరవై ఎనిమిది, సెక్షన్ ఇరవై ప్రకారం జారీ చేసిన ఈ ఉత్తర్వుల మేరకు కమిషనరేట్ పరిధిలోని వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు మూసివేయబడతాయి. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బులకు ఈ నిబంధన నుండి మినహాయింపు ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీస్ యంత్రాంగం వెల్లడించింది.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి!

- సమాజంలో ఐక్యతకు ప్రతీక హోలీ పండుగ
- జిల్లా ప్రజలకు కలెక్టర్ బీ. సత్యప్రసాద్ శుభాకాంక్షలు
- సహజ రంగులతోనే పండుగ జరుపుకోవాలని సూచన
- పర్యావరణాన్ని కాపాడేలా వేడుకలు జరపాలని పిలుపు



**జగిత్యాల, మార్చి 2 (మనసులో మాట):**

సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించేదే హోలీ పండుగ అని జిల్లా కలెక్టర్ బీ. సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా ప్రజలకు హోలీ పండుగ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో ఈ పండుగను జరుపుకోవాలని, అందరి జీవితాలు రంగుల హరివిల్లు కావాలని ఆకాంక్షించారు. హోలీ వేడుకల సమయంలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హానికర రసాయన రంగులకు దూరంగా ఉండి, కేవలం సహజ సిద్ధమైన రంగులతోనే పండుగను జరుపుకోవాలని కోరారు.

ముఖ్యంగా చిన్న పిల్లలు వేడుకల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి వృథాను అరికడుతూ పర్యావరణాన్ని కాపాడే విధంగా పండుగను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రజలు పరస్పరం గౌరవ భావంతో మెలగాలని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఉచిత శిక్షణలు నిరుద్యోగులకు వరం

- జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్
- వాల్మీకి ఆవాసంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ
- దేశవ్యాప్తంగా రెండు లక్షల సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవా భారతి



**జగిత్యాల, మార్చి 2 (మనసులో మాట):**

ఉపాధి కోసం వివిధ రంగాల్లో ఇచ్చే ఉచిత శిక్షణ నిరుద్యోగులకు ఎంతగానో దోహదపడుతుందని జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ అన్నారు. వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు, కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సోమవారం వాల్మీకి ఆవాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణను ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని కోరారు. సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఈ శిక్షణ నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

గత ముప్పై మూడు సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కంప్యూటర్, కుట్టు మిషన్, అగ్నీ వీర్ తదితర కోర్సుల్లో ఉచిత శిక్షణను అందించడం అభినందనీయమని ఆర్డీఓ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్ మాట్లాడుతూ సేవా భారతి దేశ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని వెల్లడించారు. సమాజానికి ఏది అవసరమో దానిని పూర్తి చేసేందుకు సేవా భారతి నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. దేశంలోని ప్రజలంతా తమ సోదరులే అనే భావనతో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపి శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం సేవా భారతి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, వాల్మీకి ఆవాస అధ్యక్షుడు జడిగే పురుషోత్తం పాల్గొన్నారు. సేవా భారతి జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, రాజ్ మనోహర్ రెడ్డి, ఆవాస కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, మధుకర్ హాజరయ్యారు. మల్లేశం, శ్రీనివాస్, కైలాసం, అశోక్ రావు, డాక్టర్ ధనుంజయ, బొమ్మర సత్యనారాయణ, మల్లేశం, చంద్రశేఖర్, కవిత, స్వప్న, స్రవంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హోలీ పండుగ సోదరభావంతో జరుపుకోవాలి

**వేడుకల్లో శాంతి భద్రతలకు ప్రాధాన్యం**

**డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు.. మైనర్ డ్రైవింగ్ పై కేసులు**

**బలవంతపు రంగులు, అసభ్య ప్రవర్తనపై ఎస్సై సతీష్ హెచ్చరిక**

**చెరువులు, కాల్వల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన**




**గొల్లపెల్లి,ఫిబ్రవరి 02(మనసులో మాట) :**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో హోలీ పండుగను శాంతి భద్రతలను కాపాడుతూ ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై సతీష్ సూచించారు. వేడుకల్లో పరస్పర గౌరవం పాటించాలని, ఎవరికీ ఇబ్బంది కలగకుండా రంగులు చల్లుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. యువత అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. అల్లర్లు, అపోహలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఏవైనా సమస్యలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

మైనర్లు వాహనాలు నడిపితే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలీ సందర్భంగా పోలీస్ పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు సృష్టించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అలాగే హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని తెలిపారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హోలీ పండుగను సోదరభావంతో, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై సతీష్ విజ్ఞప్తి చేశారు.




# ఎస్సార్సీ లాబొరేటరీస్ కు ప్రతిష్టాత్మక పురస్కారం

**నైపర్ లో ఇంక్యుబేషన్ సెంటర్ కు గాను అవార్డు ప్రదానం**

**అవార్డును అందుకున్న సంస్థ ఎండీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**

**హైదరాబాద్, మార్చి 3:** హైదరాబాద్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ (నైపర్) లో ఏర్పాటు చేసిన 'ఆవిష్కరన్' ఉ బయో నెస్ట్ ఇంక్యుబేషన్ సెంటర్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఫార్మా రంగంలో స్టార్ట్ అప్ లను ప్రోత్సహిస్తూ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన ప్రముఖ ఔషధ సంస్థ ఎస్సార్సీ లాబొరేటరీస్ కు ఈ సందర్భంగా ప్రత్యేక అవార్డు ప్రదానం చేశారు. ఆవిష్కరన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వి. సాయి కిషోర్ చేతుల మీదుగా ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ సంస్థ ఎండీ, బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవం దక్కడం తమ సంస్థకు గర్వకారణమని తెలిపారు.

**ఫార్మా రంగానికి కేంద్రం పెద్దపీట**

యువ శాస్త్రవేత్తలు, స్టార్ట్ అప్ సంస్థలు పరిశోధన, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగేందుకు నైపర్ వంటి సంస్థలు దృఢమైన వేదికగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ఫార్మా రంగం గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని, భవిష్యత్తులో మరింత ప్రగతి సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్, స్టార్ట్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా ఔషధ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా నైపర్ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ఫార్మాస్యూటికల్ విద్య, పరిశోధన రంగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లోని ఈ ఆవిష్కరన్, బయో నెస్ట్ కేంద్రం ద్వారా పలు స్టార్ట్ అప్ లు అభివృద్ధి చెందుతూ ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ ఇప్పటికే ప్రపంచానికి ఔషధాలను అందించే ప్రధాన దేశంగా నిలిచిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పనకు కసరత్తు

- పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం
- అభివృద్ధి పనులకు భూములను అప్పగించాలని సూచన
- నిమ్జ్ భూముల్లో ఇకపై పంటలు వేయవద్దని వెల్లడి



**సంగారెడ్డి, మార్చి 2 (మనసులో మాట):**

నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. సేకరించిన భూముల్లో రోడ్లు, ఇతర వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నిమ్జ్, రెవెన్యూ, సర్వే, టీజీఐఐసీ అధికారులతో సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మాధురి, డీఆర్ఓ పాండు పాల్గొన్నారు.

నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్టపరిహారం చెల్లించామని, కానీ మొన్నటివరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు.

ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటంతో ఇకపై పంటలు వేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. అప్పటికే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని కోరారు. సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్లను రైతులు ఎవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండులతో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి, తహసీల్దార్లు పాల్గొన్నారు.





# అట్టహాసంగా వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

- నూతన వార్డు సభ్యులకు విడతల వారీగా శిక్షణ
- 102 మందికి గాను 81 మంది సభ్యులు హాజరు
- గ్రామ అభివృద్ధికి 19 అంశాలపై అధికారుల దిశానిర్దేశం

**బెజ్జంకి, మార్చి 2 (మనసులో మాట):**

రాష్ట్ర పంచాయతీరాజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెజ్జంకి మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నూతన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మార్చి రెండు నుండి పదమూడు వరకు జరిగే ఈ శిక్షణ తరగతులను రెండు విభాగాలుగా విభజించారు. మొదటి విడత రెండు నుండి ఏడో తేదీ వరకు నిర్వహించనున్నారు.

మొదటి విడతలో బేగంపేట, బెజ్జంకి, బెజ్జంకి క్రాసింగ్, చిలాపూర్, చిలాపూర్ పల్లె (ఎర్రవెల్లి వాడ), దాచారం, దేవక్కపల్లి, గాగిల్లాపూర్, గూడెం, గుండారం, గుగ్గిళ్ళ గ్రామాలలో ఎన్నికైన నూతన వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నారు. మిగిలిన గ్రామాలకు ఏడో తారీఖు నుండి పదమూడు వరకు తరగతులు నిర్వహిస్తారు. పదకొండు గ్రామ పంచాయతీలకు చెందిన మొత్తం నూట రెండు మంది నూతన వార్డు మేంబర్లకు గాను ఎనభై ఒక్క మంది హాజరవ్వగా, ఇరవై ఒక్క మంది హాజరు కాలేదు.

ఈ శిక్షణ తరగతులలో పారిశుద్ధ్యం, గ్రామాల మౌలిక వసతులు, వీధి దీపాలు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి మొత్తం పందొమ్మిది అంశాలపై అధికారులు వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామాల్లో పాలనను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సభ్యులకు సవివరంగా వివరించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ చెల్లించాలి

- టీఎస్‌జీఆర్ఈఏ కరీంనగర్ జిల్లా శాఖ డిమాండ్
- ఇరవై నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రాట్యుటీ, కమ్యూటేషన్
- వైద్య ఖర్చులు అందక అరవై నాలుగు మంది మృతిపై ఆందోళన



**కరీంనగర్, మార్చి 2 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ సమావేశం స్థానిక ఇందిరానగర్ లోని సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, జాలి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి రెండు వేల ఇరవై మూడు నుండి ఉద్యోగ విరమణ పొందిన వారి గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్క్యాష్మెంట్, జీపీఎఫ్, టీజీఎల్ఐసీ లాంటి బెనిఫిట్స్ చెల్లించకుండా ఇరవై నాలుగు నెలలుగా కాలయాపన చేస్తోందని విమర్శించారు. దీనివల్ల ఉద్యోగ విరమణ పొందిన వారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేక సుమారు అరవై నాలుగు మంది వరకు చనిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ విరమణ పొందిన వారికి ఏక మొత్తంలో ఒకేసారి అన్ని బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ పీ. రామచంద్రం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పీ. నాగ మోహన్ పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకరస్వామి, టీ. రాజమణి, కే. రాజిరెడ్డి, ఏ. శ్రీధర్ రావు, వీ. రాజిరెడ్డి, కే. వెంకటరమణ, శంషాద్దీన్, కే. మహేందర్ రెడ్డి, ఈ. వీరస్వామి, చోటే మియా తదితరులు ఈ సమావేశంలో హాజరయ్యారు.

# సిద్దిపేట ప్రజలకు పూజల హరికృష్ణ హోలీ శుభాకాంక్షలు

- రంగుల పండుగ సోదరభావానికి చిహ్నం
- ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్ష

**మనసులో మాట - సిద్దిపేట**

రంగుల హోలీ పండుగ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పూజల హరికృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ అనేది కేవలం రంగుల పండుగ మాత్రమే కాకుండా మనుషుల మధ్య ప్రేమ, ఆనందం, ఐక్యతను పెంపొందించే పవిత్రమైన వేడుక అని పేర్కొన్నారు. జీవితంలో ఉన్న భేదాభిప్రాయాలను మరచి మనసులు కలిసే రోజు హోలీ అని అన్నారు. ప్రతి ఇంటిలో నవ్వులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు.

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అండగా నిలుస్తూ ఎల్లప్పుడూ ప్రజాసేవలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని తెలిపారు. సమాజంలో సోదరభావం పెంపొందిస్తూ అందరూ ఆనందంగా, సురక్షితంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రంగుల్లాంటి ఆనందం, ప్రేమతో నిండిన జీవితం ప్రతి ఇంటికి చేకూరాలని కోరుకుంటూ సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



# జైపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**లబ్దిదారులతో మాట్లాడిన సర్పంచ్ కూన భాస్కర్**

**త్వరగా ఇళ్లు పూర్తి చేయాలని సూచన**



**జైపూర్, మార్చి 2 (మనసులో మాట):**

జైపూర్ గ్రామ పంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రవణ్, పంచాయతీ కార్యదర్శి బీ. ఉదయ్ కుమార్, హౌసింగ్ ఏఈ కాంక్ష, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన టీఎన్జీఓ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నేతలు

**నూతన కలెక్టర్ చిత్ర మిశ్రాకు శుభాకాంక్షలు**

**పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వక భేటీ**



**కరీంనగర్, మార్చి 2 (మనసులో మాట):**

కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్ర మిశ్రాను టీఎన్జీఓ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్లకొండ శంకరయ్య ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, శాఖ అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, కార్యదర్శి కొమురయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా టీఎన్జీఓస్ కార్యదర్శి లక్ష్మణరావు, కేంద్ర సంఘం కార్యదర్శి సర్దార్ ఆర్మీంధర్ సింగ్ తో పాటు ఇతర నాయకులు నూతన కలెక్టర్ ను కలిసి జిల్లాలోని ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు. రాబోయే రోజుల్లో కలెక్టర్ కు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

# కలెక్టర్ చిత్ర మిశ్రాను కలిసిన టీఎన్జీఓల సంఘం

**మహిళా దినోత్సవ వేడుకలకు సాదర ఆహ్వానం**

**మార్చి ఏడో తేదీన ప్రత్యేక సెలవు ఇవ్వాలని విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్**



**కరీంనగర్, మార్చి 2 (మనసులో మాట):**

కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్ర మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా ఉద్యోగుల తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. టీఎన్జీఓల సంఘం రెండు వేల ఇరవై ఆరు సంవత్సర డైరీని అందజేశారు. మార్చి ఏడో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్జీఓల సంఘ భవనంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ను సాదరంగా ఆహ్వానించారు. మహిళా దినోత్సవం రోజున మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరవుతానని కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ పాల్గొన్నారు. అసోసియేట్ అధ్యక్షుడు ఒంటెల రవీందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.

రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, మహిళా నాయకులు శారద, సునీత, సబితా పాల్గొన్నారు. పట్టణ సంఘం అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షుడు కోడూరి వాస్తవిక్ గౌడ్ ఈ భేటీలో ఉన్నారు. కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు, నాయకులు కోట రామస్వామి, శంకర్ పాల్గొన్నారు. రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, పాలవేడు శ్రీనివాస్, విజయలక్ష్మి, హరిప్రియ, శైలజ, సరిత, స్వర్ణలత, రాజేష్, కరుణాకర్ హాజరయ్యారు. లవ కుమార్, ప్రదీప్, పాండు, మల్కా రాజేశ్వరరావు, నగేష్ గౌడ్, శంషుద్దీన్, ఖయ్యుం, శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సర్వీసు రోడ్లపై పండ్ల బండ్లను తొలగించాలి

**హయత్ నగర్ మార్గంలో నిత్యం ట్రాఫిక్ నరకం**

**ఆటో నగర్ నుండి భాగ్యలత వరకు అక్రమ ఆక్రమణలు**

**హయత్ నగర్ డీవిజన్ బీజేవైఎమ్ మాజీ అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్**

**ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని డీమాండ్**

**ఎల్బీ నగర్, మార్చి 2 (మనసులో మాట):**

ఎల్బీ నగర్ నుండి హయత్ నగర్ వరకు జాతీయ రహదారి సర్వీసు రోడ్లపై ఆటో నగర్ నుండి భాగ్యలత వరకు దాదాపు ఒకటిన్నర కిలోమీటరు పరిధిలో అనధికారికంగా పండ్ల బండ్లను ఏర్పాటు చేయడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని హయత్ నగర్ డీవిజన్ బీజేవైఎమ్ మాజీ అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రతిరోజూ రద్దీగా ఉండే మార్గం కావడంతో వాహనాలు సజావుగా వెళ్లలేక ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు, కార్ల డ్రైవర్లు, పాదచారులకు ఇది ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తోందని, ఎప్పుడైనా రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా సంబంధిత ట్రాఫిక్ పోలీసు అధికారులు, జీహెచ్ఎమ్ సీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సర్వీసు రోడ్లను ఆక్రమణల నుండి విముక్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి ట్రాఫిక్ సజావుగా నడిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.





# ఉప్పల్ తిప్పలు

**దశాబ్ద కాలంగా అసంపూర్తిగా ఫ్లైఓవర్ పనులు!**

**గోల్నాక నుండి నారపల్లి వరకు అందని ఎలివేటేడ్ కారీడార్ మోక్షం**

**వరంగల్ ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతన**

**మాటలకే పరిమితమైన మంత్రి కోమటిరెడ్డి హామీలు**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రయాణికుల ఆగ్రహం**

**మేడ్చెల్, మార్చి 2 (మనసులో మాట):**

ఉప్పల్ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. గోల్నాక నుండి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటేడ్ కారీడార్ ఫ్లైఓవర్ పనులు గత పదేళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి. కాంట్రాక్టర్లు మారుతున్నా పనులు మాత్రం నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతనగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం కారణంగా సామాన్య ప్రజలు బలి అవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## మాట తప్పిన మంత్రి హామీలు

ఇటీవల కాలంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించి గత దసరా నాటికి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే గంపెడు మట్టి కూడా పోయలేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. మంత్రులు వచ్చి మాటలు చెప్పి వెళ్లడం తప్ప పనుల్లో వేగం పెంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గం నిత్యం వాహనాలతో కిక్కిరిసిపోతుంది.

## నరకం చూస్తున్న ఉద్యోగులు

నారపల్లి నుండి హైదరాబాద్ నగరంలోకి ఉద్యోగరీత్యా వెళ్లే ప్రయాణికులకు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ తో ఊపిరాడటం లేదు. గంటల కొద్దీ రోడ్డుపైనే వేచి ఉండాల్సి రావడంతో సమయం వృథా కావడంతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వాలు కేవలం మాటలతో సరిపెట్టకుండా వెంటనే ఎలివేటేడ్ కారీడార్ ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి తమ ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో నిరసనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.



# బీసీ రీజర్వేషన్లపై ప్రైవేటు బిల్లు పెట్టాలి

- రాజ్యసభ స్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అవకాశం ఇవ్వాలి
- ఫీజుల రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- కుమ్మెర ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి: జాజుల శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్, మార్చి 2 (మనసులో మాట):**

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రీజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డీమాండ్ చేశారు. రానున్న బడ్జేట్ సమావేశాల్లో పార్లమెంట్ లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కోరారు. రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా రాహుల్ గాంధీకి బీసీ డీమాండ్లపై శ్రీనివాస్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు.

## సామాజిక న్యాయానికి తెలంగాణ మోడల్ కావాలి

దేశవ్యాప్తంగా కులగణన జరిగి జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా దక్కాలన్న రాహుల్ గాంధీ నినాదాన్ని ఆచరణలో చూపాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక న్యాయానికి ఒక మోడల్ గా మార్చాలని కోరారు. అతి త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీలకు, రెండోది ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని డీమాండ్ చేశారు. రాష్ట్రానికి సంబంధం లేని వారికి, ఇప్పటికే ప్రాతినిధ్యం ఎక్కువగా ఉన్న అగ్రకులాలకు అవకాశం ఇవ్వకుండా బీసీలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## నామినేటెడ్ పోస్టుల్లో జనాభా దామాషా పాటించాలి

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో, రాష్ట్ర బడ్జేట్ లో అన్ని స్థాయిల్లోనూ కులగణన ఆధారంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని డీమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఉన్నత విద్యను అభ్యసించే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజుల రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ ఆదేశించాలని కోరారు.

## కుమ్మెర ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల ఆధిపత్య వర్గాల దాడిలో రెండు నెలల పసికందు మరణించిన విషయంలో రాహుల్ గాంధీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీల ఆకాంక్షలను గౌరవించకపోతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని హెచ్చరించారు.



# నరసింహ నాయక్ కు ఘన నివాళి

- బంజారా కాలనీలో 14వ వర్ధంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాలలు వేసిన నవజీవన్ రెడ్డి
- కాలనీ ప్రగతికి పునాది వేసిన నేత

**ఎల్బీనగర్, మార్చి 2 (మనసులో మాట):**

హయత్ నగర్ లోని బంజారా కాలనీ వ్యవస్థాపకులు కీర్తి శేషులు వద్య నరసింహ నాయక్ 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి నరసింహ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వద్య నరసింహ నాయక్ బంజారా కాలనీ అభివృద్ధికి బలమైన పునాది వేసిన మహనీయుడు అని నవజీవన్ రెడ్డి కొనియాడారు. ఆయన దూరదృష్టి, నాయకత్వం వల్లే ఈ కాలనీ నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. కాలనీ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాలూ, కే శంకర్, కే జంజ్య నాయక్, ఎమ్ రఘుపతి, కే మోహన్, కే భరత్, బీ చిరంజీవి, జీ బాలూ, జే పంతు, ఎమ్ మోహన్, శంకర్, అమ్మాల్, శివ, బీ పణ్య, శక్రు, కే లక్ష్మణ్, కైలాష్ తో పాటు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.



# రైతుబంధు విడుదల చేయాలని రాస్తారోకో

- నారాయణరావుపేట మండలంలో నిరసన సెగ
- ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీఆర్ఎస్ డిమాండ్
- సిద్దిపేట-ముస్తాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా


**మనసులో మాట - సిద్దిపేట**

నారాయణరావుపేట మండలం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రైతుబంధు నిధులను తక్షణం విడుదల చేయాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సిద్దిపేటఉముస్తాబాద్ ప్రధాన రహదారిపై జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు నిధులు ఇప్పటివరకు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల ద్వారా కాలువలలో నీరు విడుదలైనప్పటికీ, నారాయణరావుపేట మండలంలోని గ్రామాలకు ఆ నీరు చేరడం లేదని ఆరోపించారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా కారణంగా కొంతసేపు రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం



నాయకులు తమ డిమాండ్లను అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. రైతుబంధు నిధుల విడుదలతో పాటు మండలంలోని గ్రామాలకు తక్షణం సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని నిరసనకారులు ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# చాలాసార్లు చెప్పాను

## బౌలింగ్ ఎక్కడ చేయాలో తెలియదు..

## అల్లుడు షాహీన్‌పై షాహిద్ అఫ్రిదీ ఆగ్రహం

పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ తన అల్లుడు, స్టార్ పేసర్ షాహీన్ షాహ్ అఫ్రిదీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్తాన్ టీమ్ నిరాశపరిచిన ప్రదర్శన, ముఖ్యంగా షాహీన్ బౌలింగ్‌లో పేలవమైన ప్రదర్శణ కారణంగా షాహిద్ అఫ్రిదీ ఈ విధంగా భావోద్వేగంతో మాట్లాడారు. టీవీ షోలో మాట్లాడుతూ, షాహిద్ అఫ్రిదీ షాహీన్ గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "షాహీన్ ఇంత కాలంగా ఆడుతున్నాడు, కానీ అతనికి ఎక్కడ బౌలింగ్ చేయాలో తెలియదు. చివరి ఓవర్లలో ఏ లైన్, లెంగ్త్ ఉపయోగించాలో కూడా అర్థం చేసుకోలేదు. నేను అతనికి చాలాసార్లు చెప్పాను, కానీ అతను మళ్లీ మళ్లీ అదే తప్పులు చేస్తున్నాడు," అని అఫ్రిదీ అన్నారు.

పాకిస్తాన్ సూపర్ ఎయిట్స్ దశలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో షాహీన్ బౌలింగ్ ఎంపికలు, ఫీల్డ్ సెట్టింగ్స్‌పై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "రైట్ హ్యాండర్ బ్యాట్స్‌మన్ ఆడుతుంటే రౌండ్ ది వికెట్ బౌలింగ్ చేయకూడదు. అలా చేస్తే ఇన్‌సైడ్ వికెట్‌కు టార్గెట్ చేయాలి. థర్డ్ మ్యాన్, పాయింట్ ఫీల్డర్లు అప్‌లో ఉంటే ఆఫ్ స్టంప్ బయట బౌలింగ్ చేస్తే ఆసియా పిచ్‌లపై సులభంగా లాబ్ షాట్లు వస్తాయి," అని వివరించారు. టీ20 వరల్డ్ కప్ నుంచి పాకిస్తాన్ క్విట్ అయిన తర్వాత షాహిద్ అఫ్రిదీ ఈ విధంగా ఆగ్రహంతో మాట్లాడటం గమనార్హం. ఇది షాహీన్ బౌలింగ్‌లో పదేపదే వచ్చిన వైఫల్యాలపై ఆయన అసంతృప్తిని సూచిస్తుంది.

గతంలో కూడా భారత్‌తో జరిగిన మ్యాచ్ ఓటమి తర్వాత షాహీన్‌తో పాటు బాబర్ అజామ్, షదాబ్ ఖాన్‌లను డ్రాప్ చేయాలని అఫ్రిదీ సూచించారు. అయితే, గతంలో ఒకసారి షాహీన్‌ను తన ఞ× నుంచి డ్రాప్ చేసి, అతని ఈగోను దెబ్బతీసి గుస్సా పుట్టించాలని ఉద్దేశపూర్వకంగా చేశానని షాహిద్ అఫ్రిదీ చెప్పారు. అది పనిచేసి షాహీన్ మంచి ప్రదర్శన చూపించాడని కూడా పేర్కొన్నారు. కానీ ఈసారి వరల్డ్ కప్ ఎగ్జిట్ తర్వాత మాత్రం ఆయన ఆగ్రహం మరింత తీవ్రంగా ఉంది. పాకిస్తాన్ క్రికెట్‌లో సీనియర్ ఆటగాళ్ల నిలకడలేని ఆటతీరు, టీమ్ ఓటములు కొనసాగుతున్న నేపథ్యంలో షాహిద్ అఫ్రిదీ వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి.

# శివమ్ దూబే వల్లే గెలిచాం: గంభీర్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా సెమీస్‌కు దూసుకెళ్లింది. ఆదివారం కోల్‌కతా వేదికగా జరిగిన డూ ఆర్ డై సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే సంజూ శాంసన్‌తో పాటు మ్యాచ్ చివర్లో శివమ్ దూబే కొట్టిన రెండు బౌండరీలు కూడా భారత విజయంలో కీలక పాత్ర పోషించాయని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. తీవ్ర ఒత్తిడిలో దూబే ఆ రెండు బౌండరీ కొట్టకపోయి ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేదని చెప్పాడు. భారత విజయంలో సంజూ ఇన్నింగ్స్ ఎంత పాత్ర పోషించిందో.. శివమ్ దూబే బౌండరీలకు అంతే విలువ ఉందని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గంభీర్.. శివమ్ దూబే బ్యాటింగ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మనం కొన్ని ప్రత్యేకమైన సహకారాల గురించి మాట్లాడుకుందాం. శివం దూబే కొట్టిన ఆ రెండు బౌండరీలు.. సంజూ ఆడిన 97 పరుగుల ఇన్నింగ్స్‌తో సమానమని నేను భావిస్తున్నాను. ఇది ఒక టీమ్ గేమ్. కాబట్టి ఆ రెండు బౌండరీలు సంజూ ఇన్నింగ్స్ అంత కీలకం. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవకపోయి ఉంటే.. సంజూ ఇన్నింగ్స్ గురించి ఎవరూ మాట్లాడుకునేవాళ్లు కాదు. సంజూ శాంసన్ ఒక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కానీ జట్టు గెలవడానికి ఇలాంటి చిన్న చిన్న సహకారాలే సహాయపడతాయి. పెద్ద స్కోర్లు హెడ్‌లైన్స్‌లో నిలుస్తాయి, కానీ జట్టు గెలుపు గీత దాటడానికి దోహదపడే ఇలాంటి చిన్న సహకారాలే చాలా కీలకం. నేను హెడ్ కోచ్‌గా ఉన్నంత కాలం ఇదే మా ఫిలాసఫీగా ఉంటుంది.'అని గంభీర్ స్పష్టం చేశాడు.



# 2026 టి20 ప్రపంచ కప్ నుండి నిష్క్రమణ

# పాకిస్తాన్‌కు మరో ఎదురుదెబ్బ!

## పాకిస్థాన్-బంగ్లాదేశ్ సిరీస్ కష్టాల్లో.. ఈ సిరీస్ ఇప్పుడు రద్దు అయ్యే అవకాశం



**ఢిల్లీ:** పాకిస్తాన్ క్రికెట్ టీమ్ మార్చి 2026లో బంగ్లాదేశ్‌కు వెళ్లి మూడు మ్యాచ్‌ల ఓడీఐ సిరీస్ ఆడాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఈ సిరీస్ పూర్తిగా అనిశ్చితిలో పడింది. పశ్చిమ ఆసియాలో (మిడిల్ ఈస్ట్) జరుగుతున్న జియోపాలిటికల్ టెన్షన్స్, ఇజ్రాయెల్-ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు, ఇతర దేశాల (దుబాయ్, సౌదీ అరేబియా వంటివి) ప్రమేయం కారణంగా పాకిస్తాన్ టీమ్ బంగ్లాదేశ్‌కు ట్రావెల్ చేయడం ప్రమాదకరంగా మారింది. సిరీస్ షెడ్యూల్ ప్రకారం పాకిస్తాన్ టీమ్ మార్చి 9న ఢాకాకు చేరుకోవాలి. మూడు ఓడీఐ మ్యాచ్‌లు.. మార్చి 11, 13, 15 తేదీల్లో షేర్-ఎ-బంగ్లా నేషనల్ స్టేడియం (మిర్పూర్)లో జరగాల్సి ఉంది. పాకిస్తాన్ మీడియా ఔట్‌లెట్ జియో సూపర్ ప్రకారం, ప్రస్తుత రీజనల్ టెన్షన్స్ మరింత పెరిగితే ట్రావెల్ రిస్కులు, సెక్యూరిటీ ఆందోళనలు పెరిగే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో సిరీస్ పోస్ట్‌పోన్ లేదా క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉందని సోర్సెస్ తెలిపాయి. గ్రాజదీ ఇంకా అధికారికంగా ఏమీ ప్రకటించలేదు, కానీ ఇన్‌సైడర్ల ప్రకారం సిరీస్ జరిగేందుకు పరిస్థితి మెరుగుపడాల్సి ఉంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాత్రం ఈ అనిశ్చితి గురించిన రిపోర్టులను తిరస్కరించింది. పీసీబీ నుంచి ఏవిధమైన అధికారిక కమ్యూనికేషన్ రాలేదని, సిరీస్ ప్రిపరేషన్స్ పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని బీసీబీ అధికారులు చెప్పారు. ఢాకాకు పాకిస్తాన్ నుంచి డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులో ఉన్నాయని, బంగ్లాదేశ్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఆందోళనలు లేవని వారు స్పష్టం చేశారు. ఈ సిరీస్ ముందు పాకిస్తాన్ టీ20 వరల్డ్ కప్ 2026లో సూపర్ 8 దశలోనే నిష్క్రమించింది. దీంతో పీసీబీ ఆటగాళ్లపై భారీ ఫైన్లు విధించింది (ప్రతి ఆటగాడికి పీకేఆర్5 మిలియన్). బాబర్ అజామ్, సైమ్ అయూబ్, మొహమ్మద్ నవాజ్ వంటి సీనియర్లను ఈ ఓడీఐ సిరీస్‌కు డ్రాప్ చేసే అవకాశం ఉందని రిపోర్టులు వచ్చాయి. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని పీసీబీ ఆలోచిస్తోంది. ప్రస్తుతం సిరీస్ భవిష్యత్ పూర్తిగా మిడిల్ ఈస్ట్ పరిస్థితులపై ఆధారపడి ఉంది. పరిస్థితి మెరుగుపడకపోతే రెండు బోర్డుల మధ్య చర్చలు జరిగి సిరీస్ పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం ఉంది.

# పాక్ కంటే దారుణంగా భారత్!

## సెమీస్ ముందు టీమిండియాను టెన్షన్ పెడుతున్న గణాంకాలు



**ఢిల్లీ :** ఐసీసీ మెన్స్‌టీ20 వరల్డ్ కప్2026లో టీమ్ ఇండియా సెమీఫైనల్‌కు చేరుకున్నప్పటికీ, జట్టును కలవరపెడుతున్న ప్రధాన సమస్య ఫీల్డింగ్.. కీలక మ్యాచ్‌ల ముందు భారత జట్టు క్యాచింగ్‌లో తీవ్ర బలహీనత బయటపడింది. ఒక భయంకరమైన గణాంకం ఇప్పుడు అభిమానులను, జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. టోర్నీలో భారత్ అద్భుత విజయాలు సాధిస్తున్నా, ఫీల్డింగ్ విషయంలో మాత్రం అత్యంత వెనుకబడి ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, క్యాచ్‌లు పట్టడంలో భారత్ 'చివరి' స్థానంలో నిలవడం గమనార్హం.

### పాకిస్థాన్ కంటే వెనుకబడిన టీమ్ ఇండియా!

సాధారణంగా ఫీల్డింగ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లను విమర్శిస్తుంటారు.. కానీ, ఈ ప్రపంచ కప్‌లో భారత్ వారికంటే పేలవ ప్రదర్శన చేస్తోంది టీమిండియా.. భారత్ సక్సెస్ రేటు కేవలం 72.7 శాతంగా ఉంటే పాకిస్తాన్ సక్సెస్ రేటు 83.3 శాతంగా ఉంది.. సూపర్-8కు చేరిన అన్ని జట్లలో భారత్ క్యాచింగ్ సక్సెస్ రేటు అతి తక్కువగా ఉంది. ఇంగ్లాండ్ 87.2 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, భారత్ అట్టడుగున నిలిచింది.

### వెస్టిండీస్ మ్యాచ్‌లో బయటపడ్డ బలహీనతలు

ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ విజయం సాధించినా, ఫీల్డింగ్ లోపాలు స్పష్టంగా కనిపించాయి. అభిషేక్ శర్మ.. రోస్టన్ చేజ్ క్యాచ్ వదిలేశాడు (ఆ తర్వాత చేజ్ 40 పరుగులు చేశాడు).. తిలక్ వర్మ.. రూథర్‌ఫోర్డ్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు.. మరోసారి అభిషేక్ శర్మ.. పావెల్ ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను వదిలివేశాడు.. ఒకవేళ వెస్టిండీస్ బ్యాటర్లు ఆ క్యాచ్‌ల తర్వాత మరింత రెచ్చిపోయి ఉంటే ఫలితం మరోలా ఉండేది.

### టోర్నీలో ఇప్పటివరకు కోల్పోయిన క్యాచ్‌లు

ఈ ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియా ఇప్పటివరకు మొత్తం 13 క్యాచ్‌లను నేలపాలు చేసింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనే ఏకంగా 4 క్యాచ్‌లు వదిలేశారు. నాకౌట్ దశలో ఇంగ్లాండ్ వంటి పటిష్టమైన జట్లతో తలపడేటప్పుడు, ఒక్క క్యాచ్ వదిలేసినా అది మ్యాచ్ ఫలితాన్ని మార్చేసే ప్రమాదం ఉంది.

**జట్ల వారీగా క్యాచింగ్ సక్సెస్ రేటు:**

**ఇంగ్లాండ్ 87.2 శాతం**
**జింబాబ్వే 85.4 శాతం**
**వెస్టిండీస్ 84.6 శాతం**
**పాకిస్తాన్ 83.3 శాతం**
**భారత్ 72.7 శాతంగా మాత్రమే ఉంది..**

**అయితే, "క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి" అన్నది క్రికెట్ సామెత. సెమీఫైనల్స్ చేరిన ఆనందంలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ బ్రిగేడ్, ఈ ఫీల్డింగ్ లోపాలను వెంటనే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే సెమీస్‌లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.**

# "అది ఫీల్డింగ్ హా.. మీకు క్రికెట్ రాదు"..

## భారత్‌పై మరోసారి విషం కక్కిన పాక్ మాజీ ప్లేయర్..



టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా సెమీఫైనల్‌కు చేరింది. భారతీయులందరూ సంతోషంగా ఉన్నారు. కానీ.. పాకిస్థాన్ మాజీ ప్లేయర్లు, ఆ దేశస్థులకు మాత్రం కడుపు మంట పెరిగింది. ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చిత్తుగా ఓడిపోయింది. తర్వాత సూపర్-8 నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఈ నేపథ్యంలో భారత ప్లేయర్ల తీరుపై పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఆమిర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆమిర్ ప్రత్యేకంగా ఫీల్డింగ్‌ను విమర్శించాడు. మూడు-నాలుగు క్యాచ్లు మిస్ అయ్యాయని, బుమ్రా తప్ప మిగతా బౌలర్లందరూ బలహీనంగా ఉన్నారని అభిప్రాయపడ్డాడు. మొత్తం ఆట ఒక బౌలర్ల మీదే ఆధారపడి ఉంటుందన్నాడు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఇటీవల ఆమిర్ ఇండియా సెమీఫైనల్‌కు చేరదని జోష్యం చెప్పాడు. భారతీయ జట్టు సెమీస్ క్వాలిఫై కాదని చెప్పిన మాటలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు దారి తీశాయి. ఇప్పుడు భారత్ సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికీ వక్ర బుద్ధి, విషం కక్కడం మానడం లేదు. తాజాగా ఇండియా-వెస్టిండీస్ మ్యాచ్ తర్వాత.. సంజు శామ్సన్ తన జీవితంలో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడని కొనియాడుతూనే.. భారత్‌కు ఇప్పటికీ బెస్ట్ మంచి క్రికెట్ ఆడటం రాలేదన్నాడు. అంటే భారత్ బెస్ట్ ఫర్ఫామెన్స్ ఇవ్వలేకపోతోందని చెప్పాడు. తమ జట్టు పరిస్థితిని పట్టించుకోకుండా.. భారత్ ప్రదర్శన, బౌలింగ్, టీమ్ లోపాలను ఎత్తి చూపడంపై తీవ్ర చర్చకు దారి తీసింది. ఆ దేశస్థులతో పాటు టీమిండియా ఫ్యాన్స్ సైతం మండిపడుతున్నారు. ముందు మీది మీరు కనుక్కోండి అంటూ ఫైర్ అవుతున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక


# ఉగాదికి విశ్వంభర స్పెషల్ గ్లింప్స్




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విశ్వంభర'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు వశిష్ట ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండగా,యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, ఛాయాగ్రహణ బాధ్యతలు చోటా కే నాయుడు నిర్వహిస్తున్నారు. విజువల్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతోంది. షూటింగ్ పూర్తయినప్పటికీ 'విశ్వంభర' విడుదల కొంతకాలంగా వాయిదా పడుతోంది. ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని తెలుస్తోంది. అత్యున్నత స్థాయి సీజీ వర్క్ అవసరం కావడంతో ఎక్కడా రాజీ పడకుండా మేకర్స్ సమయం తీసుకుంటున్నారు. టీజర్‌లోని కొన్ని గ్రాఫిక్స్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలను సీరియస్‌గా తీసుకుని రీ-వర్క్ కూడా చేపట్టినట్లు సమాచారం.

ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కే దాదాపు రూ.75 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారనే వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఉగాది సందర్భంగా 'విశ్వంభర' స్పెషల్ గ్లింప్స్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే గ్లింప్స్‌తో పాటు అధికారిక రిలీజ్ డేట్ ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే టీజర్‌తో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, కొత్త గ్లింప్స్‌తో అంచనాలను మరింత పెంచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విషయానికి వస్తే, 'విశ్వంభర' 14 లోకాల కాన్సెప్ట్ చుట్టూ తిరిగే ఫాంటసీ అడ్వెంచర్‌గా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. పౌరాణికంగా చెప్పబడే ఊర్ధ్వ లోకాలు, అధో లోకాల నేపథ్యంతో కథ సాగుతుందని, వీటికి మించి ఉన్న 'విశ్వంభర' అనే ప్రత్యేక లోకాన్ని చేరుకోవడానికి హీరో చేసే సాహస యాత్ర ప్రధాన కథాంశమని ప్రచారం.

ఈ స్టోరీ లైన్ మెగా అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ థియేట్రికల్ ట్రైలర్ ఇప్పటికే సిద్ధంగా ఉందని తెలిపారు. టీజర్ లో చూసిన విజువల్స్‌తో పోలిస్తే ట్రైలర్ పూర్తిగా భిన్నంగా, మైం డ్ బ్లోయింగ్ అనుభూతిని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. టీజర్‌పై వచ్చిన విమర్శలకు ట్రైలర్‌తో గట్టి సమాధానం ఇవ్వాలన్నదే యూనిట్ లక్ష్యమని తెలుస్తోంది.





# స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ ఔట్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. కాగా ఈ చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే స్పిరిట్ షూటింగ్‌ను తాను ఇంకా మొదలుపెట్టలేదని క్లారిటీ కూడా ఇచ్చాడు ప్రకాశ్ రాజ్. ఇదిలా ఉంటే మరోవైపు ఎవరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ లుక్‌ను షేర్ చేశారు. ఈ నేపథ్యంలో తాజా పుకారు ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ప్రకాశ్ రాజ్ పేరు ట్యాగ్ చేయకపోయే సరికి దాదాపు స్పిరిట్ నుంచి తప్పుకున్నట్టేనంటూ కొత్త వార్త తెరపైకి వచ్చింది. రాజకీయాలకు సంబంధించిన కామెంట్స్ చేయడం సినిమాపై ప్రభావం చూపించే అవకాశం ఉందని సందీప్ రెడ్డి వంగా ప్రకాశ్ రాజ్‌కు చెప్పాడట. అయితే కామెంట్స్ చేయడం గురించి ప్రకాశ్ రాజ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి ఎలాంటి హామీనివ్వకపోవడంతో ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పించి వివేక్ ఒబెరాయ్‌ను తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ ఈ వార్తలపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది.

# టాక్సిక్‌లో తబాహి సాంగ్ విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యష్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందనే విశ్వాసం అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేసింది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'తబాహి'ను మేకర్స్ విడుదల చేశారు. అయితే కేవలం ఆడియో రూపంలో మాత్రమే సాంగ్ విడుదల కావడంతో ఫ్యాన్స్ కొంత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విజువల్ ప్రెజెంటేషన్ కోసం ఎదురు చూసిన అభిమానులకు లిరికల్ లేదా వీడియో సాంగ్ రాకపోవడం చిన్న నిరుత్సాహమే అయినప్పటికీ, పాట మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఈ సాంగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో అన్ని ప్రధాన భాషల్లో విడుదల చేశారు. తెలుగులో ఈ పాటకు ప్రముఖ లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు విశాల్ మిశ్రా స్వరపరచి స్వయంగా ఆలపించారు. మ్యూజిక్‌లో యాక్షన్ మూడ్, ఎమోషనల్ అండర్‌టోన్ కలగలిపిన శైలి కనిపిస్తోందని సంగీత ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. 'టాక్సిక్'లో యష్‌కు జోడీగా కియారా అద్వాని నటిస్తుండగా, కీలక పాత్రల్లో నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్, టోవినో థామస్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ తారాగణం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి 'తబాహి' సాంగ్‌తో 'టాక్సిక్' మ్యూజికల్ జర్నీ ప్రారంభమైంది. త్వరలో విజువల్ సాంగ్ విడుదలైతే అంచనాలు మరింత పెరగడం ఖాయం.







# ఉస్తాద్ నుంచి పవన్ మరో లుక్

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్నది. ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన దేఖ్ లేంగే సాలా, సాంగ్స్ నెట్టింట వైరల్ అవుతున్నారు. మేకర్స్ ఏదో ఒక ప్రమోషనల్ మెటీరియల్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా రిలీజ్ చేసిన లుక్‌లో ఉస్తాద్ భగత్ సింగ్‌గా పవన్ కల్యాణ్ తన దైన స్టైల్‌లో చైర్‌పై కూర్చొని ఛిల్ అవుట్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. ఈ స్టిల్ చూస్తుంటే అభిమానులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో పుష్కలంగా ఉండబోతున్నట్టు హరీష్ శంకర్ హింట్ ఇచ్చేస్తున్నాడు. తాజా లుక్ అభిమానులు, మూవీ లవర్స్‌లో మరింత హైప్ పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# పెద్ది రెండో సింగిల్ విడుదలకు సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' రెండో సింగిల్ 'రాయ్ రాయ్ రా రా' విడుదలపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. తొలి పాట 'చికిరి చికిరి'కి మంచి స్పందన లభించిన నేపథ్యంలో రెండో సాంగ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈసారి ఎలాంటి ప్రోమో విడుదల చేయకపోవడంతో పాట రిలీజ్ టైమ్‌పై కొంత గందరగోళం నెలకొంది. తాజా అప్‌డేట్ ప్రకారం 'రాయ్ రాయ్ రా రా' పాటను మంగళవారం సాయంత్రం 7:02 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రిలీజ్ టైమ్‌ను కన్ఫర్మ్ చేస్తూ చరణ్‌కి సంబంధించిన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో చరణ్ మాస్ అవతార్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఉత్సాహపరుస్తున్నారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ పాట మోటివేషనల్ టచ్‌తో కూడిన మాస్ నంబర్‌గా ఉండనుంది. ముఖ్యంగా చరణ్ డాన్స్ మూవ్స్ ఈ సాంగ్‌కు హైలైట్ అవుతాయని టాక్. తన ఎనర్జీ, గ్రేస్‌తో చరణ్ మరోసారి అభిమానులను అలరించనున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ సాంగ్‌పై భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

